




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:53:- బుధవారం 8 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు16:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయగనరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణ : గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## ప్రభుత్వ వైద్య కళాశాలల పీపీపీపై



# దూకుడు పెంచిన జగన్



అమరావతి, (మనసులో మాట), అక్టోబర్ 7: కల్తీ మద్యం, మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణ అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధంతో రాష్ట్రంలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. గత వైసీపీ ప్రభు త్వంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి రాజధాని అంశం దొరికినట్లుగా కూటమి ప్రభుత్వంలో వైసిపికి మెడికల్ కళాశాలల అస్త్రం దొరికింది. రాజధాని అంశంతో ఐదేళ్ళు పోరాటం చేసినట్లుగానే.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై వైసిపి రానున్న మూడున్నరేళ్లు పోరాటం చేయాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం తమపై పడ్డ మరకను చెరిపేసుకోవడానికి నానా తిప్పలు పడాల్సిం దేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మెడికల్ కళాశాలల పీపీపీ పద్ధతిపై వైసీపీ నిరసనగళం వినిపిస్తోన్న నేప ధ్యంలో కొందరు మంత్రులు మెడికల్ కళాశాల లను కట్టకుండానే జగన్ రాద్దాంతం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. మెడికల్ కళాశాలలపై విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటోన్న ఈ తరుణంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు నర్సీపట్నంలో మెడికల్ కళాశాలపై వైసిపికి చాలెంజ్ విసిరారు. ఊహించని విధంగా నేరుగా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి రంగంలోకి దిగారు. ఈనెల 9న నర్సీపట్నం వెళ్ళడానికి సిద్దమయ్యాడు. దీంతో పాలక పక్షంలో అలజడి రేగింది. ప్రైవేటీకరణ అంశాన్ని ఏ విధంగా ప్రజలకు వివరించాలోనన్న భావనకు వచ్చి పలు విధాలుగా ప్రకటనలు చేస్తున్నారు. మెడికల్ కళాశాల అంశంపై ప్రత్యేక దృష్టి

మిగతా 2




వివాదానికి కేంద్ర బిందువుగా నర్సీపట్నం !

రేపు వైఎస్ జగన్ నర్సీపట్నం పర్యటన

ప్రభుత్వ తప్పిదాలను జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళడమే లక్ష్యంగా వైసిపి ఆందోళనలు

రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 10నుండి నవంబర్ 26 వరకు వివిధ రూపాల్లో నిరసనలు

ఈనెల 10 నుంచి 22 వరకు గ్రామాల్లో రచ్చబండకు శ్రీకారం

ఈనెల 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు

నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ప్రతి నియోజకవర్గంలోనూ 50 వేల మందికి పైగా ప్రజల సంతకాల సేకరణ

కోటి సంతకాలు, ప్రజల అభిప్రాయంతో నవంబర్ 26 న గవర్నర్‌ను కలవనున్న వైసీపీ



హిమాచల్‌ప్రదేశ్‌లో

## ఘోర ప్రమాదం

కొండచరియలు విరిగిపడి 18 మంది మృతి

బిలాస్పూర్ జిల్లాలో పర్యాటకుల బస్సుపై పడిన కొండ చరియలు

సహాయక చర్యలు చేపట్టిన ప్రభుత్వ యంత్రాంగం



2

గ్రూప్-1 నియామకాలపై

## తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ


హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు ఇచ్చినందుకు జోక్యం చేసుకోలేమని వెల్లడి

డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని వెల్లడి



2

## వాల్మీకి మహర్షి స్మరణ పూర్వజన్మ సుకృతం : సీఎం చంద్రబాబు



2

## నేడు భారీ వర్షాలు



అమరావతి ( మనసులో మాట) :ద్రోణి ప్రభావంతో బుధవారం నాడు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ

మిగతా 2

వైభవంగా 'పైడితల్లి'

## సిరిమానోత్సవం



6

భౌతికశాస్త్రంలో


## ముగ్గురికి నోబెల్

-అమెరికాకు చెందిన ముగ్గురు శాస్త్రవేత్తలకు పురస్కారం

-'క్వాంటం'లో నూతన ఆవిష్కరణలకు కృషి చేసినందుకు ఈ అవార్డులు

-ప్రకటించిన స్టాక్‌హెూంలోని రాయల్ స్విడీష్ అకాడమీ

-అక్టోబర్ 10న శాంతి, 13న ఆర్థిక శాస్త్రంలో పురస్కారాల ప్రకటన



2

## నారావారిపల్లెలో నారా రామ్మూర్తినాయుడు ప్రధమవర్ధంతి

నారావారిపల్లెలో సంవత్సరీకం... పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

స్మృతివనం వద్ద బాబాయికి నివాళులు అర్పించిన వైనం

హాజరైన నారా, నందమూరి కుటుంబ సభ్యులు

పాల్గొన్న టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు



చంద్రగిరి,(మనసులోమాట)అక్టోబర్7: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన బాబాయి, దివంగత నారా రామ్మూర్తినాయుడికి నివాళులర్పించారు. రామ్మూర్తినాయుడి ప్రథమ వర్థంతి సందర్భంగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. మంగళవారం ఉదయం నారావారిపల్లెలోని తమ నివాసంలో రామ్మూర్తినాయుడు ప్రథమ వర్థంతికి సంబంధించి నిర్వహించిన ప్రత్యేక క్రతువులో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. అనంతరం, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గ్రామంలోని రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి

మిగతా 2

యూకే పర్యటనలో

## స్పీకర్ అయ్యన్న పాత్రుడు



2

## 9కి చేర్పులు, తొలగింపుల వివరాలివ్వండి

బీహార్‌లో సర్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




**న్యూఢిల్లీ (మనసులోమాట)అక్టోబర్7:** తుది ఓటర్ల జాబితాలో చేర్చిన, తొలగించిన పేర్ల గురించి పారదర్శకంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నెల

మిగతా 2





KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్‌లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

# ప్రభుత్వ వైద్యకళాశాలల పీపీపీ పైదూకుడు పెంచిన జగన్

**మొదటి పేజీ తరువాయి**

సారించిన జగన్ మంగళవారం పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఒక వైపు నకిలీ మద్యంపై, మరోవైపు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై నిరసన గళం వినిపించేందుకు నేతలకు ఆదేశాలు ఇచ్చారు. తొలి దశగా మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను జన బహుళ్యంలోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ తమ పార్టీ నేతలకు సూచించారు.

**వైసిపి ఆందోళన కార్యక్రమాలు..**

వైసిపి చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 10 వతేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ తప్పిదాలను వివరిస్తారు. అక్టోబర్ 28న నియోజకవర్గం కేంద్రాల్లో నిరసన ర్యాలీలతో పాటు ప్రతి నియోజకవర్గంలో ప్రజలనుంచి సంతకాల సేకరణ, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలని నిర్ణయించారు. నవంబర్ 26 న గవర్నర్ ను కలిసి ప్రజల అభిప్రాయాలను, కోటి సంత కాల సేకరణను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఖచ్చిత అమలుకోసం కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**వివాదానికి కేంద్ర బిందువుగా నర్సీపట్నం**

ఆంధ్రప్రదేశ్ లో గత వైసిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను దశల వారీగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో(పీపీపీ )అభివృద్ధి చేయాలన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వ నిర్ణయం హాట్ టాపిక్ గా మారింది. కొత్తగా నిర్మించబోయే 10 వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలని ఇప్పటికే మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా ఇరుపార్టీల నాయకులకు ఈ వైద్య కళాశాలల అంశం రాజకీయ అస్త్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిల మధ్య గత కొద్దిరోజులుగా మాటల యుద్ధం కొనసాగుతుంది. ప్రతి లోక్ సభ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలన్న గత ప్రభుత్వ నిర్ణయం మేరకు మంజూరైన అనకాపల్లి మెడికల్ కళాశాలను తప్పనిసరి పరిస్థితుల్లో నర్సీపట్నం నియోజకవర్గానికి బదిలీ చేస్తూ అప్పట్లో నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం వద్ద గత ప్రభుత్వంలో 52 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇందుకు కేటాయించారు. తొలివిడతగా నర్సీపట్నం మెడికల్ కళాశాల కోసం అప్పట్లో 500 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ వైసిపి ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ ద్వారా భవనాల నిర్మాణం 2023 జనవరిలోనే ప్రారంభించగా, ఇంత వరకూ కేవలం 10 శాతం నిర్మాణం మాత్రమే పూర్తయింది. అయితే భవనాల నిర్మాణానికి సంబంధించి 50 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ కు చెల్లించాల్సి ఉండగా గత ప్రభుత్వంలో కేవలం 25 కోట్లు మాత్రమే చెల్లించడంతో నిర్మాణ పనులను ఆ సంస్థ అర్ధాంతరంగా నిలిపివేసింది. ప్రస్తుత ప్రభుత్వం మిగతా 25 కోట్ల రూపాయలను ఎన్సీసీకి చెల్లించి నిర్మాణ కాంట్రాక్ట్ ను పూర్తిగా రద్దు చేయడం జరిగింది. ఇదే పరిస్థితుల్లో రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ఉన్న మొత్తం 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం రాజకీయ వివాదానికి దారి తీసింది. ఈ అంశంపై నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఉన్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గత కొద్దిరోజులుగా వివిధ బహిరంగ సభలో నర్సీపట్నం మెడికల్ కళాశాలకు సంబంధించి చేసిన ప్రకటనలపై వైసిపి నాయకులు తీవ్రస్థాయిలో స్పందించడమే కాకుండా సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాల భవనాలను పరిశీలించేందుకు ఈ నెల 9వ తేదీన భీమబోయినపాలెం రానున్నట్టుగా ప్రకటించడంతో ప్రస్తుతం ఈ అంశం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. అయితే గత ప్రభుత్వాయాంలో ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల కు నిబంధనల ప్రకారం నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నారా లేదా అనేది అస్పష్టంగానే ఉంది. భవనాల నిర్మాణానికి సంబంధించి వైసిపి ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో జారీ చేయడం నిధులు మంజూరు చేస్తున్నట్టుగా ప్రకటించడం మినహా నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలను పాటించిన దాఖలాలు కాన రాలేదు. ఇదే విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వ నేతలు ప్రస్తావిస్తున్నప్పటికీ రాష్ట్ర అసెంబ్లీలోనూ ఆ తరువాత జరిగిన మీడియా సమావేశంలోనూ కూటమి ప్రభుత్వం తరఫున నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతి వైసీపీ ప్రభుత్వం తీసుకుందా లేదా అనే అంశాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. పెండింగ్లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల న్నింటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేటుపరం చేయాలన్న తమ నిర్ణయాన్ని సమర్థించుకునే రీతిలో ప్రస్తుత పాలకులు మాట్లాడుతున్నారు. మొత్తం 10 మెడికల్ కళాశాలల వివాదానికి ప్రస్తుతం నర్సీపట్నం కేంద్ర బిందువుగా మారింది. నర్సీపట్నం నుండే ఈ అంశంపై తమ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వైసిపి నాయకులు చెప్తున్నారు

## జగన్ కు అనుమతి నిరాకరణ

జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం వచ్చేందుకు ఇప్పటికే భారీగా ఏర్పాట్లు చేసుకుంటున్న వైసీపీ నేతలకు పోలీసులు షాక్ ఇచ్చారు. ఇటీవల చెన్నై లో విజయ్ సభలో జరిగిన ఘటనను సాకుగా చూపిస్తూ రోడ్డు పర్యటనకు అనుమతులు నిరాకరించారు

# 9కి చేర్పులు, తొలగింపుల వివరాలివ్వండి

**మొదటి పేజీ తరువాయి**

9 నాటికి పూర్తి వివరాలను ఇవ్వాలని పేర్కొంది. బీహార్‌లోని ఎస్ఐఆర్‌పై పిటిషన్లను న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోరుమల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. తుది జాబితాలో చేర్చిన పేర్లు ముసాయిదా జాబితా నుండి తొలగించినవా? కాదా? అనే దానిపై గందరగోళం ఉందని పేర్కొంది. వారి అప్పీల్ హక్కుకు సహాయం చేయడానికి ఇసి వ్యక్తిగతంగా ఓటర్లను మినహా యించిందా? అని ప్రశ్నించింది. మినహాయింపుల గురించి ఇంకా ఫిర్యాదులు లేవని ఇసి తెలిపింది. "పారదర్శకత, సమాచారం ప్రజాస్వామ్యానికి ముఖ్య లక్షణాలు" అని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఎస్ఐఆర్ తరువాత బీహార్ తుది జాబితాలో చేర్చబడిన ఓటర్ల వ్యక్తిగత వివరాల గురించి ఇసిని ప్రశ్నించింది. "తుది జాబితాలో చేర్చిన పేర్ల గురించి గందరగోళం ఉంది. చేర్చిన వ్యక్తుల గుర్తింపు ఏమిటి? ఇది డ్రాఫ్ట్ రోల్‌లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల నుండి తీసుకోబడిన పేర్లా? కొత్త పేర్లా? లేక యాడ్ అయిన పేర్లా? " అని జస్టిస్ జోరుమల్య బాగ్చి ప్రశ్నించారు. తుది జాబితా రాష్ట్రంలో 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారని చూపిస్తుంది. ఎస్ఐఆర్ తర్వాత ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలోని 7.24 కోట్ల ఓటర్ల కంటే ఇది ఎక్కువ. బీహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ నోటిఫికేషన్ తేదీ జూన్ 24న 65 లక్షల పేర్లను తొలగించారు. తుది జాబితా నుండి తొలగించిన 3.66 లక్షల మందికి సంబంధించి అప్పీళ్లు దాఖలు చేయడానికి వీలుగా తగిన అధికారిక తొలగింపు ఉత్తర్వులతో వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చారా? అని ఇసిని కోర్టు ప్రశ్నించింది. "వారికి అప్పీల్ చేసుకునే హక్కు ఉంది" అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. ఓటర్ల జాబితా నుంచి మినహాయించిన 3.66 లక్షల మంది ఓటర్ల పేర్లు, వివరాలతో కూడిన ప్రత్యేక జాబితాను ప్రచురించారా? వాటిని అట్టడుగు స్థాయిలో సులభంగా అందుబాటులో ఉంచారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. జిల్లా ఎన్నికల కార్యాలయాల నోటీసు బోర్డులపై తొలగించిన ఓటర్ల పేర్లు, వివరాలను ప్రదర్శించాలని కోరుతూ 1960 ఓటర్ల నమోదు నియమాల్లోని నిబంధన 21ఎని జస్టిస్ బాగ్చి ప్రస్తావించారుడేటాను ఇప్పటికీ క్షేత్రస్థాయి అధికారుల నుండి సేకరించి ప్రాసెస్ చేస్తున్నట్లు ఈసి తరపున సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది తెలిపారు. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ లిఖితపూర్వక వాదనలలో ఇప్పటికే లేవనెత్తిన అంశాలను పరిష్కరించాలని ఇసిని ధర్మాసనం ఆదేశించింది.వయోజనుల్లో 10 శాతం మందికి ఓటు హక్కు నిరాకరణ2025 సెప్టెంబర్ నాటికి బీహార్‌లో వయోజన జనాభా అధికారిక అంచనా 8.22 కోట్లు అయినప్పటికీ, తుది జాబితాలో ఓటర్ల సంఖ్య 7.42 కోట్లు మాత్రమే అని ప్రశాంత్‌భూషణ్ పేర్కొన్నారు. "ఈ విధంగా, 80 లక్షలు, అంటే, బీహార్‌లోని మొత్తం వయోజన జనాభాలో దాదాపు 10 శాతం మంది ఓటు హక్కు కోల్పోయారు. వయోజన జనాభా %-% ఓటర్ల నిష్పత్తిలో ఇంత తగ్గుదల దేశానికి, బీహార్‌కు రికార్డు" అని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంతకు ముందు 10 శాతం మంది ఓటర్లు జాబితా నుండి తొలగించబడలేదని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా నుండి లక్షలాది మంది మహిళలు 'తప్పిపోయారని' అన్నారు. "ఎస్ఐఆర్ తరువాత బీహార్‌లో లింగ నిష్పత్తి సెప్టెంబర్ 2025 నాటికి 934గా ఉండగా, తుది ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి 892కి పడిపోయింది.దీని అర్థం 17 లక్షల మంది మహిళలు తప్పిపోయారు. ఎస్ఐఆర్ ఒక దశాబ్ద కాలంగా ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తిలో సాధించిన ప్రగతిని తుడిచిపెట్టింది" అని పేర్కొన్నారు. "పేరు గుర్తింపు సాఫ్ట్‌వేర్ ఆధారంగా చేసిన మా విశ్లేషణ ప్రకారం, ముసాయిదా జాబితా నుండి మినహాయించిన 65 లక్షల మంది ఓటర్లలో ముస్లింలు 25 శాతం, లక్షల మంది ఓటర్లలో 34 శాతం మంది ఉన్నారని తేలింది. ఈ అసమాన మినహాయింపు దాదాపు ఆరు లక్షల మంది ముస్లిం ఓటర్ల తగ్గింపుకు దారితీసింది" అని ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు. తుది జాబితాలోని కనీసం 5.17 లక్షల పేర్లు నకిలీలుగా కనిపిస్తున్నాయని ప్రశాంత్ భూషణ్ పరిశీలనపై స్పందించాలని ఇసిని ధర్మాసనం కోరింది.

# కరూర్ తొక్కిసలాట: బాధితుల కుటుంబాలకు విజయ్ వీడియో కాల్స్



చెన్నై,(**మనసులోమాట)అక్టోబర్7** : తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ మంగళవారం కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. అతను ఇప్పటివరకు కనీసం ఐదు కుటుంబాలతో మాట్లాడినట్లు సమాచారం. సంభాషణ సందర్భంగా, విజయ్ కుటుంబాలను ఓదార్చాడు. త్వరలోనే సంఘటన జరిగిన తమిళనాడులోని కరూర్‌ను(సందర్శిస్తానని హామీ ఇచ్చాడు. సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించగా, కనీసం 60 మంది గాయపడ్డారు. దాదాపు 10,000 మంది సామర్థ్యం ఉన్న వేదిక వద్ద దాదాపు 30,000 మంది గుమిగూడారు. భద్రతా మార్గదర్శకాలను కూడా ఉల్లంఘించారని రాష్ట్ర పోలీసులు తెలిపారు. ఆహారం, త్రాగునీటికి సరైన ఏర్పాట్లు చేయలేదని పేర్కొన్నారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, విద్యుత్తు అంతరాయం, జనసమూహం అకస్మాత్తుగా పెరగడం, ఇరుకైన స్థలం కూడా ఈ ఘోర సంఘటనకు కారణమయ్యాయిమధ్యాహ్నం 12 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాల్సిన విజయ్‌రాత్రి 7 గంటల ప్రాంతంలో వచ్చారు. విజయ్ వచ్చే వరకు జనం భారీగా ఉన్నారు. అతను తన ప్రచార బస్సుతో మరో జనసమూహాన్ని తీసుకువచ్చాడని తెలుస్తోంది. ఈ సమయంలో, చాలా మంది చెట్లు, పైకప్పులు, విద్యుత్ లైన్లను ఎక్కారు. దీని కారణంగా విద్యుత్ షాక్ నుండి తప్పించుకోవడానికి అధికారులు విద్యుత్ లైన్లను కత్తిరించాల్సి వచ్చింది. విజయ్ వచ్చినప్పుడు, ప్రజలు ఒకరినొకరు తోసుకోవడం ప్రారంభించారు. ఆ సమయంలో చాలా మంది స్పృహ కోల్పోయారు. ఆ తర్వాత జనాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని బాధితులు తెలిపారు. ఈ సంఘటన జరిగిన ఒక రోజు తర్వాత, విజయ్ ప్రతి బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సంఘటన తర్వాత రెండు వారాల పాటు జరగాల్సిన తన రాష్ట్రవ్యాప్త పర్యటనను కూడా విజయ్ రద్దు చేసుకున్నారు"మా ప్రియమైన వారిని కోల్పోయినందుకు మేము బహిరంగ సభ కార్యక్ర మాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాము. ఈ బహిరంగ సభలకు సంబంధించిన కొత్త వివరాలను తరువాత ప్రకటిస్తాము" అని టీవీకే ఎక్స్ లో పోస్ట్ చేసింది. కాగా, కరూర్‌లో తొక్కిసలాట జరిగి వారం రోజులకుపైగా గడిచిన తర్వాత, మక్కల్ నీది మయ్యం అధినేత కమల్ హాసన్ ఆ స్థలాన్ని సందర్శించి, నిర్వాహకులకు ప్రత్యేకించి బాధ్యత ఉందని, క్షమాపణలు చెప్పి, వారి తప్పును అంగీకరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇతరులను నిందించడం కొనసాగించవద్దని ప్రజలను కోరుతూ, హాసన్ మీడియాతో మాట్లాడుతూ, "ఇది తప్పు జరిగింది, క్షమాపణ చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది, తప్పును అంగీకరించాల్సిన సమయం ఆసన్నమైంది" అని కమల్ పేర్కొన్నారు.

# నారావారిపల్లెలో నారా రామ్మూర్తినాయుడు ప్రథమవర్ధంతి

**మొదటి పేజీ తరువాయి**

శ్రద్ధాంజలి ఘటించారు. తన బాబాయిని స్మరించుకుంటూ కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నారా, నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై దివంగత రామ్మూర్తినాయుడికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు దంపతులు, హీరో నారారోహిత్ తో పాటు కటుంబసభ్యులు పాల్గొన్నారు

# భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**(మనసులోమాట)అక్టోబర్7** : భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి-2025ని ప్రకటించారు. ఈ అత్యంత ప్రతి ష్ఠాత్మక అవార్డును ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సం యుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్. డివో ంట్, జాన్ ఎం. మార్టినిస్లను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన ట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఎలక్ట్రిక్ సర్క్యూ ట్‌లో మాక్రోస్కోపింగ్ క్వాం టం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌లో ఆవిష్క రణకు గాను అమెరికాకు చెందిన జాన్‌క్లార్క్, మైఖేల్ హెచ్ డెవొరెట్, జాన్‌ఎం.మార్టినిస్‌లు ఈ అవార్డులు అందుకోను న్నారు అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాం టం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో విజయవంతంగా ప్రదర్శించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది.కాగా గతేడాది ఆర్టిఫిషి యల్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణకు గాను జాన్ జె.హెూప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ హింటన్‌లు నోబెల్ పురస్కారాలను అందుకున్నారుమొత్తంగా 1901 మధ్యకా లంలో 118 సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్‌ను ప్రకటించగా.. 226 మంది దీన్ని అందుకున్నారు.వీరిలో లారెన్స్ బ్రాగ్ 25 ఏళ్ల మరోవైపు సోమవారం(అక్టోబర్ 6న) వైద్యరం గంలో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13 వరకు కొనసాగనుంది. బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం విభాగంలో విజేతలను ప్రకటించ నున్నారు. అక్టోబర్ 10న శాంతి బహుమతితో పాటు 13న ఆర్థికశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటిస్తారు.

# గ్రూప్-1 నియామకాలపై తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

ఢిల్లీ, **(మనసులోమాట)అక్టోబర్7** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-1 నియామకా లపై స్టే విధించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరిం చింది. ఈ నియామకాలపై హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు వెలువరించినందున ఈ దశలో జోక్యం చేసు కోలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని తేల్చి చెప్పింగ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడంపై స్టే విధించాలని వాకు కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యాకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్జిల ధర్మాసనం విచారణ జరిపిందిసింగల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం పైనా అభ్యర్థుల తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈ నెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.ఈ లోగా చేపట్టిన నియామకాలన్నీ రిట్ అప్పిల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

# హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

హిమాచల్‌ప్రదేశ్,**(మనసులోమాట)అక్టోబర్7** : హిమాచల్ ప్రదేశ్‌లో మంగళవారం ఘోర ప్రమా దం చోటు చేసుకుంది. కొండ చరియలు విరిగిపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలోని బిలాస్పూర్ జిల్లాలోని ఝుండుతా ప్రాంతంలోని బల్లూ బ్రిడ్జి సమీపంలో చోటు చేసుకుంది. మరోతన్ నుంచి ఘుమార్వీన్ వెళ్తున్న పర్యాటకుల బస్సుపై కొండ చరియలు విరిగిపడడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది.దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 18 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న రెస్క్యూ టీమ్‌లు, డిసాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడినవారిని .ముఖ్యమం త్రి సుఖ్విందర్ సింగ్ సుఖూ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగంతో సంప్రదించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మృతుల కుటుం బాలకు అన్ని విధాల సహాయాలు అందిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# యూకే పర్యటనలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు

యూకే (మనసులో మాట) : యూకే లోని ఇండియా హౌస్‌లో భారత హైకమిషనర్ నిర్వహించిన విందులో లండన్ రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపా త్రుడు పాల్గొన్నారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు కోసం బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌కు ప్రయాణిస్తున్న భారత ప్రతినిధుల గౌరవార్థం ఈ విందును ఏర్పాటు చేశారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో పాల్గొనడానికి అయ్యన్నపాత్రుడు మంగళవారం ఉదయం లండన్ నుండి బ్రిడ్జ్‌టౌన్‌కు బయలుదేరారు.

# వాల్మీకి మహర్షి స్మరణ పూర్వజన్మ సుకృతం : సీఎం చంద్రబాబు

అమరావతి ( మనసులో మాట) :సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. సృష్టి ఉన్నంత కాలం వాల్మీకి జీవితం స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుంది. జ్ఞానం సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని సీఎం చంద్రబాబు కొనియాడారు." జ్ఞానం సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి. పరిస్థితుల ప్రభావం కారణంగా కిరాతకుడిగా వ్యవహరించినా తపస్సుతో మహనీయుడుగా మారి ప్రపంచానికే జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి ఆయన. మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆచంద్రతారార్కం నిలబడిపోయే మహర్షి వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# నేడు భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

తెలిపింది. ఉత్తరాంధ్ర, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కాకినాడ(జి) డి.పోలవరంలో 90మిమీ, అనకాపల్లిలో 70.5మిమీ, విజయనగరం జిల్లాలోని చీపురుపల్లిలో 66.5మిమీ, కాకినాడ జిల్లాలోని కోటనందూరులో 64.7మిమీ, నెల్లూరు జిల్లాలోని చినపవానిలో 57మిమీ,అల్లూరి జిల్లాలోని పైనంపాడు 56. 5మిమీ వర్షపాతం నమోదైందని వెల్లడించింది.

# దేశ భద్రత ఫణం

**రూ. 80 కోట్ల కోసం అదాని గ్రూపు కక్కుర్తి**

**- క్షిపణి భాగాల లెక్కల్లో గోల్‌మాల్- డిఆర్ఐ విచారణలో వెలుగులోకి**

**రాయిటర్స్ వెల్లడి!**




న్యూఢిల్లీ : సొంత లాభాల కోసం అదాని గ్రూపు దేశ భద్రతను సైతం పణంగా పెడుతోందా? ఈదిశలో ఇప్పటికే చర్చనీయాంశమైన అనేక విషయాలకు తోడు తాజాగా మరో అంశం వెలుగులోకి వచ్చింది. 80 కోట్ల రూపాయల కోసం కక్కుర్తి పడిన అదాని గ్రూపు దేశ రక్షణకు సంబంధించిన లెక్కల్లోనూ గోల్‌మాల్‌కు పాల్పడటమే ఈ అనుమానాలు కారణం. నిజానికి అదానికి ఆర్థిక సామ్రాజ్యపు లక్షల కోట్ల రూపాయల విలువతో పోలిస్తే 80 కోట్ల రూపాయలు ఏ మూలకు రావన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ, ఆ మొత్తం కోసం దేశ భద్రతకు అత్యంత కీలకమైన క్షిపణి భాగాల లెక్కల్లో సైతం అదాని గ్రూపు గోల్‌మాల్‌కు పాల్పడిందంటూ 'రాయిటర్స్' తాజాగా ప్రచురించడం చర్చనీయాంశంగా మారింది. భారత డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) దృష్టికి ఈ వ్యవహారం రావడంతో ఆ సంస్థ నిర్వహించిన విచారణలో ఈ విషయం తేలినట్లు రాయిటర్స్ పేర్కొంది. ఆ కథనం ప్రకారం ప్రముఖ పారిశ్రామికవేత్త, అపార కుబేరుడు గౌతం అదానీకి చెందిన అదాని డిఫెన్స్

సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ క్షిపణి భాగాలపై 9 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.80 కోట్లు) సుంకాలు ఎగవేసినట్లు డిఆర్ఐ దృష్టికి వచ్చింది. ఈ ఆరోపణలపైన 2025 మార్చిలో ఈ దర్యాప్తు ప్రారంభించినట్లు ఇద్దరు అధికారులు ధృవీకరించినట్లు ఆ సంస్థ ఈ కథనంలో పేర్కొంది. షార్ట్ రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి భాగాలను లాంగ్ రేంజ్ క్షిపణి భాగాలుగా తప్పుగా చూపించడం ద్వారా సుంకం ఎగవేసిందన్నది అదాని సంస్థపై ప్రధాన అరోపణ. లాంగ్ రేంజ్ క్షిపణి భాగాలకు దిగుమతి సుంకం నుండి మినహాయింపు ఉండటంతో అదానీ డిఫెన్స్ ఈ మోసానికి పాల్పడింది. షార్ట్ రేంజ్ భాగాలపై 10 శాతం దిగుమతి సుంకం, 18 శాతం స్థానిక పన్ను అమల్లో ఉన్నాయి. ఈ తప్పుడు వర్గీకరణ వల్ల అదానీ డిఫెన్స్ ఈ పన్నులను తప్పించుకుందని అధికారులు పేర్కొన్నారు. అదానీ డిఫెన్స్ భారత భద్రతా దళాల కోసం డ్రోన్లు, క్షిపణులు, చిన్న ఆయుధాలను సరఫరా చేస్తోంది. వాటికి సంబంధించిన లెక్కల్లోనే ఈగోల్‌మాల్‌కు పాల్పడింది. డిఆర్ఐ దర్యాప్తు సమయంలో అదానీ ఎగ్జిక్యూటివ్‌లు తప్పుడు వర్గీకరణను అంగీకరించి నట్లు ఒక అధికారి తెలిపారని రాయటర్స్ పేర్కొంది. ఇటువంటి కేసుల్లో, కంపెనీలు చెల్లిం చని సుంకంతో పాటు 100 శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఆ జరిమానా మొత్తం కూడా అదాని సంస్థకు పెద్ద లెక్కేమి కాదన్న విషయం తెలిసిందే. అయితే, డిఆర్ఐ కస్టమ్స్ నిబంధనలపై స్పష్టీకరణ కోరామని అదానీ డిఫెన్స్ పేర్కొంది. తాము అవసరమైన పత్రాలను సమర్పించామని, తమ వైపు నుండి ఈ సమస్య పరిష్కారమయ్యిందని తెలిపింది. అయితే సమస్య పరిష్కారం కోసం చెల్లింపులు జరిగాయా, లేదా అనే దానిపై అదాని సంస్థ స్పష్టతను ఇవ్వలేదు. కస్టమ్స్ డేటా ప్రకారం.. విలువైన క్షిపణి భాగాలను దిగుమతి చేసింది. 2024 జనవరి నుండి రష్యా, ఇజ్రాయెల్, కెనడా నుండి రక్షణ సంబంధిత దిగుమతులు మొత్తం 70 మిలియన్లకు చేరాయి. సెప్టెంబర్ 2025లో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నియమాల ప్రకారం.. అన్ని క్షిపణి భాగాలపై సుంకం మినహాయింపును ఇచ్చారు. అయితే గతంలో షార్ట్ రేంజ్ క్షిపణి భాగాలకు ఈ మినహాయింపు వర్తించలేదని అధికారులు స్పష్టం చేశారు. అదానీ గ్రూపునకు ఇలాంటివి కొత్తేమి కాదు. అదానీ గ్రూప్ ఇటీవల రెండు స్టాక్ (షేర్ల) మోసాల ఆరోపణల కేసులలో భారత మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నుండి క్లియరెన్స్ పొందినప్పటికీ.. సెక్యూరిటీస్ నిబంధనలకు సంబంధించి డజనుకు పైగా ఇతర విచారణలను ఎదుర్కొంటోంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జాతీయం అంతర్జాతీయం జనరల్‌న్యూస్

బుధవారం
8 అక్టోబర్ 2025



# కటక్‌లో కర్ఫ్యూ సడలింపు.. ఎనిమిది మంది అరెస్ట్

**కటక్,(మనసులోమాట)అక్టోబర్7 :** గత 24 గంటల్లో ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకపోవడంతో మంగళవారం కటక నగరంలోని హింసాకాండ ప్రభావిత ప్రాంతాల్లో కర్ఫ్యూను సడలించినట్లు పోలీసు కమిషనర్ ఎస్ దేవ్ దత్తా సింగ తెలిపారు. ఈ పొడిగింపుకు సంబంధించి కొత్త నోటిఫికేషన్ జారీ చేయలేదని తెలిపారు. నగరంలో పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి తమ రోజువారీ పనులను తిరిగి ప్రారంభిస్తున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో దుకాణాలు తెరుచుకుంటున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, కటక్‌లో పరిస్థితిని పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారని పోలీసు కమిషనర్ వెల్లడించారు.విశ్వ హిందూ పరిషత్ (%ఎఱంఅఉఞ ఞఅఉఅఖఞఖతీఅంఉఞఞ%) సోమవారం ఇచ్చిన 12 గంటల బంద్ పిలుపు సమయంలో కూడా నగరంలోని ఏ ప్రాంతంలోనూ ఎలాంటి హింస జరిగినట్లు నివేదికలు రాలేదన్నారు. శని, ఆదివారాల్లో జరిగిన రెండు ఘర్షణల నేపథ్యంలో అక్టోబర్ 5 రాత్రి 10 గంటల నుండి అక్టోబర్ 7 ఉదయం 10 గంటల వరకు 36 గంటల పాటు




కర్ఫ్యూ(%జబతీటవఞ%) విధించారు. ఆదివారం సాయంత్రం జరిగిన హింస, విధ్వంసం, పోలీసులపై దాడికి పాల్పడినందుకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ మీడియాకు తెలిపారు. "అనధికార ర్యాలీలో పాల్గొన్నవారు. హింసను ప్రేరేపించినవారు. వారికి మద్దతు ఇచ్చిన వారిని పోలీసులు తనిఖీ చేస్తున్నారు. అవసరమైతే మరిన్ని మందిని అరెస్టు చేస్తామని" ఆయన వెల్లడించారు. పరిస్థితిలో మెరుగుదల ఉందని, ఇంకేమీ అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. ఈ రాత్రి పరిస్థితిని గమనించిన తర్వాత, పౌరుల సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కోకుండా కర్ఫ్యూను సడలించే విషయాన్ని పరిగణించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

# ఎయిరిండియా ప్రమాదం'పై నిష్పక్షపాత దర్యాప్తు

**- రామ్మోహన్ నాయుడు**

**అహ్మదాబాద్ (మనసులోమాట)అక్టోబర్7 :** అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం దర్యాప్తుపై వస్తోన్న ఆందోళనలను పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. దర్యాప్తులో ఎటువంటి అవకత వకలు జరగడం లేదని.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరుగుతోందన్నారు. విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో' ఇచ్చిన ప్రాథమిక నివేదికపై విమర్శల నేపథ్యంలో కేంద్ర మంత్రి ఇలా స్పందిం చారు"విమాన ప్రమాదాల వ్యవహారా లను చూసే బాధ్యత ఏఏఐబీది. కేవలం వాస్తవాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. ఎవరి ప్రభావం దీనిపై ఉండదు. నిబం ధనల ప్రకారం.. పారదర్శకంగా, స్వతంత్ర పద్ధతిలో దర్యాప్తు జరుగుతోంది. ప్రాథమిక నివేదికపై వ్యాఖ్యలు చేయడం తొందరపాటే అవుతుంది. అసలేం జరిగిందనే విషయంపై స్పష్టత రావాలంటే తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సిందే" అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. దిల్లీలో ఓ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విలేకరులతో ఈ విధంగా మాట్లాడారు.దేశంలోని అన్ని బోయింగ్ 787 విమానాల్లో



క్షుణ్నంగా తనిఖీలు చేయాలని, ఎలక్ట్రికల్ వ్యవస్థల పనితీరుపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ 'ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్(ఎఫ్ఐపీ)' ఇటీవల డీజీసీఏకు లేఖ కూడా రాసిన విషయం తెలిసిందే. బోయింగ్ విమానాల్లోని భద్రత ప్రమాణాలపై గతంలోనూ తాము ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని అందులో గుర్తు చేసింది. ఈ క్రమంలోనే పౌర విమానయాన శాఖ మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# అప్పుడు మోదీ ప్రశంసలు.. ఇప్పుడు 'టికెట్'

## ఎన్నికల్లో పోటీపై గాయని స్పందన

**బిహార్ (మనసులోమాట)అక్టోబర్7 :** శాసనసభ ఎన్నికల 2025)కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లపై ప్రచారం మొదలైంది. అందులోభాగంగా జానపద గాయని మైథిలి ఠాకూం) భాజపా నుంచి బరిలోకి దిగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటిపై తాజాగా ఆమె స్పందించారు. భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ వినోద్ తావ్డే కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్‌తో మైథిలి దిల్లీలో భేటీ అయ్యారు. ఈ సమావేశంపై తావ్డే ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అందులో ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మైథిలి కుటుంబం బిహార్‌ను వీడినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి తిరిగి రావాలని వారు అనుకుంటున్నారని వెల్లడించారు. ఈ పోస్టుపై మైథిలి స్పందిస్తూ.. బిహార్ కోసం గొప్పగా కలలు కనే వ్యక్తులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోస్టులు కాస్త వైరల్‌గా మారాయి. ఎన్నికల నేపథ్యంలో భాజపా ఆమెను బరిలో దింపేందుకు సిద్ధమైనట్లు ప్రచారం మొదలైంది. ఇక, గతంలో ఈమె ప్రధాని నరేంద్రమోదీ



నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు. అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా శబరిని ఉద్దేశిస్తూ మైథిలి పాడిన పాటకుగాను ప్రధాని ఆమెను అభినందించారుఈ వార్తలపై తాజాగా మైథిలి స్పందిస్తూ.. తనకు టికెట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తే కచ్చితంగా పరిశీలిస్తానన్నారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రస్తుతం తాను సిద్ధంగా ఉన్నానని విలేకరులతో పేర్కొన్నారు. టికెట్ ఇచ్చే విషయం ఇంకా ఖరారు కాలేదన్నారు. పలు కార్యక్రమాల్లో భాగంగా తాను అనేకమంది నాయకులను కలుస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా నిత్యానంద్ రాయ్‌ను కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల్లో పోటీపై వారి నుంచి తనకు ప్రతిపాదన వస్తే అంగీకరిస్తానని తెలిపారు.

# జుబీన్ గార్గ్ మృతి కేసు.. భద్రతా సిబ్బంది ఖాతాల్లో రూ.కోటి



**అస్సాం(మనసులోమాట)అక్టోబర్7 :** అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న వేళ.. ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. గాయకుడి భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాల్లో రూ.కోటి లావాదేవీలు జరిగా జయిగార్గ్ మృతిపై సిట్ దర్యాప్తు కొనసాగుతుంది. ఈక్రమంలోనే ఆయనకు చెందిన ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించారు. వారి ఖాతాల్లో దాదాపు రూ.కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీంతో గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారికి అంత డబ్బు ఎలా వచ్చిందనే దానిపై అధికారులు విచారణ చేస్తున్నారు. ఈనేపథ్యంలో గాయకుడి మృతి కేసును ఆర్థిక కోణంలో కూడా దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.ఇటీవల జుబీన్ బ్యాండ్‌మేట్ శేఖర్‌జ్యోతి గోస్వామి తన వాంగ్మూలంలో సంచలన ఆరోపణలు చేశారు. గాయకుడికి ఆయన మేనేజర్, ఫెస్టివల్ ఆర్గనైజేషన్ విషమిచ్చి దాన్ని ప్రమాదకరంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి ఉంటారన్నారు. జుబీన్ నోరు, ముక్కు నుంచి నురగ వస్తున్నప్పుడు కూడా మేనేజర్ ఏమాత్రం కంగారు పడలేదన్నారు. వెంటనే వైద్యచికిత్స అందించకుండా ఆలస్యం చేశారని పేర్కొన్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. సెప్టెంబరు 19న సింగపూర్‌లో జుబీన్ మరణించిన సంగతి తెలిసిందే. ఆయన స్కూబా డైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే, ఆ తర్వాత విహారనౌకలో ప్రమాదానికి గురైన జుబీన్‌ను సింగపూర్ ఆసుపత్రికి తరలించారని, అక్కడే మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే పలువురిని అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# హర్యానా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆత్మహత్య

**రాయ్‌పూర్(మనసులోమాట)అక్టోబర్7 :** హర్యానా సీనియర్ ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనను తాను కాల్చుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం చండీగఢ్‌లోని సెక్టార్ 11లోని తన నివాసంలో ఆయన గన్‌తో కాల్చుకున్నారని అన్నారు. ఎస్‌హెచ్ఓ మరియు ఆయన బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (సిఎఫ్ఎస్ఎల్) బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తోందని, దర్యాప్తు కొనసాగుతోందని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్



కున్వర్‌దీప్ కౌర్ తెలిపారు2001 బ్యాచ్ అధికారి అయిన పురాన్‌కుమార్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 29న రో%ఎ%్తక్‌లోని సునారియాలోని పోలీస్ శిక్షణా కేంద్రం (పిటిసి)లో నియమితులయ్యారు. ఆయన భార్య అమన్ ఐఎఎస్ అధికారి. ఆమె ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్నారు. బుధవారం సాయంత్రం భారత్‌కు తిరిగి రానున్నారు.

# పశ్చిమ బెంగాల్ వరదలు మానవ తప్పిదమే

**కోల్‌కతా,(మనసులోమాట)అక్టోబర్7 :** పశ్చిమబెంగాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలు, వాటి వల్ల జరిగిన విధ్వంసానికి మానవ తప్పిదమే కారణమని రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్(డీవీసీ) ముందస్తు హెచ్చరికలు లేకుండా ఎక్కువ మోతాదులో నీటిని విడుదల చేయడంతోనే దక్షిణ ప్రాంతాల్లోని నదులు పొంగిపొర్లుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య సోమవారం 28కి చేరుకొంది. వీరి కుటుంబాలకు రూ.5 లక్షల నష్టపరిహారంతో పాటు ఒకరికి హోంగార్డు ఉద్యోగం కూడా ఇస్తామని మమత ప్రకటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించడానికి వెళ్లే ముందు ఆమె కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. "ఉత్తర బెంగాల్‌లో కేవలం 12 గంటల్లోనే 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. మైథాన్, పంచెట్ జలాశయాల పూడిక తీయకుండా డీవీసీ ఇష్టానుసారం నీటిని



విడుదల చేస్తోంది. ఫలితంగా వాటిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి దిగువ ప్రాంతాలను ముంచెత్తింది. ఝార?ండ్‌ను వరదల నుంచి కాపాడటానికే డీవీసీ ఇలా చేసింది. ఈ చర్యతో పశ్చిమబెంగాల్ తీవ్రంగా నష్టపోయింది" అని మమత వ్యాఖ్యానించారు. ఝార?ండ్‌లోని మైథాన్, పంచెట్ జలాశయాల నుంచి డీవీసీ 55 వేల క్యూసెక్కుల నీటిని మరోసారి విడుదల చేయడంతో పశ్చిమబెంగాల్‌లోని దక్షిణ జిల్లాల్లో వరదలు వచ్చే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. వరదల ధాటికి డూయిర్స్ ప్రాంతంలోని అభయారణ్యంలో ఉన్న పలు ఖడ్గమృగాలు కొట్టుకుపోయాయిరాళ్లు రువ్వడంతో.. భాజపా ఎంపీ, ఎమ్మెల్యేలకు గాయాలపశ్చిమ బెంగాల్‌లో భాజపా నేతల పైకి కొందరు వ్యక్తులు రాళ్లురువ్వడంతో ఎంపీ ఖగెన్ ముర్ము, ఎమ్మెల్యే శంకర్ ఘోష్‌లకు గాయాలయ్యాయి. నార్త్ మాల్దా నియోజకవర్గ భాజపా ఎంపీ ఖగెన్ వరద ప్రభావిత ప్రాంతమైన జల్‌పాయిగుడీలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ ఘోష్‌తో కలిసి వరద సహాయాన్ని పంపిణీ చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నేతలపై దాడిని ప్రధాని మోదీ ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దయనీయంగా ఉందనడానికి ఇది నిదర్శనమన్నారు. ఈ ఘటనపై సీఎం మమత స్పందించారు. ఈ సంక్షోభ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవద్దని, ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఆ దాడులు మాకు ముగింపు అనుకున్నారు..: నెతన్యాహు



**గాజా (మనసులోమాట)అక్టోబర్7 :** గాజా మధ్య యుద్ధానికి రెండేళ్లు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఎక్కడ మొదలయ్యిందో.. అక్కడే ముగుస్తోందన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారుగాజాతో యుద్ధం ముగించడానికి దగ్గరగా ఉన్నామన్నారు. అయినా.. హమాస్ ఇంకా నాశనం కాలేదని వ్యాఖ్యానించారు. గాజాలో ప్రారంభమైన యుద్ధం అక్కడే ముగుస్తోందన్నారు. అక్టోబరు 7న హమాస్ చేసిన దాడులతో ఇజ్రాయెల్ పనైపోయిందని అందరూ భావించారన్నారు. కానీ, ఊహించని విధంగా ఇంకా బలపడిందని నెతన్యాహు పేర్కొన్నారు. హమాస్ ఇంకా నాశనం కాలేదని, కానీ ఆ లక్ష్యాన్ని తాము త్వరలోనే చేరుకుంటామని నొక్కి చెప్పారు. అప్పుడు ఇజ్రాయెల్ మరింత బలమైన దేశంగా ఉద్భవిస్తుందని వెల్లడించారు.ఇక, ఇదే ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ )తో ఉన్న సంబంధంపై కూడా నెతన్యాహు మాట్లాడారు. వాషింగ్టన్, న్యూయార్క్‌లను చేరుకునే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేస్తోందని, అప్రమత్తంగా ఉండాలంటూ ట్రంప్‌ను హెచ్చరించారు. 'మామూలుగా ఒక దేశం తనకు తాను మొదట ప్రాధాన్యం ఇస్తుంది. అమెరికా ఫస్ట్ అంటే ఒక్క అమెరికానే ఉంటుందని కాదు.. గ్రేట్ పవర్స్‌కు మిత్ర దేశాలు కావాలి. ఇజ్రాయెల్ అనేది యుద్ధరంగంలో పోరాడుతోన్న ఒక మిత్ర దేశం' అని నెతన్యాహు అన్నారు.అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడులకు పాల్పడింది. దీంతో ఇది యుద్ధానికి దారితీసింది. ఇప్పటివరకు టెల్‌అవీవ్ చేసిన ప్రతీకార దాడులకు గాజాలో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక నగరాలు ధ్వంసం అయ్యాయి. గాజా యుద్ధం ముగింపునకు ఇటీవల కీలక ముందడుగు పడింది. ట్రంప్ 20 పాయింట్లతో ప్రణాళికను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. దీనికి ఇరుపక్షాలు అంగీకరించాయి. దీనిపై ఈజిప్టులో చర్చలు జరుగుతున్నాయి.

# పాక్‌లో పేలుళ్లు.. పట్టాలు తప్పిన రైలు

**పాకిస్థాన్(మనసులోమాట)అక్టోబర్7 :** పాకిస్థాన్‌లో బలోచ్ రెబల్స్ జాఫర్ ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా మరోసారి దాడికి పాల్పడ్డారు. సింధ్-బలోచిస్థాన్ సరిహద్దులో సుల్తాన్‌కోట్ ప్రాంతంలో క్వెట్టా వైపుగా రైలు వెళ్తోన్న సమయంలో పట్టాలపై ముందుగా అమర్చిన పేలుడు పదార్థాలను పేల్చి వేశారు. ఆ ధాటికి రైలు పట్టాలు తప్పింది. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. బలూచ్ రెబల్ గ్రూప్, బలూచ్ రిపబ్లిక్ గార్డ్స్ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకున్నాయిఈ ఏడాది జూన్‌లో సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద పేలుడు సంభవించింది. దాంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఇదే రైలు మార్చిలో హైజాక్ కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేసి అందులోని వందలమందిని బందీలుగా తీసుకొన్నారు. ఈక్రమంలో



వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారులను హతమార్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారుపాక్ లో బలోచ్ రెబల్స్, తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) గ్రూప్ ఈ రైలును లక్ష్యంగా చేసుకోవడం వెనక వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. ఈ రైల్లో తరచూ సైనిక దళాలను క్వెట్టా నుంచి పంజాబ్‌కు తరలిస్తుంటారు. దీంతో మిలిటెంట్ గ్రూప్‌లకు ఈ రైలు టార్గెట్‌గా మారింది.

# భారత్‌తో ఘర్షణలో చైనా ఆయుధాలు బాగా పనిచేశాయి: పాక్



**(మనసులోమాట)అక్టోబర్7 ::** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్- పాక్‌ల మధ్య ఘర్షణ జరిగిన సంగతి తెలిసిందే. భారత్ కు చెందిన బ్రహ్మోస్ క్షిపణి, గగనతల రక్షణ వ్యవస్థల ముందు పాక్ వినియోగించిన చైనా ఆయుధ వ్యవస్థలు విఫలమయ్యాయి. అయితే, నిజం ఒప్పుకునేందుకు ఇష్టపడని పాక్ కొత్త వాదనకు తెర లేపింది. భారత్‌తో జరిగిన ఘర్షణల్లో తాము ఉపయోగించిన చైనా ఆయుధాలు బాగా పనిచేశాయని పేర్కొంఅ దేశ ఐఎస్‌పీఆర్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో జరిగిన ఘర్షణల గురించి ప్రస్తావిస్తూ.. ఇటీవల అనూహ్యంగా చైనా ఆయుధాలు బాగా పనిచేశాయన్నారు. భారత్‌కు చెందిన ఏడు యుద్ధ విమానాలను కూల్చేశామంటూ తప్పుడు ప్రకటనలు చేశారు. తమది ఒక్కటి కూడా కోల్పోలేదంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తాము సాంకేతికమైన ఆయుధాలను కలిగిఉన్నట్లు వెల్లడించారుఅయితే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ ఉపయోగించిన చైనా ఆయుధాలు పేలవమైన ప్రదర్శనలు చూపించాయని ఇటీవల భారత వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ పేర్కొన్నారు. అమెరికా తయారుచేసిన ఎఫ్-16, చైనా జేఎఫ్-17 సహా 12-13 పాక్ యుద్ధ విమానాలను కూల్చేశామని వెల్లడించారు. భారత యుద్ధ విమానాలను కూల్చేశామంటూ పాక్ చేస్తున్న వాదనలు కట్టుకథలుగా కొట్టిపడేశారు. స్వదేశంలో పరువు కాపాడుకునేందుకు పాక్ ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తోందన్నారు.

# ఫ్రాన్స్ ప్రధాని సెబాస్టియన్ రాజీనామా

**పారిస్,(మనసులోమాట)అక్టోబర్7 :** ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. కొత్త ప్రధాని సెబాస్టియన్ లెకొర్ను సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. గతనెల 9న పదవిని చేపట్టిన నెలలోపే లెకొర్ను అధికారం నుంచి దిగిపోవడం గమనార్హం. సెబాస్టియన్‌ను నియమించిన క్యాబినెట్‌పై విమర్శలు రావడంతో ఆయన రాజీనామా చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు అత్యంత సన్నిహితుడిగా సెబాస్టియన్‌కు పేరుంది. సెబాస్టియన్ ఆదివారం కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేశారు. మంత్రుల ఎన్నికపై రాజకీయంగా పలు విమర్శలు



వచ్చాయి. మాజీ ఆర్థికమంత్రి బ్రూనో లే మైరోను రక్షణశాఖ మంత్రిగా నియమించాలన్న ఆయన నిర్ణయాన్ని మిగిలిన సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో నియామకాలు జరిగిన కొన్ని గంటల్లోనే సెబాస్టియన్ రాజీనామా చేయాల్సివచ్చింది. మెక్రాన్ ఈ రాజీనామాను ఆమోదించారని అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. బడ్జెట్ సమస్యలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజా పరిస్థితి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాల వల్ల ఏర్పడ్డ గందరగోళం కారణంగా ఫ్రాన్స్ ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులే రాజకీయ అనిశ్చితికి దారితీశాయి. ఫ్రాన్స్‌లో సెబాస్టియన్‌తో కలిపి రెండేళ్లలో మొత్తం ఐదుగురు ప్రధానులు రాజీనామా చేశారు.

# 40 వేల 'చోరీ ఫోన్ల' స్మగ్లింగ్.. పట్టించిన ఐఫోన్



ప్రతీకాత్మక చిత్రం

**(మనసులోమాట)అక్టోబర్7 ::** చోరీకి గురైన తన ఐఫోన్‌ను వెతికేందుకు బ్రిటన్‌లో ఓ వ్యక్తి చేసిన ప్రయత్నం.. అంతర్జాతీయ ముఠా గుట్టురట్టుకు దారితీసింది. తస్కరించిన దాదాపు 40 వేల ఫోన్లను ఈ గ్యాంగ్ బ్రిటన్ నుంచి చైనాకు అక్రమంగా రవాణా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. లండన్‌లో మాయమైన ఫోన్లలో దాదాపు సగం వరకు ఈ ముఠానే తరలించి ఉండొచ్చని భావిస్తున్నారు. బ్రిటన్‌లో చరవాణుల చోరీకి సంబంధించి చేపట్టిన అతిపెద్ద ఆపరేషన్ ఇదేనని తెలిపారు. ఇందులో భాగంగా 18 మందిని అరెస్టు చేశామని, రెండు వేలకుపైగా చోరీ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు"గత ఏడాది క్రిస్మస్ సమయంలో లండన్ (లో ఓ వ్యక్తి ఐఫోన్ దొంగతనానికి గురైంది. అతడు దాన్ని ట్రాక్ చేయగా.. హీత్రో విమానాశ్రయానికి సమీపంలోని ఓ గోదాంలో ఉన్నట్లు గుర్తించాడు. అక్కడ తనిఖీలు నిర్వహించగా.. ఓ పెట్టెలో ఆ ఐఫోన్‌తోపాటు మరో 894 ఫోన్లు బయటపడ్డాయి" అని పోలీసులు తెలిపారు. దాదాపు అన్నీ కాజేసినవేనని, వాటిని హాంకాంగ్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే ఇద్దరు అఫ్గాన్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. వారి కారులో పదులకొద్దీ ఫోన్లు లభ్యమయ్యాయి. వారి ఇళ్ల వద్ద నిర్వహించిన తనిఖీల్లో మరో రెండు వేల చరవాణులు దొరికాయి. ఇప్పటివరకు మొత్తం 18 మందిని అరెస్టు చేయగా.. వారిలో ఒకరు మహిళ. ఆమె వద్ద 30 ఫోన్లు దొరికినట్లు చెప్పారులండన్‌లో గత నాలుగేళ్లలో ఫోన్ల చోరీలు దాదాపు మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నగరాన్ని ఏటా రెండు కోట్ల మంది సందర్శిస్తుంటారు. వెస్ట్ ఎండ్, వెస్ట్‌మినిస్టర్ వంటి పర్యాటక ప్రదేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. దేశవిదేశాల్లో సెకండ్ హ్యాండ్ ఫోన్‌లకు పెరుగుతున్న డిమాండ్.. ఈ చోరీలకు ప్రధాన కారణమని భావిస్తున్నారు. డబ్బుల ఆశతో కొంతమంది మాదకద్రవ్యాల అక్రమ రవాణా మానేసి.. ఈ దందా చేస్తున్నట్లు సమాచారం ఉందని మంత్రి సారా జోన్స్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL

## ఆగ్రహ జ్వాల -

లడఖ్‌కు తక్షణం రాష్ట్ర హెూదా కల్పించాలని, ఆరో షెడ్యూల్లోకి చేర్చి, భూములకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని కోరుతూ లేహ్ లో పెల్లుబికిన జనాగ్రహం ఆకస్మిక పరిణామం కాదు. దాదాపు ఐదేళ్లుగా వ్యక్తమవుతున్న స్థానిక ప్రజల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో- యువతలో చోటు చేసుకున్న అసంతృప్తికి, ఆగ్రహానికి అది దర్పణం. బుధవారం నాటి సంఘటనల్లో నలుగురు నిరసనకారులు మృతి చెందటం, 80 మంది వరకూ గాయపడడం, కొన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు ధ్వంసం కావటం విచారకరం. కేంద్ర ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని వీడి, నిరాహార దీక్ష చేపట్టిన ఉద్యమకారులతో ముందుగానే చర్చలు జరిపి ఉంటే %-% ఈ అవాంఛనీయ సంఘటనలు జరిగి ఉండేవి కావు.2019 ఆగస్టు ఐదో తేదీన మోడీ ప్రభుత్వం పెద్దఎత్తున కేంద్ర బలగాలను మోహరించి, వివిధ పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను వారి నివాసాల్లోనే నిర్బంధించి- జమ్ము కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించే 370 అధికరణాన్ని రద్దు చేసింది. ఒక్క ప్రకటనతో జమ్ము కాశ్మీర్‌ని మూడు ముక్కలు చేసింది. దీనిపై ఏ ఒక్క నిరసన స్వరమూ వినపడకుండా సమాచార వ్యవస్థను స్తంభింపజేసింది. రాష్ట్ర హెూదాని, స్వయంప్రతిపత్తిని రద్దు చేయడం అన్యాయమని అభిప్రాయపడ్డ ప్రతి ఒక్క పౌరుడినీ దేశద్రోహిగా తూలనాడేంత వాతా వరణాన్ని సృష్టించింది. ఈ చర్యల పట్ల ఆ ప్రాంత ప్రజలు ఏమనుకుంటున్నారో, ఎలా స్పందిస్తున్నారో దేశానికి తెలియనీయకుండా %-% తానేం అనుకుంటుందో దానినే కాశ్మీర్ జన హృదయంగా ఊదరగొట్టింది. వాస్తవంగా జమ్ము, కాశ్మీర్, లడఖ్ ప్రజలు ఏం కోరుకుంటున్నారో- లే%ఎ% పట్టణ వీధుల్లో ప్రవహించిన యువజనాగ్రహం, వారి గొంతుల్లో ప్రతిధ్వనించిన నినాదాల హెూరూ ప్రపంచానికి చాటి చెబుతున్నాయి.370 అధికరణం రద్దు తరువాత %-% మోడీ ప్రభుత్వం ఆ ప్రాంత అభివృద్ధికి పఠించిన మంత్రాల్లో ఒకటి : అక్కడ ఎవరైనా భూములు కొనుక్కోవచ్చనిబీ దేశంలోని ఎక్కడివారైనా అక్కడ స్థిరపడొచ్చని. ఉన్న రక్షణలను కుప్పకూల్చి, కార్పొరేట్లకు కొమ్ము కాసే ఈ చర్య అక్కడి ప్రజలకు ఎలా ప్రయోజనకారి అవుతుంది? ఇదే తొలి ప్రశ్నగా లడఖ్ యువత 2020లోనే ఉద్యమాన్ని ప్రారంభించింది. 85 శాతానికి పైగా గిరిజనులు నివసిస్తున్న లడఖ్ ప్రాంతాన్ని ఆరో షెడ్యూల్లో చేర్చి, భూములు అన్యాక్రాంతం కాకుండా రాజ్యాంగ రక్షణ కల్పించాలని కోరుతోంది. భూములు, ఉద్యోగాలు, ఉపాధి స్థానికుల నుంచి చేజారిపోకుండా చూడాలనిబీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమిస్తోంది. దరిమిలా 2023లో ఏర్పడ్డ నిత్యానంద రారు కమిటీ ముఖ్య డిమాండ్లను పట్టించుకోకుండా- స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు, భాషల గుర్తింపు, స్థానిక సంస్థల్లో మహిళలకు మూడో వంతు స్థానాలు వంటి కంటితుడుపు చర్యలను ఈ ఏడాది జూన్ 3వ తేదీన ప్రకటించింది. అసలు డిమాండ్లను పక్కన పెట్టటాన్ని లే%ఎ% అపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయెన్స్ వంటి సంస్థలు తీవ్రంగా నిరసించాయి. అప్పటినుంచీ వివిధ రూపాల్లో తమ ఆందోళనను కొనసాగిస్తున్నాయి. సెప్టెంబరు 10 నుంచి పర్యావరణ ఉద్యమ నాయకులు సోనమ్ చాంగ్‌చుక్, తాషి దోల్మా సహా 15 మంది నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆరోగ్యం క్షీణిస్తుందన్న పేరుతో మంగళవారం రాత్రి పోలీసులు మోహరించి, చాంగ్‌చుక్, తాషి దోల్మా లను బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. చర్చలకు జాప్యం చేయటంతో నిరాహార దీక్షా శిబిరం వైపు వెళుతున్న సందర్భంలో పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి మరింత అదుపు తప్పకుండా సంయమనంతో డిమాండ్లను నెరవేర్చటానికి కేంద్ర వలె కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ నియామకాలు జరపటం వంటిఅభివృద్ధిని కోరుకుంటున్న యువతకు ఆ దిశగా అవకాశాలు కల్పించాలి తప్ప అణచివేత చర్యలకు పాల్పడకూడదని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి.

# మనసులో మాట ఆధ్యాత్మిక శీర్షిక....

## పంచభూతాలు, మానవ మానగడకు మూలం.





పంచ మహాభూతాలు అయిన భూమి, నీరు, అగ్ని, గాలి మరియు ఆకాశానికి ప్రకృతే మూలం. ఈ ఐదింటిలోనే (మానవులతో కలిపి) సకల చరాచరసృష్టి ఇమిడి ఉంది. ప్రకృతి యొక్క ఆత్మయే పురుషుడు. ప్రకృతి మరియు పురుషుని సంయోగం వలనే సృష్టిలో జీవం ఉద్భవించింది.

పృథివ్యప్‌తేజోవాయురాకాశాలే పంచభూతాలు.

1. పృథివి =భూమి
2. అప్ =నీరు
3. తేజస్ =అగ్ని
4. వాయు: =గాలి
5. ఆకాశ,

భూమి, ఆకాశము, వాయువు, జలము, అగ్ని'లను పంచభూతాలు అని అభివర్ణిస్తారు.వీటిల్లో భూమి మాత్రమే గ్రహం. మిగతా నాలుగూ ఈ విశాల విశ్వం అంతటా పరుచుకుని ఉన్నాయి. పంచ భూతాల గురించి ఇప్పుడు మనం కొత్తగా చెప్పుకునేది కాదు. ఎన్నో వేల సంవత్సరాల

మాట ఇది. వేద వాఙ్మయంలో వీటి ప్రస్తావన ఉంది. కానీ

ఆ కాలంలో వీటి గురించి వివరణలు, అధ్యయనాలు లేవు. విజ్ఞాన శాస్త్రం అందుబాటులోకి వచ్చాక వీటి గురించి ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయి, వస్తున్నాయి.

**అలాగే..పంచభూతబిక్షేత్రాలు**

1. ఆకాశలింగంబినటరాజస్వామి ఆలయం (చిదంబరం)
2. పృథ్విలింగంబిఏకాంబరేశ్వరాలయం (కంచి)
3. వాయులింగంబిశ్రీకాళహస్తీశ్వరాలయం (శ్రీకాళహస్తి)
4. జలలింగంబిజంబుకేశ్వరాలయం (తిరుచిరాపల్లి)
5. అగ్నిలింగంబిఅరుణాచలేశ్వరాలయం (తిరువన్నాయలై)

ఇలా పంచ భూతాలు గురించి మన వేద శాస్త్ర లలో వివరించింది. తత్వసహితంగా కేవలం భౌతిక అర్ధ సహితంగా కాదు భూమి అంటే అన్ని ఘన పదార్థాలు భూ తత్వం కలిగి ఉన్నాయ్. జాలం అంటే అన్ని ద్రవ పదార్థాలు జల తత్వం కలిగి ఉన్నాయ్. వాయు అంటే వాయు పదార్థాలు వాయు తత్వం కలిగి ఉన్నాయ్. అగ్ని అంటే ఉష్ణం ఆకాశం అంటే ఎలక్ట్రో మాగ్నెటిక్ రెడిఏషన్. ఇలాంటి రేడియేషన్తో మానవ మనుగడ అంతరించిపోవడానికి ప్రమాదకరంగా మారుతుంది. ప్రకృతి అందించిన సహజ వనరులను ఉపయోగించుకొని ప్రకృతిలో దైవత్వాన్ని చూస్తూ కృతజ్ఞత కలిగిన మానవ జీవితం సార్థకం అవుతుంది. అలా మనిషి తన బ్రతుకుని ఆధ్యాత్మిక దృష్టితో ప్రపంచాన్ని చూస్తూ ఒకరిపట్ల ఒకరు సహెూదర భావం ప్రేమ కరుణ దయ ఇలాంటి సద్గుణాలను కలిగి జీవించడం వల్ల సమాజంలో చెడు ప్రభావం తగ్గి ప్రేమ విశ్వ వ్యాప్తి చెందుతుంది. ప్రేమే ఈ సృష్టిలో అజ రామరమైనది. అనిర్వచనీయమైనది.. ప్రేమగా జీవిద్దాం ప్రేమను పంచుదాం.. సర్వేజనా సుఖినోభవంతు సర్వేజన సుజనో భవంతు..

**కడారి శ్రీనివాస్**

**సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత గాయకులు గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత.**

# కోతలేకుండానే ప్రోస్టేట్‌కు పరిష్కారం


శస్త్రచికిత్సతో పనిలేకుండా, అనస్థీషియా ఇవ్వకుండా చర్మం మీద చిన్న రంధ్రంతోనే ప్రోస్టేట్ ఉబ్బుకు చికిత్స చేస్తే? ప్రోస్టేట్ గ్రంథిని అసలు ముట్టుకోకుండా, చుట్టుపక్కల భాగాలను తాకకుండా, రక్తస్రావమేదీ లేకుండానే సమస్యను తగ్గిస్తే? అదీ ఒకట్రెండు గంటల్లోనే చికిత్స పూర్తయితే? ప్రోస్టేటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (పీఏఈ) ప్రక్రియ ఇలాంటి సౌకర్యమే కలిగిస్తోంది. మూత్ర విసర్జన చిక్కులతో చికాకు పెట్టే ప్రోస్టేట్ గ్రంథి ఉబ్బును మూలంలోనే అరికట్టటం దీని ప్రత్యేకత. పెద్ద సమస్యకు తేలికగా పరిష్కారం చూపుతున్న దీనికి రోజురోజుకీ ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రోస్టేట్ గ్రంథి మగవారికే ప్రత్యేకం. అందుకే దీన్ని పౌరుష గ్రంథి, అస్థీల గ్రంథి అనీ పిలుస్తుంటారు. ఇది మూత్రాశయం కింద చిన్న నిమ్మకాయ సైజులో మూత్రమార్గం చుట్టూరా కరచుకొని ఉంటుంది. వృషణాల్లో తయారయ్యే శుక్ర కణాలు ప్రోస్టేట్ గ్రంథిలో తయారయ్యే స్రావాలతో కలిసే వీర్యం రూపంలో బయటకు వస్తాయి. అయితే వయసు మీద పడుతున్నకొద్దీ.. ముఖ్యంగా మధ్యవయసు దాటాక లైంగిక హార్మోన్ల సమతుల్యత దెబ్బతినటం వల్ల గ్రంథి సైజు పెద్దగా అవుతూ వస్తుంటుంది. ఇది వయసుతో పాటు తలెత్తే మామూలు మార్పే గానీ క్యాన్సర్‌తో ఎలాంటి సంబంధమూ లేదు. కాబట్టే దీన్ని బినైన్ ప్రోస్టాటిక్ హైపర్‌ప్లేసియా (బీపీహెచ్) అంటారు. చాలామంది మగవారు జీవితంలో ఎప్పుడో అప్పుడు దీన్ని ఎదుర్కొనేవారేనన్నా అతిశయోక్తి కాదు. యాభై ఏళ్లు దాటిన ప్రతి ముగ్గురిలో ఇద్దరు ప్రోస్టేట్ ఉబ్బు బారినపడటం గమనిస్తుంటాం. మధుమేహం, ఊబకాయం వంటివీ దీన్ని ప్రేరేపించొచ్చు. కొందరికి జన్యు స్వభావం రీత్యా మధ్యవయసులోనూ రావొచ్చు.

ఇలా చేస్తారు

శరీరంలో ఏ భాగం సజీవంగా ఉండాలన్నా, వృద్ధి చెందాలన్నా రక్తం కావాలి. మరి రక్తం అందకుండా చేస్తే? కణజాలం చచ్చుబడుతుంది కదా. ప్రోస్టేటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్‌లోని కిటుకు ఇదే. గుండెకు యాంజియోగ్రఫీ చేసినట్టుగా, రక్తనాళం ద్వారా గొట్టాన్ని పంపించి చికిత్స చేయటం దీని ప్రత్యేకత. ఇందులో గజ్జల వద్ద గానీ మణికట్టు వద్ద గానీ చిన్న రంధ్రం చేసి, సన్నటి గొట్టాన్ని రక్తనాళంలోకి జొప్పిస్తారు. ఇది ఇమేజ్ గైడెడ్ ప్రక్రియ. అంటే లోపలికి వర్ణద్రవ్యాన్ని ఎక్కించి, ఫ్లోరోస్కోపీతో చూస్తూ చేస్తారన్నమాట. ముందు ప్రోస్టేట్ గ్రంథికి రక్తాన్ని సరఫరా చేసే నాళాన్ని గుర్తిస్తారు. తర్వాత అతి సూక్ష్మంగా, మైక్రాన్ల సైజులో ఉండే పూసలను (ఎంబోస్ఫేర్స్) నాళంలోకి జొప్పిస్తారు. అవి అక్కడే స్థిరపడి, కుదురుకుంటాయి. దీంతో రక్తనాళం మూసుకుపోయి, రక్త ప్రవాహం నిలిచిపోతుంది. ఫలితంగా ప్రోస్టేట్ గ్రంథి సైజు తగ్గుతుంది. మెత్తబడుతుంది కూడా. అందువల్ల మూత్రమార్గం మీద ఒత్తిడి తగ్గి, విసర్జన సాఫీగా అవుతుంది. ఇబ్బందులు తొలగిపోతాయి.

చికిత్స అనంతరం

కొద్దిరోజుల్లోనే రోజువారీ పనులు చేసుకోవచ్చు. ఓ వారం నుంచి పది రోజుల వరకు మూత్రం పోస్తున్నప్పుడు మంట, కొద్దిగా అసౌకర్యం, మూత్రం ఎక్కువసార్లు రావటం, గ్రంథి కణజాలం చచ్చుబడుతూ రావటం వల్ల స్వల్పంగా రక్తం పడటం వంటివి ఉండొచ్చు. అంతకుమించి పెద్దగా ఇబ్బందులేమీ ఉండవు. రెండు, మూడు వారాల్లోనే ఫలితం కనిపించటం మొదలవుతుంది. అయితే కణజాలం చనిపోయి, గ్రంథి సైజు పూర్తిగా



తగ్గటానికి మూడు నెలలు పట్టొచ్చు. అప్పటివరకూ ప్రోస్టేట్ ఉబ్బుకు వాడుతున్న మందులు కొనసాగించాల్సి ఉంటుంది.

చికిత్స తీసుకున్నాక పదేళ్లలోపు 20-25% మందికి తిరిగి గ్రంథి పెద్దగా అవ్వచ్చు. వీరికి రెండోసారి చికిత్స అవసరమవుతుంది.

చికాకు పెట్టే లక్షణాలు

ప్రోస్టేట్ గ్రంథి ఉబ్బుతున్నకొద్దీ మూత్రమార్గాన్ని నొక్కటం మొదలెడుతుంది. ఇది మూత్ర విసర్జనలో ఇబ్బందులు కలగజేస్తుంది. పోయటం ఆరంభించినప్పుడు వెంటనే మూత్రం రాకపోవటం ధార సన్నబడటం, వేగం మందగించటం మూత్రం పోయటానికి ముక్కాల్సి రావట లోపల మూత్రం ఇంకా మిగిలి ఉందని, పూర్తిగా ఖాళీ కాలేదని అనిపించకపోవట మూత్రాన్ని ఆపలేకపోవటం. వస్తున్నట్టు అనిపించిన వెంటనే బాత్రూమ్‌కు పరుగెత్తాల్సి రావట ఎక్కువ సార్లు మూత్రం రావటం. విసర్జన అనంతరం మూత్రం చుక్కలుగా పడటం మూత్రం పోయటానికి రాత్రిపూట ఎక్కువసార్లు నిద్ర లేవటం

కొన్నిసార్లు మంట, నొప్పి కూడా ఉండొచ్చు.

ముదిరితే ప్రమాదం

చికిత్స చేయించుకోవటానికి భయపడి కొందరు ప్రోస్టేట్ ఉబ్బును నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇది ప్రమాదకరం. విసర్జన సాఫీగా కాకపోయినా, లోపల మూత్రం మిగులుతున్నా మూత్రాశయం మీద ఒత్తిడి పడి, దెబ్బతినొచ్చు. కొందరికి పూర్తిగా మూత్రం ఆగిపోవచ్చు కూడా. మరీ తీవ్రమైతే కిడ్నీలూ దెబ్బతినే అవకాశముంది.

మందులు, శస్త్రచికిత్సలున్నాయి గానీ

ప్రోస్టేట్ ఉబ్బినా అందరికీ చికిత్స అవసరముండకపోవచ్చు. లక్షణాలు ఇబ్బంది పెడుతుంటే మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వీరికి సాధారణంగా ఆల్ఫా బ్లాకర్లు ఇస్తుంటారు. ఇవి గ్రంథిలోని మృదు కణజాలాన్ని వదులుగా చేస్తాయి. కొందరికి 5 అల్ఫా రిడక్టేస్ ఇన్హిబిటర్స్ రకం మందులిస్తారు. ఇవి యాక్టివ్ టెస్టోస్టిరాన్ హార్మోన్ మోతాదులను తగ్గించటం ద్వారా సైజు పెరగకుండా చూస్తాయి. అయితే హార్మోన్ మందుల వాడకంపై భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరికి మూడ్ మారటం, లైంగికాసక్తి తగ్గటం వంటి దుష్ప్రభావాలు ఉండొచ్చు. మాత్రలతో ఫలితం కనిపించనివారికి ట్రాన్స్‌యురెత్రల్ రిసెక్షన్ ఆఫ్ ప్రోస్టేట్ (టీయూఆర్‌పీ), లేజర్ అబ్లేషన్, ట్రాన్స్‌యురెత్రల్ వాటర్ వేపర్ థెరపీ (రెజమ్), యూరో లిఫ్ట్ వంటి శస్త్రచికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇవన్నీ మూత్రమార్గం లోపలి నుంచి గొట్టాన్ని పంపించి, చేసేవే. ఇవి కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపించొచ్చు. కొన్ని చికిత్సల్లో గ్రంథిని మొత్తంగా గానీ కొంత భాగాన్ని గానీ కత్తిరించి, తొలగిస్తారు. వీళ్లు కోలుకోవటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. కొందరికి సర్జరీ అనంతరం మూత్రమార్గంలో ఎక్కువరోజులు పైపు పెట్టుకోవాల్సి రావొచ్చు. ఇలాంటి దుష్ప్రభావాలను తగ్గించటానికే ప్రత్యామ్నాయ చికిత్సల కోసం అన్వేషిస్తున్నారు. ఇక్కడే ప్రోస్టేటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్ ప్రక్రియ ఆదుకుంటోంది. ఇది శాస్త్రీయంగా నిరూపితమైన ప్రక్రియ. అమెరికా ఎఫ్‌డీఏ వంటి అంతర్జాతీయ సంస్థలెన్నో దీనికి అనుమతించాయి.

కొన్ని పరీక్షలు

పీఏఈ చికిత్సకు ముందు అది వయసుతో పాటు వచ్చిన మార్పా? క్యాన్సరా? ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయా? అనేది తెలుసుకోవటం ముఖ్యం. అందువల్ల కొన్ని పరీక్షలు అవసరమవుతాయి. ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ): ఇది నార్మల్‌గా ఉంటే వయసుతో పాటు వచ్చిన ఉబ్బుగా భావిస్తారు. ఎక్కువుంటే క్యాన్సర్ ఉండే అవకాశముంది. అప్పుడు బయాప్సీ వంటి ఇతర పరీక్షలు చేయాల్సి ఉంటుంది. గ్రంథి తీరుతెన్నులను తెలిపే అల్ట్రాసౌండ్, మూత్ర ప్రవాహాన్ని సూచించే యూరోఫ్లోమెట్రీ పరీక్షలూ చేస్తారు.

ప్రయోజనాలు ఎన్నెన్నో..

చిన్న రంధ్రంతోనే: పీఏఈలో ప్రోస్టేట్ గ్రంథికి కోత పెట్టాల్సిన అవసరముండదు. చర్మం మీద చిన్న రంధ్రం గుండానే చేస్తారు.

గొట్టం వేయరు: ఇతర ప్రోస్టేట్ శస్త్రచికిత్సల మాదిరిగా ఇందులో మూత్రమార్గం గుండా గొట్టం వేయాల్సిన పనుండదు. అందువల్ల సౌకర్యంగా ఉంటుంది. శృంగార జీవితం హాయిగా: కొన్ని ఇతర శస్త్రచికిత్సల మాదిరిగా ఇందులో స్తంభనలోపం, వీర్యం వెనక్కి వెళ్లటం వంటి దుష్ప్రభావాలు ఉండవు. శృంగార జీవితం హాయిగా సాగుతుంది. త్వరగా కోలుకోవటం: అనస్థీషియా ఇవ్వకపోవటం, రక్తస్రావం లేకపోవటం వల్ల త్వరగా కోలుకుంటారు. ఒకట్రెండు గంటల్లోనే చికిత్స పూర్తవుతుంది. అదే రోజు ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోవచ్చు పెద్ద గ్రంథులకు ఉపయుక్తం: ఇతర ప్రక్రియల్లో గ్రంథి పెద్దగా ఉంటే చికిత్స కష్టమవుతుంది. కానీ గ్రంథి ఎంత పెద్దగా ఉన్నా పీఏఈ చేయొచ్చు. గ్రంథి బరువు 40 గ్రాముల కన్నా ఎక్కువగా ఉన్నవారికిది బాగా ఉపయోగపడుతుంది. సర్జరీ వీలుకానప్పుడూ: సర్జరీలు సాధ్యం కానివారికి, సర్జరీ ఇష్టం లేనివారికి, మత్తుమందు తట్టుకోలేనివారికి ఇది మంచి అవకాశం. ఆ భాగంలోనే మత్తు కలిగేలా చేస్తారు కాబట్టి 75, 80 ఏళ్లు పైబడ్డవారికీ చేయొచ్చు. ఇలాంటి ప్రయోజనాల మూలంగానే ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ప్రోస్టేట్ ఉబ్బుకు ప్రధాన చికిత్సల్లో దీన్ని ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇతర దేశాల్లో చాలామంది ఇప్పుడు దీనికే ప్రాధాన్యం ఇస్తున్నారు. జీవితాంతం మందులు వాడుకోవటం కన్నా ఒకట్రెండు గంటల్లోనే ముగిసే పీఏఈకే మొగ్గు చూపుతున్నారు. కాకపోతే అధునాతన 3డీ ఇమేజింగ్ సదుపాయాలున్న క్యాథ్‌ల్యాబ్‌లో, మంచి నిపుణులతో చేయించుకోవాలి. అప్పుడే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి.

# పిల్లలైనా సరే తేలికగా తీసుకోవద్దు

'రోగికి చేస్తున్న చికిత్స గురించి అతడికి చెప్పి తీరాలి' అనేది వైద్యశాస్త్రం సూక్తి. ఈ రోజుల్లో కొన్ని కారణాల వల్ల పేషెంట్స్‌తో తప్పక చెప్పవలసి వచ్చినా, పూర్వపు రోజుల్లో.. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో అంతగా పాటించేవాళ్లం కాదు. నిజ జీవితంలో జరిగిన రెండు సంఘటనలు చిన్న పిల్లలు ఎంత నిశితంగా గమనిస్తారో అవగతం చేశాయి. వైద్య చికిత్సలో కొత్త పాఠాలు నేర్పాయిఅది 1970ల నాటి సంగతి. అప్పుడు నేను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నాను. మా పిల్లలిద్దరికీ 5-6 ఏళు ంటాయి. సాయంత్రం పూట ఇంటి దగ్గరికి పేషెంట్స్ వస్తే వారిని చూసి, మందులు రాసిచ్చేవాడిని. ఒకరోజు హాస్పిటల్‌కు వెళ్తుంటే పెద్ద పిల్లాడికి జ్వరంగా ఉందని నా భార్య చెప్పింది. పారాసిటమాల్ సిరప్ ఒక చెంచా రెండు సార్లు వెయ్యి తగ్గిపోతుంది అన్నాను. మర్నాడు పొద్దున మా వాడు నా దగ్గరికొచ్చి 'నాన్నా జ్వరం తగ్గలేదు' అన్నాడు. 'సిరప్ 3 సార్లు వేసుకో నాన్నా తగ్గిపోతుంది' అన్నానమూడో రోజు వాడు నా దగ్గరకు వచ్చి నాన్నా జ్వరం తగ్గలేదు అని 'ఎవరైనా పేషెంట్ జ్వరమని వస్తే జ్వరం చూస్తావు. చేయి చూస్తావు. బల్ల మీద పడుకోబెట్టి దానితో (స్టెతస్కోప్ చూపించి) చూస్తావు. పొట్ట చూస్తావు. నన్నలా చూడటం లేదు నాన్నా' అన్నాడు నాకు కళ్ల వెంట నీళ్లు ఉబికాయి, వాడి మనసు ఎంత గాయపడిందో అని. వాడి చిన్న మనసులో ఎంత బాధపడ్డాడో అని. వెంటనే వాడిని బుజ్జగించి, ఒళ్లో కూర్చోబెట్టుకొని జాగ్రత్తగా పరీక్షించి మందు నేనే వేశాను. వాడి ముఖంలో చూసిన ఆనందం, నేను ఎంత పొరపాటు చేశానో ఆ రోజున నాకు అర్థమయ్యింది. ఇది నాకో జీవిత పాఠంగా నిలిచింది. ఆరోజు నుంచి ఈరోజు దాకా నేను ఎన్నడూ ఏ పేషెంట్‌నీ ఆదరా బాదరాగా, అన్యమనస్కంగా చూడలేదు. మరో చిన్న సంఘటన: కర్నూలులో మా ఇంటి ఎదురుగా ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజినీరు ఉండేవారు. మా రెండు కుటుంబాల మధ్య స్నేహ బాంధవ్యాలుండేవి. వారి మూడేళ్ల పాప మా పిల్లలతో ఆడుకునేది. నా దగ్గరా బాగా చనువుగా ఉండేది. స్టెతస్కోప్



తీసుకొని నేను డాక్టర్ అంటుండేది. ఆ పాపకి జ్వరం వస్తే సిరప్‌లు ఇస్తున్నాను. మూడు రోజులైనా తగ్గలేదని ఏదైనా ఇంజెక్షన్ ఇవ్వమని ఆమె తల్లిదండ్రులు అడిగారు.సరే తీసుకురమ్మని, భుజం మీద పడకోబెట్టుకోమని యాంటీబయాటిక్ ఇంజెక్షన్ ఇచ్చాను. పాప కెవ్వుమని కేక పెట్టి ఏడ్చింది. ఏడ్చి, నాకేసి చూసిన చూపు నా గుండెను కోసేసింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం



# నో రోడ్ ...ఓన్లీ హెలికాప్టర్

ప్రజాభద్రత మేరకే రోడ్డుమార్గానికి బ్రేక్ -హెలికాప్టర్లో వెల్లాలని సూచన





**అనకాపల్లి(మనసులోమాట)అక్టోబర్7 :** వైసీపీ అధినేత జగన్ అనకాపల్లి జిల్లా పర్యటనకు సంబంధించి పోలీసులు కీలక సూచనలు చేశారు. ప్రజాభద్రత, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆయన రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు అనుమతి నిరాకరించారు. కేవలం హెలికాప్టర్లో మాత్రమే పర్యటనకు రావాలని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, జగన్ ఈ నెల 9న అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో పర్యటించనున్నారు. ఈనేపద్యంలో ఆరోజు విశాఖ విశాఖ విమానాశ్రయానికి రానున్న ఆయన అక్కడనుంచి రోడ్డుమార్గం గుండా మాకవరపాలెం వెల్లేందుకు నిర్ణయించుకున్నారు. ఈమేరకు పోలీసుల అనుమతి కూడా అడిగారు. దీంతో పోలీసులు నిరాకరించారు. ఎయిర్ పోర్ట్ నుంచి మాకవరపాలెంకు 63 కిలోమీటర్ల మేర రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు పోలీసుల అనుమతి ఇవ్వలేదు. ఈ విషయంపై అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ మీడియాకు వివరణ ఇచ్చారు. జగన్ రోడ్డు ప్రయాణ మార్గంలోని ప్రధాన కూడళ్ల వద్ద భారీగా జనసమీకరణ చేసి, ప్రదర్శనలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. ఇటీవల తమిళనాడులో నటుడు విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగిందని, అలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూసే బాధ్యత తమపై ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కారణాల వల్లే రోడ్డు మార్గంలో ప్రయాణానికి అనుమతి ఇవ్వలేదని, అందుకు ప్రత్యామ్నాయంగా హెలికాప్టర్లో మాకవరపాలెం చేరుకోవాలని సూచించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు జగన్ హెలికాప్టర్ పర్యటనకు అవసరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తుహిన్ కుమార్ స్పష్టం చేశారు.

## పిఆర్ఎస్ఐ విశాఖ చాప్టర్ వైస్ చైర్మన్ గా కె. బంగార్రాజు.



**పెందుర్తి( మనసులోమాట) అక్టోబరు 07:** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా(పిఆర్ఎస్ఐ) విశాఖపట్నం చాప్టర్ వైస్ చైర్మన్ గా శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్) కె. బంగార్రాజును షభ్యులు ఎన్నుకొన్నారు. విశాఖ నగరంలో జరిగిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా (విశాఖపట్నం చాప్టర్) వార్షిక సాధారణ సమావేశములో 2025-27 సంవత్సరాలకు గాను నూతన కార్య వర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో ఎంకేఎల్ఎన్ నరసింహ మూర్తిని చైర్మన్ గా రెండవ సారి ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు కే. రామారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, పిఆర్ఎస్ఐ కార్య వర్గ సభ్యులు వైస్ చైర్మన్ కె బంగార్రాజును ఎన్నుకున్నారు. అనంతరం బంగార్రాజును సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎక్కువ మంది సభ్యులను ఈ చాప్టర్లో నమోదు చేయడం ద్వారా వైజాగ్ చాప్టర్ ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక ప్రాంతమైన విశాఖ నగరంలో అనేక పరిశ్రమలు, ఆసుపత్రులు, సంస్థల్లో పనిచేస్తున్న ప్రజా సంభంధాల అధికారులు ఈ చాప్టర్లో చేరి పిఆర్ఎస్ఐ బలోపేతానికి సహకరించాలని కోరారు. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ అజిత్ పాథక్, డాక్టర్ పి ఎల్ కే మూర్తి సెక్రటరీ జనరల్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియచేసారు. సీనియర్ కార్యవర్గ సభ్యులైన చెరువు రామకోటయ్య చాప్టర్ బలోపేతానికి అనేక సూచనలు చేసి నూతన కార్య వర్గానికి అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమములో చాప్టర్ సభ్యులు అను, మణిమాల, ప్రకాష్ తదితర సభ్యులు పాల్గొన్నారు. కాగా పిఆర్ఎస్ఐ ఇతర కార్యవర్గసభ్యులుగా ఆర్పి శర్మ (వైస్ చైర్మన్), ఏ గోవిందా రావు (కార్యదర్శి), నరసింహం (గీతంయూనివర్సిటీ) ట్రెజరర్ గా నాగేశ్వర్ రావు (జీవీఎంసీ ) వై. శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలియచేసారు.

# ఇసుకకొండకు పోటెత్తిన భక్తులు

సత్యదేవుని ఆలయంలో ఆశ్వీయుజ పౌర్ణమి





**విశాఖపట్నం(మనసులోమాట)అక్టోబర్7:** పూర్ణామా ర్కెట్ పరిధి ఇసుక కొండకు భక్తులు పోటెత్తారు. ఆశ్వీయుజ మాస పౌర్ణమి కావడంతో మంగళవారం తెల్లవారు 4గంటల నుంచే కొండపై వేంచేసిన శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామిని దర్శించుకునేందుకు వచ్చారు. ముందుగా వచ్చిన భక్తలందరూ ద్వజస్తంబాన్ని మొక్కి ఐదుప్రదక్షిణలు చేసారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని పూజలు చేసారు. చాలామంది సపామూహిక సత్యన్నారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. ఇలా 137మంది వ్రతాలు చేయించుకున్నట్లు ఆలయ ఈఓ టి.రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు పి.నరసింహాచార్యులు వచ్చిన భక్తులకు శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. మూడు బ్యాచ్ లలో మొత్తం 132 సత్యనారాయణ స్వామి వ్రతములు జరిగాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. మధ్యాహ్నం వెయ్యి మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహానాధికారి తెలిపారు

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుషం

పెందుర్తి అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరసన.



**పెందుర్తి( మనసులోమాట) అక్టోబరు 07:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి పాల్పడటం అమానుషమని పెందుర్తి బిఆర్ అంబేద్కర్ సేవా సమితి ప్రతినిధులు ఆంధోళన వ్యక్తం చేసారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోనాల యేసు జోసఫ్, ప్రధాన కార్యదర్శి తోట సుబ్బారాయుడు మాట్లాడుతూ భారత ప్రధాని న్యాయవాది బి.ఆర్ గవాయ్ పై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని ఖండించారు. న్యాయస్థానంలో దాడికి పాల్పడిన న్యాయవాదిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు రాజ్యాంగ ఉనికికే ప్రమాదకరంగా పరిగణించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారిపై ఇటువంటి దాడులు కి పాల్పడుతుంటే ఇక బడుగు బలహీన వర్గాల దళితుల పరిస్థితి ఏంటో తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. తక్షణమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పించుకొని దాడికి పాల్పడ్డ న్యాయవాదిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి ప్రతినిధులు మంతెన అప్పారావు, కల్పనా, అప్పలసూరి, జీవన్ కుమారు, రాఘవులు దళిత సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్దినులను పరామర్శించిన మంత్రి

**పార్వతీపురం(మనసులోమాట)అక్టోబర్ 7:** కురుపాం గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాలికా విద్యార్ది నులను వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చంనాయుడు పరామర్శించారు. మంగళవారం పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెల్లిన ఆయన అక్కడ చికిత్సపొందుతున్న విద్యార్ధినులను ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.





మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో సహచర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు బోనెల విజయ్ చంద్ర, తోయక జగదీశ్వరి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అందాల తీరం.. అంతే ప్రమాదం..

**యారాడ (మనసులోమాట)అక్టోబర్ 7:**యారాడ తీరంలో చిరిగిపోయిన హెచ్చరిక బోర్డురష్యన్ దేశస్థుడు సర్గీ అక్లొనా లైఫ్గార్డ్స్ వద్దని వారిస్తున్నా ఆదివారం యారాడ తీరంలో సముద్రంలోకి దిగి ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరిని కాపాడారు. గతంలో ఇటలీకి చెందిన బృందం కెరటాల ధాటికి కొట్టుకుపోతుండగా ఎగసిపడుతున్న అలలకు చిక్కుకోవడంతో.. గమనించిన గజ ఈతగాళ్లు విదేశీయుడి ప్రాణాలను కాపాడారు. ...

# అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం





విజయనగరం: (మనసులో మాట) అక్టోబర్ 7: ఉత్తరాంధ్రకల్పవల్లి...శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ సిరిమాను సంబరం మంగళవారం వైభవంగా ముగిసింది. సిరిమాను బయలుదేరవలసిన సమయానికి భోరున వర్షం కురిసింది. దాంతో లక్షలాది మంది భక్లుతు వానలోనే సిరిమాను కోసం నిరీక్షించారు. సుమారు 50 నిమిషాలు కురిసిన వర్షం తెరిపి ఇవ్వగానే సిరిమాను రధాన్ని పూజారి బంటుపల్లి వెంకట్రావ్ అధిరోహించారు. ముందు పాలధార, తెల్లఏనుగు, బెస్తవాని వల అంజలిరధం కదలగా సిరిమాను ఆ వెనుక కదిలింది. చదురుగుడినుండి మూడుసార్లు కోటగుమ్మం వరకు వచ్చి అక్కడ తలవంచి వెనుతిరిగింది. భక్తులు సిరిమాను పై అరటిపండ్లును కురిపించారు. సిరిమాను తిలకించడానికి హెూం మంత్రి అనిత, మంత్రి కొంపల్లి శ్రీనివాస్, దేవదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి, మాన్సాస్ ఛైర్మన్ శ్రీపైడితల్లి అమ్మవారి అనువంశక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు సతీసమేతంగా విచ్చేసారు. ఎం.పి. కళిశెట్టి అప్పలనాయుడు, ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున, అలాగే స్థానిక ఎమ్మెల్యే అధితిగజపతితో పాటు జిల్లాలోని శాసన సభ్యులందరూ హాజరైయ్యారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు గంటన్నర కాలం పాటు సాగిన ఊరేగింపును చివరిదాకా వీక్షించారు. బొత్స కూర్చున్న టెంట్ కూలి ఒకరికి గాయాలుమొదట్నించి అమ్మవారిని వీక్షించేందుకు తనకు డిసిసిబిలో ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మల్సీ బొత్స ససత్యనారాయణ..అభ్యర్ధన తిరస్కరించి వారికి అర్బన్ బ్యాంకు దగ్గర వేరే వేదికను వేయడం జరిగింది. అయితే మొదటిసారి సిరిమాను తిరుగుతుండగా ఆ టెంట్ కాస్త వాలిపోయింది. దాంతో అందరూ తలోచేయి వేసి దానిని గట్టిగా పట్టుకోగానే బొత్స సత్యనారాయణను అక్కడ నుండి తప్పించారు. కాగా డిసిసిబిలో బ్యాంక్ ఛైర్మన్ తన అధికార సిబ్బంది కూర్చున్నారు. ఏళ్ళ తరబడి వస్తున్న ఆచారానికి బొత్స కోరికకు గండి పడిరది.





## 9 నుంచి అండర్ 19 స్కూల్ గేమ్స్ ప్రారంభం

**విశాఖపట్నం(మనసులోమాట)అక్టోబర్7:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అండర్ 19 బాలురు, బాలికలు జట్ల ఎంపిక నిర్వహించబడునని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఓప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ కేలండర్ ప్రకారం అండర్ 19 బాలురు, బాలికల వయో విభాగాలను బట్టి జిల్లా స్కూల్ గేమ్స్ జట్లు ఎంపికలు జరుగుతాయన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో ఈనెల9న ఉదయం 9గంటలకు గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటెన్, 10న నక్కపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఉదయం 9గంటలకు హాకీ, 13న ఉదయం 9గంటలకు విశాలాక్షినగర్ బీవీకేలో ఖోఖో , బాస్కెట్ బాల్, 14న శ్రీక్రిష్ణాపురంలో ఉదయం 9గంటలకు కళారియాపాత్, జిమ్నాస్టిక్స్, 15న 9గంటలకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో క్రికెట్, 17న 9గంటలకు పరవాడ ఎస్వీఎస్ లో కబాడీ, యోగా, 18న చోడవరం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో వాలీబాల్ , 19న ఉదయం 9గంటలకు శ్రీక్రిష్ణాపురంలో సాఫ్ట్ బాల్, హేండ్ బాల్, బేస్ బాల్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు క్రీడాకారులు సంప్రదించవలసిన నెంబర్స్ ...పి.ఎ.పుష్పలత (9440885898), ఉమామహేశ్వరరావు (9966931556) కె.ఎస్.చక్రవర్తి(9985065340), జి.రాంబాబు (9885473808), సాయితరుణ్ (9493883466) లను సంప్రదించాలన్నారు.

## విద్యార్ధినులనుపరామర్శించిన షర్మిల



**విశాఖపట్నం (మనసులోమాట)అక్టోబర్7:** రెండు రోజుల క్రితం పచ్చకామెర్లతో బాధపడుతున్న పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీలను కెజిహెచ్ కు తరలించిన సంగతి తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం పరామర్శించారు.

## ప్రజల భద్రత దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేం: విశాఖ సీపీ



విశాఖపట్నం,(మనసులోమాట)అక్టోబర్7: విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. “జగన్ పర్యటన రోజే విశాఖలో మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ ఉంది. మ్యాచ్‌కు జనం భారీగా హాజర య్యే అవకాశ మున్నందున పోలీసు బందోబస్తు అందించాల్సి ఉంది. విశాఖ నుంచి జగన్ రోడ్ మార్గంలో మాకవరపాలెం వెళ్లే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వైకాపా శ్రేణులు ర్యాలీగా వెళ్తే జాతీయ రహదారి బ్లాక్ అవుతుంది. రోడ్ బ్లాక్ అయితే తమిళనాడులో విజయ్ ర్యాలీలో జరిగినట్టు తొక్కిసలాట జరగవచ్చు. ప్రజల భద్రత దృష్ట్యా ఆయన పర్యటనకు అనుమతి ఇవ్వలేము. ఇదే విషయాన్ని నేరుగా వారికి లేఖలో తెలియజేస్తున్నాం” అని సీపీ తెలిపారు.

## గత ప్రభుత్వం రీ సర్వే సరైన పద్ధతిలో చేయలేదు

**హక్కులు భంగం లేకుండా భూ సర్వే**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ ఆర్డీవో సాయి ప్రత్యూష**



శ్రీకాకుళం(**మనసులోమాట**)**అక్టోబర్7:** నియోజకవర్గ పరిధిలో గల గార మండలం కొత్తూరు సైరిగాం గ్రామంలో మంగళవారం రి సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం పేరిట ఆర్భాటంగా చేపట్టిన రి సర్వేతో సమస్యలు పరిష్కారానికి నోచుకున్న పోగా తప్పులు కుప్పలుగా దొర్లి ఈ లోపాలకు సరిదిద్దుతూ రైతులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వం తప్పులు తడకగా సాగిన భూముల రీసర్వే లో సరిదిద్దామని తమ ప్రభుత్వం తిరిగి ప్రారంభించిన రీ సర్వేలో ఎలాంటి తప్పులు ఆస్కారం లేకుండా చాలా పకడ్బందీగా కొనసాగిస్తారని రెవిన్యూ అధికారి తెలిపారు ఎలాంటి హడావిడి లేకుండా భూ యజమాలను ఒప్పించి ప్రతిష్టాత్మకంగా రి సర్వే ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని చెప్పారు. ఈసారి ప్రీతి మండలానికి ఒక గ్రామానికి పైలట్గా తీసుకొని రి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు రీ సర్వే చేసే ముందు ఆ భూమికి సరిహద్దులో ఉన్న భూ యజమానులు అందరికీ నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో రి సర్వే చేస్తున్నారని చెప్పారు ఒక బ్లాక్లో ఉన్న అందరికీ వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందరికీ ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాల్సిందిగా అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు మండల సర్వేరులు సచివాలయ సర్వేరులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చెత్తను సంపదగా మార్చాలి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు**

**శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్**

**నరసన్నపేట నియోజకవర్గ**

**ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమం**



శ్రీకాకుళం, (**మనసులోమాట**)**అక్టోబర్7:**పరిశుభ్రతను ప్రజా జీవితంలో భాగం చేయాలని, చెత్తను సంపదగా మార్చే దిశగా ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-2025 ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ నాటికి జిల్లాలో 95 శాతం ఇంటింటికీ చెత్త సేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అలాగే, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా 623 గ్రామాలను ప్రకటించడం, తొమ్మిది మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలను వివరించారు. ఈ కృషికి తోడు రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో 46 స్వచ్ఛ అవార్డులు శ్రీకాకుళం జిల్లాకు దక్కడం గర్వకారణమని ఆయన అభినందించారు. ఈ స్వచ్ఛ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుపోయేందుకు కలెక్టర్ మరిన్ని కీలక చర్యలను ప్రకటించారు. ప్రతి సచివాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి, పౌరుల నుంచి సేకరించిన కిలో చెత్తకు రూ.10 చెల్లిస్తామని తెలిపారు. ప్రజలు రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకుండా శానిటరీ వర్కర్లకు సహకరించాలని కోరారు. రాబోయే అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాటికి స్వచ్ఛ అవార్డుల్లో అన్ని శాఖలు పురోగతి సాధించాలని లక్ష్యంగా నిర్దేశించార ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక స్వచ్ఛ సేవకుడు తయారు కావాలని కోరారు. స్వర్ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఇప్పటికే రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సారథ్యంలో దాన్ని సాధించే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్లాస్టిక్ మహమ్మారిపై యుద్ధం చేయాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజాప్రతినిధులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకున్న నేలబొంతు ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికా పాఠశాల, శ్రీ గౌరీశంకర మహిళా సమాఖ్యను వారు ప్రత్యేకంగా అభినందించారు. పరిశుభ్రతపై ప్రతి సంస్థలోనూ సుస్థిరమైన సంస్కృతి ఏర్పడాలని, విజేతల నుంచి ఇతర విభాగాలు ప్రేరణ పొందాలని వారు సూచించారు. అవార్డు పొందిన విభాగాలు ఈ సందర్భంగా ప్రాంగణంలో తమ విజయాలను తెలియజేస్తూ ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేశాయి. అలాగే అవార్డు సాధించిన వారికి ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి పాల్గొన్న కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించే ఏర్పాటు చేశారు. బలగకు చెందిన విజయ ప్రభ మాట్లాడుతూ, తాను గత 5 ఏళ్లుగా హెూమ్ కంపోస్ట్, టెర్రస్ గార్డెన్ ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తడి చెత్తను శ్రద్ధతో కంపోస్ట్ చేయడం ద్వారా చెత్త శుద్ధి, మంచి ఆర్గానిక్ ఆహారం రెండూ సాధ్యమని తన స్వీయ అనుభవాన్ని పంచుకున్నారు. జిల్లాలోని అన్ని శాఖాధిపతులు హాజరైన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్విరాజ్ కుమార్, డీపీఓ భారతి సౌజన్య, సీపీఓ ప్రసన్న లక్ష్మీ, ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, ఇప్పిలి వీధి స్వచ్ఛ వారియర్ రత్నాల అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ‘పైడితల్లి’ సిరిమానోత్సవం



విజయనగరం (**మనసులోమాట)అక్టోబర్7:** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన విజయనగరం పైడితల్లమ్మ వారి సిరిమానోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ ఉత్సవం వర్షం కారణంగా ఆలస్యంగా 4.15 గంటలకు ప్రారంభమైంది. అమ్మవారికి ప్రతిరూపంగా భావించే పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. సిరిమానుకు ముందు భాగంలో సంప్రదాయంగా పాలధార, అంజలి రథం, తెల్ల ఏనుగు, జాలరి వల సాగాయి. సిరిమాను అమ్మవారి ఆలయం నుంచి కోట గుమ్మం వరకు మూడుసార్లు ఊరేగింది. సిరిమానోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. అంతకుముందు పైడితల్లి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి పట్టువస్త్రాలను, రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత ఘటాలు సమర్పించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుమార్తె, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు%ౌ% అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. సిరిమానోత్సవాన్ని పలువురు ప్రముఖులు ప్రత్యక్షంగా తిలకించారు. కోట బురుజుపైనుంచి పూసపాటి అశోక్ గజపతిరాజు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, జిల్లాకు చెందిన రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయణ, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తదితరులు సందర్శించారు.

కూలిన బొత్స కుటుంబం కూర్చున్న వేదిక

అర్బన్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన వేదికపైనుంచి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, బొత్స కుటుంబ సభ్యులు కూర్చొని సిరిమానోత్సవాన్ని తిలకించారు. ఈ వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. విజయనగరం రూరల్ ఎస్ఐ అశోక్‌కుమార్‌తోపాటు ఓ చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి. మిగిలిన వారికి ఎటువంటి ప్రమాదమూ జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



విశాఖ , (**మనసులోమాట)అక్టోబర్7:** మహా జ్ఞాని, తాత్వికుడు, సంస్కృతంలో రామాయణ మహా కావ్యాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేసిన మహాకవి మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాల య సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ని ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితానికి అనువైన విధంగా వాల్మీకి రామాయణాన్ని రచించి ఎన్నో విషయాలపై మహత్తర సందేశాన్ని అందించారని గుర్తు చేశారు. కారణ జన్ముడిగా నిలిచిన ఆయన రామాయణం నిలిచినంత కాలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, వాల్మీకి సంఘ నాయకులు, ఇతర అధికారులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దేవాదాయశాఖ భూముల సమస్య పరిష్కరిస్తాం

: దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ



విశాఖ , **మనసులోమాట)అక్టోబర్7:**రెండు నెలల్లో దక్షిణ నియోజకవర్గం తో పాటు నగర పరిధిలో దేవాదాయశాఖ భూముల సమస్య పరిష్కరిస్తానని విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. విశాఖ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం వెంకటేశ్వరమెట్ట సర్వే నెంబర్ లు 1261/1450 దేవాదాయశాఖ భాదితులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను కలిసి సుదీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా వంశీకృష్ణను శాలువాతో సత్కరించారు.అనంతరం విల్లూరి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వంద సంవత్సరాలుగా నివాసితులుగా ఉన్న తమ దేవాదాయశాఖ సమస్య పరిష్కారం కాలేదని ప్రస్తావించారని గుర్తుచేశారు. నియోజకవర్గంలో అతిపెద్ద సమస్యగా ఉన్న 22ఏ ల్యాండ్ సమస్య తో ప్రజలకు బ్యాంకు లోన్ సదుపాయం కానీ, ఇళ్లకు మరమ్మత్తులు చేసుకునే అవకాశం లేదని ఎమ్మెల్యే వంశీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారన్నారు.విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో సుమారు 20 ఎకరాలు భూమి ఎండోమెంట్ భూములుగా చిత్రీకరించి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమ సమస్యను అసెంబ్లీలో, డిఆర్సి మీటింగ్ లో కూడా ఎమ్మెల్యే వంశి ప్రస్తావించారని అయినప్పటికీ ఈ సమస్యకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి బ్యాంకు లోన్ సదుపాయం గానీ లేదా వారి ఇళ్ళను రిపేరు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని సభ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.దేవాదాయ శాఖకు 20 ఎకరాల భూమి వేరొక చోట కేటాయించినట్లయితే ఎటువంటి అభ్యంతరం లేదని ఎండోమెంట్ అధికారులు చెప్పిన సంగతి కూడా సభ దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు.ఎమ్మెల్యే వంశీ సారధ్యంలో త్వరలోనే తమ సమస్య పరిష్కారమవుతుందని ఘాడంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.తమసమస్య పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు విల్లూరి డాక్టర్ చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజీవీఎంసీ 33వ వార్డ్ క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీమతి తిరుమల దేవి చక్రవర్తి. శ్రీ వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి శెట్టి శ్రీను,హానర్బల్ ప్రెసిడెంట్ శరగడం మోహన్రావు,హౌస్ వెల్ఫేర్ సభ్యులు కోరుబిల్లి దేవరాజ్ ప్రసాద్, పీల రవి,పెంటకోట వెంకట గణేష్ అప్పారావు,సింగంపల్లి మాధవి,పొట్నూరు మీనాక్షి,ఆర్ అరుణ,గందా సత్య,యశోద,బొడ్డేటి బిందు,బూబమ్మ,

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సేనాపతి.



**పెందుర్తి (మనసులో మాట) అక్టోబర్ 7:** జీవీఎంసీ 97 వార్డు చిన్నముసిడివాడ, హుడా కాలనీలో ఉన్నటువంటి, రైల్వే విహార్ కాలనీలో 20 లక్షలు జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లకు స్థానిక కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు సేనాపతి వసంత శంకర్ రావు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెన్నకోట రాము, వార్డు సెక్రటరీ కిషోర్, గోవిందరావు, ధర్మారావు, కృష్ణారావు, విశ్వనాధ రావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.



## ఏఈవో వద్ద అధికం.. అర్చకుల వద్ద మాయం

**ఆలయంలో ఆభరణాలు తనిఖీ చేస్తున్న కమిటీ సభ్యులు**

సింహాచలం, **(మనసులో మాట) అక్టోబర్ 7:** సింహాద్రి అప్పన్న స్వామి సన్నిధిలో వెండి, బంగారు ఆభరణాల లెక్కల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు గత కొన్నాళ్లుగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ప్రభాకరాచారి అనే వ్యక్తి అప్పన్న ఆలయంలో ఆభరణాలు మాయమయ్యాయని, వాటి లెక్కలు తేల్చాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్‌తో పాటు విశాఖ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఆభరణాల తనిఖీ కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ ఆర్‌జేసీ అయిదుగురు సభ్యుల కమిటీని నియ మించారు. ఆ కమిటీ ఈ ఏడాది ఆగస్టు 10 నుంచి పలుమార్లు తనిఖీలు చేసి ఆర్‌జేసీకి నివేదిక అందజేసింది. అనంతరం గత నెల 14, 15 తేదీల్లో అప్పన్న ఆలయ డిప్యూటీ ఈవో సింగం రాధ ఆధ్వర్యంలో అంతర్గత ఆభరణాల తనిఖీలు, రిజిస్టర్ తయారీ ప్రక్రియ చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీ అవకతవకలు జరగడం ఆమె గుర్తించారు. ఆ మేరకు ప్రస్తుతం కనకమహాలక్ష్మీ దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అప్పన్న ఆలయ పూర్వ ఏఈవో ఎన్.ఆనంద్‌కుమార్, ఆలయ ప్రధానార్చక-1, 2లకు డిప్యూటీ ఈవో నోటీసులు జారీ చేయడం దేవస్థానంలో చర్చనీయాంశమైంది.

ఏఈవో వద్ద అదనంగా 19 కిలోల వెండి

అప్పన్న ఆలయంలో ఏఈవోగా విధులు నిర్వహించిన ఎన్.ఆనంద్‌కుమార్ ఇక్కడి నుంచి బదిలీ అయ్యాక డిప్యూటీ ఈవో సింగం రాధకు ఆలయ ఆధీనంలో ఉన్న ఆభరణాలను అప్పగించారు. ఆ సమయంలో ఆలయ ఇన్వెంటరీ రిజిస్టర్‌లో ఉన్న వెండి, బంగారు ఆభరణాలు కాకుండా 47 వస్తువులకు సంబంధించి సుమారు 19.247 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులను ఆయన డిప్యూటీ ఈవోకు అప్పగించారు. వాటికి సంబంధించి వివరాలు ఇన్వెంటరీ రిజిస్టర్‌లో లేకపోవడంతో వాటికి సంబంధించిన లెక్కలు తెలియజేయాలని ఆమె ఆనంద్‌కుమార్‌కు నోటీసు జారీ చేశారు. రిజిస్టర్‌లో లేకుండా అదనంగా ఆయన వద్ద ఇంత మొత్తంలో వెండి ఎందుకు ఉందో తెలియజేయాలని కోరారు.

అర్చకుల వద్ద వెండి, బంగారం మాయం..

అప్పన్న స్వామి ఆలయంలో దేవతామూర్తులకు నిత్య కైంకర్యం వస్తువులు ఆలయ ప్రధానార్చకుల ఆధీనంలో ఉంటాయి. గత నెల 14, 15 తేదీల్లో డిప్యూటీ ఈవో రాధ నిర్వహించిన తనిఖీల్లో భారీ వ్యత్యాసాలను డిప్యూటీ ఈవో గుర్తించారు.

## విశాఖలో భారత్ - ఆసీస్ వన్డే.. టికెట్ ధర రూ.150



విశాఖ,**(మనసులో మాట) అక్టోబర్ 7:** మహిళల క్రికెట్ ప్రపంచకప్ పోటీలతో నగరంలో కోలాహలం నెలకొంది. ఈ నెల 9 నుంచి ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మొత్తం అయిదు మ్యాచ్‌లు జరగనున్నాయి. 9న భారత్- దక్షిణాఫ్రికా, 12న భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లు జరగనున్నాయి. 13న దక్షిణాఫ్రికా - బంగ్లాదేశ్, 16న ఆస్ట్రేలియా -బంగ్లాదేశ్, 26న ఇంగ్లాండ్-న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. 12న జరిగే భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌ను వీక్షించేందుకు ఏసీఏ చక్కటి అవకాశం ప్రేక్షకులకు కల్పించింది. టికెట్ ధర రూ. 150లుగా నిర్ణయించింది. మిగిలిని అన్నిమ్యాచ్‌లకు రూ.100లకే టికెట్ కొని మ్యాచ్‌ను తిలకించే వెసులుబాటు కల్పించిందిటోర్నీలో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడిన భారత్ జట్టు రెండింటిలోను శ్రీలంక, పాకిస్థాన్‌పై గెలుపొంది మంచి ఊపుమీద ఉంది. అభిమాన క్రికెటర్లను చూసేందుకు పెద్ద ఎత్తున స్టేడియంకు వచ్చేందుకు ప్రేక్షకులు సిద్ధమవుతున్నారు. టికెట్ ధరలు కూడా స్వల్పంగానే ఉండటంతో అత్యధిక మంది వీక్షణకు రావొచ్చని అంచనా వేస్తున్నారు. సాధన చేస్తున్న భారత మహిళా జట్టు సభ్యులుసర్వాంగ సుందరంగా స్టేడియం ప్రపంచకప్ మ్యాచ్‌లు కావడంతో స్టేడియాన్ని ఏసీఏ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. పిచ్ పనులు ఊపందుకున్నాయి. గ్యాలరీల్లో సీట్లపై టికెట్ల నెంబర్ల స్టిక్కర్లు అతికిస్తున్నారు. పచ్చని తివాచీలా మైదానం గడ్డితో అటు క్రీడాకారిణులను, ఇటు ప్రేక్షకులను కనువిందు చేసేందుకు సిద్ధమైంది. గ్యాలరీలను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. వాహనాల పార్కింగ్‌కు అనువుగా ఉన్న స్థలాలవైపు సూచికలు ఏర్పాటు చేస్తున్నారు. గేట్ల నెంబర్లు, స్టేడియం ముందు బారికేడ్లు ఏర్పాటు చేశారు. స్టేడియం లోపల హాల్‌లో క్రికెటర్ల చిత్రాలు రంగురంగుల విద్యుద్దీపాలతో మెరిసిపోతున్నాయి.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

బుధవారం 8 అక్టోబర్ 2025



# సమర్ధవంతమైన కమిటీలను వేశాం

**అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి**
**సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**వేడుకగా శ్రీ శ్యామలాంబ దేవస్థానం నూతన కమిటీ**
**ప్రమాణ స్వీకారం.. అభినందన కార్యక్రమం**



రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:నగరంలోని వివిధ దేవాలయాలకు ధార్మిక సంస్థలకు సమర్ధవంతమైన కమిటీలను వేశామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని శ్రీ శ్యామలాంబ దేవత దేవస్థానానికి కడియాల వీరభద్రరావు చైర్మన్ గా నూతనంగా నియమింపబడిన పాలకవర్గం ప్రమాణ స్వీకారం... అభినందన సత్కారం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. రౌతు తాతాలు కల్యాణ మండపంలో టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో కూటమి సభ్యులను కలుపుకుని ఎండోమెంట్ కమిటీలను సమర్ధవంతమైన సభ్యులతో వేయడం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడి కష్టాలను అధిగమించిన వారిని గుర్తించి అవకాశం ఇస్తున్నట్టు వివరించారు. కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ అధినాయకత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తోందన్నారు. త్వరలో జరగనున్న రాజమండ్రి కార్పొరేషన్ లో మళ్ళీ విజయదుందుభి మోగించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి పేద, మధ్య తరగతి ప్రజలకు అధిక స్థాయిలో మేలు జరుగుతుందన్నారు. గత వైసీపీ మాదిరిగా కాకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు వెయ్యి రూపాయలు పెంచి ప్రతి నెల అందిస్తున్నట్టు తెలిపారు. శ్యామలాంబ అమ్మవారి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన కమిటీకి అమ్మవారికి సేవ చేసుకునే భాగ్యం దక్కిందని, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడు పూడి సత్తిబాబు, జనసేన పార్టీ నగర ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తాలేక..పత్తాలేని భరత్

- పేపరు మిల్లు వేతన ఒప్పందం కూటమి ప్రభుత్వ విజయం
- ఆరు సంవత్సరాల కార్మికుల నిరీక్షణ ఫలించింది
- వైస్సార్ కాంగ్రెస్ కి అగ్రిమెంట్ కంటే ప్యాకేజీ మీదే దృష్టి
- వ్యక్తిగత ప్రయోజనం కోసం కార్మికులను ఇబ్బందుల్లో నెట్టారు
- ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీని కార్మికులు విశ్వసించారు
- కార్మికులకు అన్యాయం చేసిన వారిపై కేసులు కట్టించాం
- కానీ ఇప్పుడు రాజమహేంద్రవరం బాగుందని తెలుసుకో..
- నీ అసమర్ధత వలన అగ్రిమెంట్ చేయలేదని ఒప్పుకోవాలి
- నీవు సూట్ కేసులు గురించి ఆలోచించావు ..
- నేను కార్మికుల బాగుండాలని చూశా..
- కార్మికులకు ఏమిచేయాలో తెలుసుకు కాబట్టే నిన్ను ఇంట్లో కూర్చోబెట్టారు
- విమర్శకు సమాధానం కంటే, పనిచేసి చూపించి,
- విమర్శకుల నోరు మూయించాం
- కార్మికులకు న్యాయం చేయడానికి చాలా మదన పడ్డా .. మొత్తానికి సాధించాం
- కార్మికులకు అన్నివేళలా మా కుటుంబం అండగా ఉంటాంసిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7: గడిచిన ఆరు సంవత్సరాలుగా పేపరు మిల్లు కార్మికుల నిరీక్షణకు మంచి అగ్రిమెంట్ లభించి, వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని గర్వంగా చెబుతున్నామన్నారు. పేపర్ మిల్లు కార్మికులకు నూతన వేతన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పేపర్ మిల్లు యూనియన్ నాయకులు, కార్మికులు మంగళవారం ఉదయం స్థానిక తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని కల్సి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ గత వైసీపీ



ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కంటే వారి స్వలాభమే చూసుకున్నారని, ప్యాకేజీ పై ఉన్న శ్రద్ధ కార్మికుల వేతన ఒప్పందంపై చూపించలేదని వ్యాఖ్యానించారు. తరచూ కార్మికులు తమకు జరుగుతున్న అన్యాయంపై వివరించినపుడు తెలుగుదేశం పార్టీని, టీఎన్టీయూసీని నమ్మాలని, తప్పకుండా తాము అధికారంలోకి వచ్చాక మంచి అగ్రిమెంట్ చేసి, న్యాయం చేస్తామని చెప్పామని ఎమ్మెల్యే వాసు గుర్తుచేశారు. తమపై విశ్వాసం ఉంచి తమను గెలిపించి, వైసీపీ వాళ్ళను ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని, పరంపరంలో నష్టపోయినవారికి న్యాయం చేశామని, కార్మికులకు అన్యాయం చేసిన వారిపై కేసులు కట్టించామని అన్నారు. ఇంత చేస్తున్నా సరే, ఎప్పుడూ గొప్పలు చెప్పుకోలేదని, వైసీపీ విమర్శలకు జవాబు ఇవ్వకుండా, పనిచేసి చూపించి నోరు మూయించామని ఎమ్మెల్యే వాసు అన్నారు. పర్మినెంట్ కార్మికుల మొదలుకుని కాంట్రాక్టు కార్మికుల వరకు అందరికీ న్యాయం జరిగే విధంగా మంచి అగ్రిమెంట్ చేయించగలిగామని ఎమ్మెల్యే వాసు అన్నారు. తాము చేసిన ప్రయత్నానికి ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, అధికారులు, కూటమి నాయకులు, కార్మికులు అందరూ సహకరించారని అలాగే మేనేజిమెంట్ దిగిరాకపోయేసరికి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినప్పుడు అధికారులతో కమిటీ వేసి సమస్య పరిష్కారం అయ్యేలా చేశామని ఆయన వివరించారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ 15 నెలల కాలంలో పేపరు మిల్లు గేటు దగ్గర ఆందోళనలు జరుగుతుంటే, మాజీ ఎంపీ భరత్ అక్కడకు ఎందుకు రాలేదని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. 'నీవు సూట్ కేసులు గురించి ఆలోచించావు .. నేను కార్మికుల బాగుండాలని చూశా. కార్మికులకు ఏమిచేయాలో తెలుసుకు కాబట్టే నిన్ను ఇంట్లో కూర్చోబెట్టారు. కూటమిని గెలిపించారు... నీ అసమర్ధత వలన అగ్రిమెంట్ చేయలేదని ఒప్పుకోవాలి' అని భరత్ నుద్దేశించి ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు. ఆఖరికి అగ్రిమెంట్ అవుతుంటే, వైసీపీ వాళ్ళు మోకాలడ్డారని ఆయన విమర్శించారు. నేను లేని రాజమహేంద్రవరం ఏమైపోతుందోనని భరత్ ఊహించుకున్నప్పటికీ ఇప్పుడు రాజమహేంద్రవరం చాలా బాగుందని ఆయన చురకలంటించారు. మిల్లులో 4000 మంది కార్మికులుంటే అందులో తన ఓటర్లు ఎంతమంది ఉంటారన్నది భేరీజు వేసుకుకోండా అందరికీ న్యాయం చేయాలని చూశానని ఎమ్మెల్య్ వాసు అన్నారు. అగ్రిమెంట్ ఆలస్యం కారణంగా



కార్మికులు కడుపుమంటతో కేకలు వేస్తుంటే, నిస్సహాయతకు మదన పడ్డానన్నారు. మొత్తానికి బాగా నలిగిపోయినప్పటికీ కార్మికులందరికీ న్యాయం చేయగలిగామన్నారు. కోట్లు దోచుకున్నవాళ్ళు వాళ్లకి ఇచ్చాం, వీళ్లకు ఇచ్చాం అంటూ నిస్సిగ్గుగా తప్పు ఒప్పుకోకుండా తిరుగుతున్నారని, అయితే అన్ని రోజులు ఒకలా ఉండవని ఆయన అన్నారు. యాజమాన్యం మొండి వైఖరితో ఉన్నప్పటికీ కార్మికులే తమకు ముఖ్యమని వ్యవహరించామని, అదే విధంగా పరిశ్రమలు ఉండాలని ఆలోచన చేశామని, ఎక్కడా ప్యాకేజీ కోసం చూడలేదని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. కార్మికులకు అన్నివేళలా మా కుటుంబం అండగా ఉంటుందని పునరుద్ఘాటించారుఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెల్పిన కార్మిక నాయకులు...కార్మిక నాయకులు మాట్లాడుతూ 5సంవత్సరాలకు పైగా ఎన్నికలు, అగ్రిమెంట్ లేకపోవడంతో కూటమి ప్రభుత్వ దృష్టికి తెచ్చామని ఎమ్మెల్యే వాసు ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్ తదితరులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. విజయవాడలో జరిగిన అగ్రిమెంట్ లో కార్మికులకు 5800 జీతం, కాంట్రాక్ట్ కార్మికులకు 2,200 రూపాయలు జీతం పెంచారని తెలిపారు. ఎన్నాళ్ళనుంచో చూస్తున్న అగ్రిమెంట్ చేసి 4000 కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపినందుకు కూటమి ప్రభుత్వానికి కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్లుగా కార్మికులు చాలా బాధలు పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చి న్యాయం చేసిందని, ముఖ్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నాయకత్వంలో ముందుండి నడిపించడం వలన మంచి అగ్రిమెంట్ చేసుకోగలిగామని అన్నారు. ఏలూరులో కాపీ ఇచ్చారని, 11యూనియన్లు సంతకాలు పెట్టాయని తెలిపారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, దుత్తరపు గంగాధర్, అధిక సంఖ్యలో పేపర్ మిల్లు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

బాపట్ల(మనసులోమాట)అక్టోబర్7: ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరువయ్యే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. అన్నివిభాగాల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారుల పనితీరులో మార్పురాకపోతే పేదలు నిరుపేదలుగానే మిగిలిపోతారని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలకు అధికారులు, ఉద్యోగులు పట్ల నమ్మకం కలిగిన రోజే వారు మనకు గౌరవం ఇస్తారని తెలిపారు.



కలెక్టరేట్లో వివిద విభాగాల అధికారులు, ఉద్యోగులతో సంక్షేమ పథకాల అమలుపై నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు

# ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి



రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7: సంస్కృత భాషలో ఆదికవి పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత వాల్మీకి జయంతిని స్థానిక కోట గుమ్మం వద్ద గల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అధికారిక కార్యక్రమంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వీ వెంకట్రారాజు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వెంకట్రాజు మాట్లాడుతూ.. ఒక బోయవాడు మహర్షిగా మారిన వైనం మానవాళికి స్ఫూర్తిదాయకమన్నారు. అడవిలో కిరాతకుడిగా తిరుగుతున్న వ్యక్తి నారద ముని బోధనతో తపస్సు చేసి గొప్ప రుషిగా మారి పవిత్ర రామాయణ ఇతిహాసాన్ని రచించిన మహర్షి వాల్మీకి అన్నారు. శ్లోకం అనే ప్రక్రియను తొలుత కనుగొన్నది వాల్మీకి మహర్షి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డీఐ బిదిలీప్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఐటీ వింగ్ సత్తిబాబు, కార్యాలయ సిబ్బంది రాధాకుమారి, సురేఖ, శైలజ, సుందరి, కామేశ్వరి, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక గోడ పత్రిక ఆవిష్కరణ

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7: జన విజ్ఞాన వేదిక (జేవీవీ) చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పోస్టర్ ను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు ఆవిష్కరించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడం అవసరమని, సైన్స్ సంబరాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా అధ్యక్షుడు కే భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ రవిబాబు మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పాఠశాల స్థాయి పరీక్ష ఈ నెల 18న మండల, పట్టణ స్థాయి పరీక్ష, నవంబరు 1న జిల్లా స్థాయి పరీక్ష, నవంబరు 23న, రాష్ట్ర స్థాయి పరీక్ష డిసెంబరు 12, 13, 14 తేదీలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనడానికి 8, 9, 10 తరగతుల విద్యార్థులు అర్హులని, పరీక్షను తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లోనూ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థి ఏ భాషలోనైనా పరీక్ష రాయవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల



యాజమాన్యాలు తమ విద్యార్థులు సైన్స్ సంబరాల్లో పాల్గొనేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం మల్లికార్జునరావు, కోశాధికారి జీ తాతారావు, తోరాటి వసంతరావు, చెక్క తాతారావు, చిలుకూరి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి ప్రసాద్, చొరగుడి నిశ్చల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాత్మతే మనిషి ఆత్మ అనే ధర్మాన్ని చూపించిన వాల్మీకి మహర్షి

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:వాల్మీకి జయంతి సందర్భంగా రాజమండ్రి గాయత్రి పీఠంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు నిర్వహించారు. తామర పత్రాలపై వాల్మీకి రామాయణం వ్రాస్తున్న చక్ర పీఠాన్ని బీజేపీ నాయకులు అభినందించారు. చక్ర పీఠం ధర్మకర్త సవితాల చక్ర భాస్కర్ మాట్లాడుతూ ఒక గాయత్రి మంత్రలో 24 అక్షరాలతో 24 వేల శ్లోకాలతో రామాయణం రచించిన మహర్షి వాల్మీకి సాధన చాలా గొప్పదన్నారు. ఆ దైవ సంకల్పం, ధర్మ సాధన ద్వారా మాత్రమే వస్తుందన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీశ్రీనివాస్ మాట్లాడుతూ దైవ సాధన ద్వారా సామాన్యుడు అద్భుతాలు చేయవచ్చని వాల్మీకి రామాయణ రచన ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ధర్మం, విజ్ఞానం, ఏకాత్మత, సద్భావన.. దైవ సాధనతో సాధించిన వాల్మీకి మహర్షి జీవితాన్ని అందరూ అధ్యయనం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్, జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరాం, మరుకుర్తి కుమార్ యాదవ్, పిల్లాడి రుద్రయ్య, ఎన్వీబీఎన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుండీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి



రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:విద్యార్థులు పాఠశాల స్థాయి నుండీ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని.. తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని సమగ్ర శిక్షా జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (జీసీడీఓ) ఎస్తేర్ రాణి అన్నారు. స్థానిక చున్నీలాల్ జాజూ ఉన్నత పాఠశాలలోప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మానసిక ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల ఆహారం, రోజుకు ఎనిమిది గంటల నిద్ర అవసరమని చెప్పారు. సామాజిక మాధ్యమాల బారిన పడి తమ ఉజ్వల భవిష్యత్తుని పాడుచేసుకుంటున్నారని, చదువుకునే వయసులో చదువే ముఖ్యం, భవితే లక్ష్యంగా ఎదగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీతామహాలక్ష్మి, హెల్త్ కౌన్సిలర్ కే విజయ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:స్థానిక జీ అండ్ టీ రోడ్డులోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిని మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై కలెక్టర్ ఆరా తీశారు. పలు వార్డులు, పరికరాలు, రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, పరీక్షల నిర్వహణ, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై సవివరంగా చర్చించి, ఎటువంటి రాజీ లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. రోగులు వైద్య పరీక్షల కోసం బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలు ఆసుపత్రి లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని, రోజువారీ పరిశీలనతో పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పనపై తగిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. అనంతరం జీజీ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో జీజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ సౌభాగ్యలక్ష్మి, జీజీహెచ్ స్పెషల్ ఆఫీసర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కంచికచర్లపంచాయతీకి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు

ఎన్టీఆర్ జిల్లా (మనసులో మాట), అక్టోబరు 7:కంచికచర్ల మనసులో మాట ప్రతి నిధి కంచికచర్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి వేల్పుల సునీత శ్రీనివాసరావుకి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా ప్రశంసా పత్రం అందించారు.. అలాగే కంచికచర్ల గ్రామపంచాయతీలో శానిటరీ మేస్త్రి గా పనిచేస్తున్న బెజ్జం భూషణం కి జిల్లాస్థాయి స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలొ భాగంగా (స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్) ఉత్తమ పనితీరు కనబరిచిన సందర్భంగా ప్రశంసా పత్రం,అవార్డు అందించారు .. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం ఉన్నారుఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మిషా చేతుల మీదుగా ప్రశంస పత్రం అవార్డులు అందుకున్నారు



## ధవళేశ్వరంలో ఘనంగా
# వాల్మీకి మహర్షి జయంతి

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..**



ధవళేశ్వరం (మనసులో మాట), అక్టోబరు 7:ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల (జీజేసీ)లో మంగళవారం ఉదయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏ వెంకట రమణ అధ్యక్షతన వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఒకప్పుడు రత్నాకరుడనే బోయవాడని, నారద మహర్షి ద్వారా రామ మంత్రం ఉపదేశం పొంది రామ నామం జపిస్తూ తపస్సు చేశాడని, ఆ తరువాత సంస్కృతంలో రామాయణం రాసిన గొప్ప కవిగా పేరుపొందాడని తెలిపారు. వాల్మీకి రాసిన రామాయణం జ్ఞానం, మార్గం, కుటుంబ నైతిక విలువలు తెలుపుతుందని అన్నారు. వాల్మీకి జీవిత విశేషాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్కె అలిమ్ ఉద్దీన్, వీఎస్ శేఖర్ బాబు, కే పెద్దబ్బులు, యు శివ కుమారి, సీహెచ్ శాంతి సుధ, కే వెంకట రావు, డీ భాస్కర రావు, ఎన్ కళ్యాణి దేవి, కే గంగాధర్, వై రాజేష్ బాబు, బీ యేసు రత్నం, సూర్య, పీ భాస్కర రావు, టీ రమేష్ బాబు తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రామాయణాన్ని మహా కావ్యంగా లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి

**-వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం**
**-కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి**

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:రామాయణాన్ని మహా కావ్యంగా లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి జీవితం నేటి ఆధునిక సమాజానికి ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కేఆర్ఆర్సీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భాస్కర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర రెడ్డి మాట్లాడుతూ "వాల్మీకి మహాకవి అంటే ప్రపంచ వ్యాప్తంగా అందరికీ తెలిసిన పేరు. వాల్మీకి మొదట బోయ



వాడైనా, జ్ఞానం ద్వారా రామాయణాన్ని రచించి వాల్మీకి మహర్షిగా పేరుగాంచి పూజింపబడుతున్నారు. జ్ఞానం ఉంటే మనిషి సాధించలేని దేమీ లేదు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మన రాష్ట్ర పండుగగా జరుపు కుంటున్నాం" అన్నారు. ఈ సందర్భంగా సీపీఓ ఎల్ అప్పలకొండ మాట్లాడుతూ "రామాయణం రచన ద్వారా సీతారాముల సద్గుణాలు, కుటుంబ విలువలు, పాలనా సూత్రాలు, సమాజ శ్రేయస్సు వంటి ఎన్నో జీవన సూత్రాలను వాల్మీకి మహర్షి అందించారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలి" అన్నారు.బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీ శశాంక మాట్లాడుతూ "రామాయణం సామాజిక నీతిని బోధించే గ్రంథం. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన కావ్యాన్ని అందించారు. కృషి ఉంటే మనిషులు రుషులవుతారని వాల్మీకి జీవితం నిరూపిస్తోందని అన్నారు. ఆయన జీవితాన్ని మనం స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. తొలుత సీపీఓ ఎల్ అప్పల కొండ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీ శశాంక, ట్రైబల్ ఆఫీసర్ కేవన్ జ్యోతి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాల సుబ్బారావు తదితరులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ నుంచి సూపరింటెండెంట్ లు, బీసీ సంక్షేమ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో యూరియా, నీటి కొరతా లేకుండా చూడండి

**అధికారులను కోరిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం**



కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 7:ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు యూరియా, నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం అధికారులను కోరింది. మంగళవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం కాకినాడ లోని జీఎంసీ బాలయోగి జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, అనంత సత్య ఉదయ భాస్కర్, పేరా బత్తుల రాజశేఖరం, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, రంపచోడవరం ఐటీడీఏ పీవో బీ స్మరన్ రాజ్, తూర్పు గోదావరి జిల్లా డీఆర్వో టీ సీతారామమూర్తి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఆర్వో కే మాధవి, జగ్గంపేట, అనపర్తి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణ రావు, జడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత సోమవారం అనారోగ్యంతో మరణించిన కాకినాడ ఎంపీడీఓ బీ కృష్ణ గోపాల్ అకాల మృతికి సంతాపంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. అనంతరం జడ్పీ చైర్మన్ అజెండా చర్చను ప్రారంభిస్తుండగా, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య, నిరుపేదలకు వైద్య సహాయం దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని వైఎస్ఆర్సీపీ జడ్పీటీసీ సభ్యులు డిమాండు చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండళ్లలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జడ్పీ సమావేశంలో చర్చ అవసరం లేదని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అందుకు వ్యతిరేకించగా, వైసీసీ ప్రజాప్రతినిధులు నిరసన ప్రకటిస్తూ సభ నుండి వాకవుట్ చేశారు. జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు వారికి నచ్చజెప్పి సభకు తిరిగి ఆహ్వానించి వైద్య కళాశాలల అంశంపై చర్చకు అనుమతించారు. పీపీపీ విధానం పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేట్ సంస్థల పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు సీట్లు, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు కావని వైసీపీ ప్రజాప్రతినిధులు వ్యతిరేకత వ్యక్తం చేయగా, నిధుల కొరతను అధిగమించి మెరుగైన వైద్య విద్య, వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందు పిపిపి విధానం అవసరమని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు సమర్థించారు. ఈ దశలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అప్పగింతను రద్దు చేయాలని జడ్పీ చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల సమర్ధనతో ఆమోదం పొందింది. అనంతరం జరిగిన అంజెండా అంశాల చర్చలో వ్యవసాయం, ఇరిగేషన్, గిరిజన సంక్షేమం, వైద్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సభ్యులు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చించింది. తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రైతులు ఖరీఫ్ పంటలకు ఎదుర్కొంటున్న యూరియా కొరత పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ, గడచిన మూడేళ్లలో జరిగిన యూరియా సరఫరా, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కొరతకు కారణాలపై అధికారులను వివరణ కోరారు. కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్ పరిస్థితిని సభ్యులకు వివరిస్తూ, 2023తో పోలిస్తే 2025 ఖరీఫ్ లో 3వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా పంపిణీ చేయడం జరిగిందని, అయితే పానిక్ పర్చేజెస్ కారణంగా కొరత ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం యూరియా బఫర్ స్టాక్ ఉందని, రైతుల అవసరాలకు ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. యూరియా వినియోగం తగ్గించడం, ఖర్చు తగ్గించే నానో యూరియా వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని సభ్యులు సూచించారు. అలాగే ఎరువుల బ్లాక్ మార్కెంగ్ కు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాధారం పై పంటలు సాగు చేసే ఏజెన్సీ ప్రాంత రైతులకు సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏజెన్సీ మండలాల ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. నాణ్యత లేని విత్తనాల కారణంగా పిఠాపురం నియోజక వర్గంలో పత్తి సాగు చేసిన రైతులు నష్టపోతున్న విషయాన్ని సభ్యులు ప్రస్తావించగా లామ్, డాట్ సెంటర్ల శాస్త్రవేత్తల బృందం ఈ అంశంపై పరిశీలన చేసిందని, బృందం నివేదిక అధారంగా రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సభ్యులకు తెలిపారు. ఇరిగేషన్ అంశం చర్చలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఖరీఫ్ లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంటల సాగు చేపట్టగా, ఇప్పటి వరకూ 60 టీయంసీలు నీరు సరఫరా చేయడం జరిగిందని, ప్రస్తుతం గోదావరిలో చేరిన సర్ ప్లస్ నీటిని 1300 క్యూసెక్కుల స్థాయిలో సరఫరా చేస్తున్నామని, సీలేరు జలాలను కూడా అగ్మెంట్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సాగు నీటి వ్యవస్థల పటిష్టీకరణ, బ్యారేజి రిపేర్లు, పంపిణీ కాల్వల నిర్వహణకు వివిధ నిధులతో చేపట్టిన





పనులను సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆలమూరు మండలంలోని లంక భూముల్లోని మట్టిని ఇటుక బట్టీల కోసం లోతుగా త్రవ్వేస్తున్నారని, దీని వల్ల దొండ, ఇతర కూరగాయల పంటల సాగు కనుమరుగవుతోందని, దీనిని నియంత్రించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అధికారులను కోరారు. గోకవరం, కోరుకొండ, రాజానగరం మండలాలు ఎక్కడో దూరంగా ఉన్న అమలాపురం ఇరిగేషన్ డివిజన్ పరిధిలో ఉండటం వల్ల అధికారుల పర్యవేక్షణకు, రైతుల సమస్యల పరిష్కారానికి తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున, ఈ మండలాలను హెడ్ వర్క్స్ డివిజన్ పరిధిలోకి మార్చాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రతిపాదనకు సభ ఆమోదం తెలిపి, ఈ మేరకు ఈఎన్సీ ని కోరేందుకు నిర్ణయించింది. గిరిజన సంక్షేమం అంశంపై చర్చలో గిరిజనలు సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలల కొకసారి ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసీలు కోరగా, అందుకు ఐటీడీఏ పీఓ స్మరన్ రాజ్ అంగీకరించారు. అలాగే ఏజెన్సీ మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో తమకు ప్రోటోకాల్ పాటించడం లేదని జడ్పీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయగా, ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక సంస్థల సభ్యులకు ప్రోటోకాల్ మర్యాదలను అధికారులు తప్పని సరిగా పాటించాలని జడ్పీ చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో అనారోగ్యం, ప్రమాదాల కారణంగా జరుగుతున్న పిల్లల మరణాల పట్ల తల్లిదండ్రులు ఆందోళనగా ఉన్నారని, హాస్టళ్లలో పిల్లల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లు, పాఠశాలలను జడ్పీటీసీలు తనిఖీ చేసేందుకు అనుమతించాలని సభ్యులు ఐటీడీఏ పీఓ ను కోరారు. వైద్య ఆరోగ్య సమీక్షలో ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి చెందిన సంఘటనకు దారితీసిన పరిస్థితులు, నిర్లక్ష్యంగా వ్యవహించిన వారిపైన చర్యలు చేపట్టాలని తొండంగి జడ్పిటిసి కోరగా, ఈ అంశంపై కాకినాడ జిజిహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఐనవిల్లి మండలంలో 2 బ్రాందీ షాపులు అనుమతించగా, పుట్టగొడుగుల్లా విస్తరించి, అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్న 102 బెల్ట్ షాపులను నియంత్రించి విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని జడ్పిటిసి కోరారు. తదుపరి సభను ముగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చకు సహకరించిన సభ్యులకు, అధికారులకు జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు ధన్యవాదాలు తెలిపి సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

## ఓఎన్జీసీ పైప్ లైన్ పేలుడు ఘటన

# అనంతర పరిణామాలపై సమీక్ష

**దర్యాలు తిప్ప వద్ద ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లైన్ పేలుడు ఘటనపై అధ్యయన బృందం**
**జిల్లా కలెక్టర్ కు ప్రాథమిక నివేదిక అందజేసిన శాస్త్రీయ బృందం**




కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 7:గత ఆగస్టు 22వ తేదీన దర్యాలు తిప్ప వద్ద ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లైన్ పెలుటవలన ఏర్పడిన నష్టాన్ని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసేందుకు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వైజాగ్ వారికి డాక్టర్ జో నేతృత్వంలో అధ్యయ బృందాన్ని నియమించారు. ఈ శాస్త్రీయ బృందం వారి యొక్క ప్రాథమిక రిపోర్ట్ ను మంగళవారం కాకినాడ కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, యానాం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, మత్స్యశాఖ అధికారులు ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఇందులో భాగంగా మత్స్య సంపదకు ఎంత వరకు నష్టం జరిగినది.. మత్స్యకారుల జీవన భృతికి ఏ విధంగా ఆటంకం ఏర్పడింది అనే విషయాలు ప్రధానంగా చర్చించారు. పేలుడు సంభవించిన ప్రదేశానికి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలు ఎక్కువ నష్టం సంభవించిన కోర్ గ్రామాలు గాను, అలాగే చుట్టుపక్కల గ్రామాలను పెరిఫ్రి గ్రామాలుగాను నిర్ధారించి జరిగిన నష్టాన్ని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించాలని కోరారు. సముద్రము, నది, నది ముఖద్వారాల వద్ద బోట్ల తిరుగుటకు ఆటంకంగా ఏర్పడుతున్న ఇసుక మేటలను తొలగించుటకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ద్వారా ముందుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. తుది రిపోర్టు వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డాక్టర్ ఎస్ అంజలి, జిల్లా మత్స్యశాఖ అధికారి వీ కృష్ణారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నాట్య పండితుడు

# డాక్టర్ సప్పా శిష్యుల ప్రతిభ

**యూనివర్సిటీ సర్టిఫికెట్ కోర్సులో ఉత్తీర్ణులైన ఆరుగురు శిష్యులు**



రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు7: విఖ్యాత నాట్య పండితుడు, నర్తన యోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ వద్ద ఆంధ్ర నాట్యంలో ఆలయ నృత్యం, పేరిణి శివతాండవంలో శిక్షణ పొందిన శిష్యులు శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రతిభ చూపించారు. డాక్టర్ సప్పా శిష్యులు పీ భానుదుర్గ, సప్పా దుర్గా జాహ్నవి, వీ రిషి హాసిని, ఎస్ భువన, డీ నవ్యశ్రీ, పీ భానుప్రసాద్ సర్టిఫికెట్ కోర్సులు రాసి ఉత్తీర్ణలయ్యారు. పరీక్ష రాసిన ఆరుగురు ఉత్తీర్ణులై విజయం సాధించడం అరుదైన విషయమని నటరాజ నృత్య నికేతన్ విద్యార్థుల తలిదండ్రులు, ప్రముఖులు సప్పా శిష్యులను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి సభ్యుడు జీవీ రమణ ఉత్తీర్ణులైన చిన్నారులను అభినందించారు. నాట్యంలో ప్రతిభ చూపిస్తున్న తన శిష్యులు విశ్వ విద్యాలయం పరీక్షల్లో కూడా విజేతలుగా నిలవడం పట్ల నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా

**"రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ 2025"**

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (కె.జి.డి-6 కాకినాడ) తమ సామాజిక కార్యక్రమాలలో భాగంగా గత 13 సంవత్సరాలుగా "రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలు" నిర్వహిస్తూ వస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థినీ విద్యార్థుల కోసం ఈ పోటీలు జరుగుతాయి. ఈ సంవత్సరం 14వ రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలు డిసెంబరు 2వ తేదీ, మంగళవారం, మధ్యాహ్నం 2 గంటల నుండి రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో ప్రారంభమవు తాయని డీఈఓ కే వాసుదేవరావు తెలిపారు. ప్రతి పాఠశాల నుండి రెండు జట్లు (ప్రతి జట్టులో ఇద్దరు విద్యార్థులు) పాల్గొనవచ్చునని తెలిపారు. నమోదు కోసం నవంబరు 30 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం.. 08843577222, 63022 23156 (సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు). మరిన్ని వివరాలకు: పీ సుబ్రహ్మణ్యం 99599 88835 ను సంప్రదించాలని కోరారు.ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు మంగళవారం జిల్లా పాఠశాల విద్యా శాఖ కార్యాలయంలో క్విజ్ పోటీల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధి పీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు, ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ పోటీలు రిలయన్స్ ప్రతినిధులు నిర్వహిస్తున్నట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసు దేవరావు తెలిపారు. తెలిపారు.



క్విజ్ షెడ్యూల్: డిసెంబరు 2న రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు, డిసెంబరు 3న అమలాపురం అంబేద్కర్ భవన్ లో మధ్యాహ్నం 12 గంటలకు, 4న కాకినాడ అంబేద్కర్ భవన్ లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వేర్వేరుగా క్విజ్‌లు నిర్వహిస్తామని రిలయన్స్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రభుత్వ పాఠశాల బృందాలకు ప్రయాణ ఖర్చులు తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు.

# కాకినాడ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి

**కాకినాడ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి**



కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 7: కాకినాడ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో బీచ్ పార్క్, బీచ్ ఫ్రంట్ పనులు పూర్తి చేయడం జరిగిందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు ( నానాజీ), కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తదితర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై కవుడా బీచ్ పార్క్, బీచ్ ఫ్రంట్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో రూ. 4.58 కోట్లతో ఏర్పాటు చేసిన కావుడా బీచ్ పార్క్, బీచ్ ఫ్రంట్ అభివృద్ధి పనులకు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. భారత రక్షణ రంగంలో నౌకాదళంలో సుదీర్ఘంగా 30 సంవత్సరాల పాటు సేవలు అందించిన ఎయిర్ క్రాఫ్ట్ ను కాకినాడ బీచ్ పార్క్ లో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. అత్యంత బరువు, వేగంగా ప్రయాణించే ఈ ఎయిర్ క్రాఫ్ట్ భారత రక్షణ రంగం నౌకాదళంలో విశేష సేవలు అందించిందన్నారు. సముద్ర తీరం కలిగిన కాకినాడ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఎంతో ఆస్కారం ఉందని కాకినాడ జిల్లా వాసులకు ఆహ్లాదకర వాతావరణం అందించడంతో పాటు భారత సాయుధ దళాల కార్యకలాపాలపై యువతలో స్ఫూర్తిని రగిలించే లక్ష్యంతో ఈ విమాన ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్ట్ వైజాగ్ తర్వాత మన కాకినాడ బీచ్ పార్కులో ఏర్పాటు చేయడం జరిగిందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు కూడా ఎంతో ఆహ్లాదం నింపుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలల్లోని విద్యార్థులకు ఇక్కడకు తీసుకొచ్చి ఈ యుద్ధ విమానం గురించి వివరించాలని ఆయన సూచించారు. నామమాత్రపు ఫీజు 20 రూపాయలు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎయిర్ క్రాఫ్ట్ ను సందర్శించి పరిశీలించడం ద్వారా విద్యార్థులు, యువతలో మంచి స్ఫూర్తిని పొందవచ్చున్నారు. దేశ వ్యాప్తంగా కలకత్తా, విశాఖపట్నం తర్వాత మూడోవది గా కాకినాడలో ఇటువంటి యుద్ధ విమానం ప్రదర్శనశాల ఏర్పాటు కావడం మనకందరికీ గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో యువత నేవీ, నౌకాదళ ఇతర మంచి రంగాల్లో రాణించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ కాకినాడ బీచ్ అభివృద్ధి చేయడంలో ప్రజలు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పొందుతారని అన్నారు. ఇక్కడికి వచ్చి ప్రజలు ఎంజాయ్ చేయాలని ఆమె సూచించారు. గతంలో బీచ్ ఏ విధంగా ఉండేది..ఇప్పుడు ఏ విధంగా ఉన్నాదో ప్రజలు గమనించాలని, కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు బీచ్ ను సుందరంగా అభివృద్ధి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ సుమారు ఐదు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతం తూర్పు గోదావరి జిల్లాలో ఎంతో సుందరంగా ఉందని గోవా, విశాఖపట్నం తర్వాత మన బీచ్ అంత సుందరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పుడు ప్రస్తుతం వారాంతరంలో 500 నుండి 1000 మంది పర్యాటకులు వచ్చి ఇక్కడ ఆనందాన్ని పొందుతున్నారని, అలా కాకుండా 5 వేల నుండి 10 వేల మంది పర్యటకులు వచ్చి ఇక్కడ ఎంజాయ్ చేసే విధంగా అన్ని వసతులు సమకూర్చాలని ఆయన సూచించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) మాట్లాడుతూ కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో ప్రాంతంలో ఉన్న బీచ్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తాను తొలిసారిగా శాసన సభ్యునిగా ఎన్నికైనటువంటి నుంచి ఒక ప్రత్యేక విజన్ తో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాకినాడలో అభివృద్ధి పనులు చేయడంతో పాటు కాకినాడ బీచ్ ను సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన తెలిపారు. కాకినాడ తీర ప్రాంతంలో ఉన్న మత్యకారులకు వారి జీవనోపాధి వేట ఒకటే కాకుండా పర్యాటకంలో కూడా వారిని భాగస్వామ్యం చేసి వారికి షాపులు ఇతర కేటాయించి వారిని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ కవుడా నిధులతో బీచ్ పార్క్ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సుమారు 4.58 కోట్లతో బీచ్ పార్కును, ఈట్ స్ట్రీట్, రోడ్డు, లైటింగ్, బెంచీలు టాయిలెట్లు బోరు మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇక్కడ పర్యాటకులకు ఎంతో సౌకర్యంగా అన్ని వసతులు సమకూర్చడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక్కడ హెయిర్ క్రాఫ్ట్ మ్యూజియం అభివృద్ధి చేయడంతో పాటు పార్కు ,బెంచీలు ,లైటింగ్, రోడ్లు ,టాయిలెట్లు, మంచినీరు తదితర అన్ని వసతులను ఏర్పాటు చేయడంతో పాటు బీచ్ క్లీనింగ్ కూడా చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం రాత్రి ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో వసతి గృహాల్లో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు, బోధన పరిస్థితులు, వసతిలో విద్యార్థుల భద్రతా అంశాలను పరిశీలించి, వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో విద్యార్థులు కలెక్టర్ దృష్టికి కొన్ని సమస్యలను తీసుకువచ్చారు. ముఖ్యంగా, టాయిలెట్ల నిర్వహణ, తల్లికి వందనం జమ కాకపోవడం, బుక్స్, పాఠ్య సామగ్రి సంబంధిత అంశాలు, అలాగే వసతి గృహాల్లో ఇతర సౌకర్యాల సమస్యలు విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. ఈ అంశాలను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవడం ప్రారంభమయ్యాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. విద్యార్థుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి, కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత సంక్షేమ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించబడతాయన్నారు. ఈ సమావేశాల ద్వారా వసతి గృహాల్లోని సౌకర్యాలను మరింత మెరుగుపరిచే విధంగా, తక్షణ పరిష్కారం అందించడం లక్ష్యంగా ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఆ మేరకు వివరాలతో రావాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
బుధవారం 8 అక్టోబర్ 2025


# నకిలీ మద్యం వ్యవహారం.. ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు



ములకలచెరువు (మనసులో మాట), అక్టోబరు 7: అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారీ ముఠా పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తయారవుతున్నా పసిగట్టలేదని ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై బదిలీవేటు పడింది. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిశోర్ కుమార్‌కు ములకలచెరువు బాధ్యతలు అప్పగించారు. ములకలచెరువు- మదనపల్లె పాత రోడ్డులోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న ఓ పాత డాబాను అవాసంగా మార్చుకుని విజయవాడకు చెందిన జనార్ధన్‌రావు, ఆయన అనుచరుడు రాజు నకిలీ మద్యం తయారు చేశారు. తమిళనాడు, ఒడిశా, విశాఖపట్నంలకు చెందిన పలువురితో తయారు చేయించి బెల్ట్‌షాపులకు సరఫరా చేశారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో దాడులు నిర్వహించాలని కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వేంపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని ఆదేశించారు. దీంతో ఆయన రాయచోట్ల ఈఎస్ మధుసూదన్, సిబ్బందితో దాడులు చేసి రూ. 1.75 కోట్ల విలువైన నకిలీ మద్యంతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరో 15 వేల ఖాళీ సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్, సరఫరాకు ఉంచిన 1,500 లీటర్ల నకిలీ మద్యం బాటిళ్లు, ఇతర సామగ్రి, మద్యాన్ని సరఫరా చేసే వాహనాన్ని సీజ్ చేసి పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# కేంద్రాల్లో కొరవడిన వసతులు



కర్నూలు(మనసులో మాట), అక్టోబరు 7: విద్య:ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలు ఖరారయ్యాయి.. అంతకు నెలరోజుల ముందు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు..ఇప్పటికీ చాలా కళాశాలల్లో ప్రయోగ పాఠాలే ప్రారంభించలేదు.. ప్రభుత్వ కళాశాలల్లోని అవసరమైన పరికరాలు లేకపోవడంతో నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇంటర్ బోర్డు అధికారులు రెండేళ్ల కిందటే గుర్తించారు. ప్రైవేటు కళాశాలల్లో వీటి గురించే పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రయోగాలపై దృష్టిపెట్టి విద్యార్థులను సన్నద్ధం చేయాల్సి ఉంది.ఒక్కొక్కరి నుంచి రూ.275 వసూలు 2025- 26 విద్యా సంవత్సరానికి కర్నూలు జిల్లాలో మొదటి ఏడాది 22,886, రెండో ఏడాది 22,284 మంది విద్యార్థులు చదువుతున్నారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు ఒక్కొక్కరి నుంచి పబ్లిక్ ప్రాక్టికల్స్ నిర్వహణ నిమిత్తం రూ.275 రుసుము వసూలు చేశారు. ఈ సొమ్ముతో నిర్వహించే రోజు విద్యార్థులకు వసతులు కల్పించాలి.పనికిరాకుండా మార్చేశారు కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 552 మంది విద్యార్థులున్నారు. ఒకటో గదిని జంతు, వృక్ష శాస్త్ర ల్యాబ్‌గా, రెండో గదిలో భౌతిక, రసాయన శాస్త్ర ల్యాబ్‌గా ఏర్పాటు చేశారు. ప్రయోగశాలలో పుస్తకాలు, బెంచీలు, బియ్యం బస్తాలు, చిక్కీలు, వంట సామగ్రి ఉంచడంతో ల్యాబ్ అంతా చెత్తగా మారింది. పరికరాలు విరిగి, పగిలి పాడైపోయాయి. విద్యార్థులకు ప్రయోగపాఠం కరవైంది.ఇక్కడ మరీ దారుణం సంజామల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పదుల సంఖ్యలో మాత్రమే ఉండటంతో ఈ విద్యా సంవత్సరం నుంచి అతిథి అధ్యాపకులతో బోధన సాగిస్తున్నారు. భవిష్యత్తులో ఈ కళాశాలను మూసివేసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఓర్వకల్లు, సంజామల, అవుకు, బనగానపల్లి, గోనెగండ్ల, పత్తికొండలోని ప్రయోగశాలల్లో పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం గమనార్హం.ప్రైవేటులో ఇష్టారాజ్యం ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రయోగశాలలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు కళాశాలల నిర్వాహకులు రూ.500 వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.వీటిపై దృష్టి ఏదీఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల పరిస్థితి మరీ దారుణంగా మారింది. వీరు ప్రాక్టికల్స్ తరగతుల కోసం సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆశ్రయించాల్సి వస్తోంది.

# సుందరీకరణ పేరుతో నిధుల దోపిడీ



గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, : జిల్లాలో గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పట్టణాల్లో గత ప్రభుత్వ హయాంలో సుందరీకరణ, జగనన్న పచ్చతోరణం పేరుతో భారీగా నిధులు దోచేశారు. వందల్లో మొక్కలు నాటి వేలల్లో లెక్కలు చూసి బిల్లులు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయా పట్టణాల్లో ఎక్కడా అప్పట్లో నాటి మొక్కల ఆనవాళ్లు కూడా లేకుండాపోయాయి. విభాగినిలో కనిపించని మొక్కలు రూ.లక్షల్లో .. ప్రధాన కూడళ్లల్లో అధికారులు కళాకారులతో జిల్లాలోని చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాలు, దేశనాయకుల చిత్రాలను వేయించారు. గుత్తి పురపాలికలోనే ఏకంగా రూ.4 లక్షలు ఖర్చు చేసి చిత్రాలు గీయించారు. స్థానిక మన్రోసత్రం గోడలకు పట్టుకేశవపిళ్లై, సర్ థామస్‌మన్రో, కృష్ణదేవరాయలు, లేపాక్షి, తిమ్మమ్మ మర్రిమాను తదితర చిత్రాలు వేశారు. ఆ చిత్రాలతోపాటు ఈత చెట్లను పెంచారు. ఇప్పుడా వన్నె చిత్రాలు మసకబారాయి. ఆయా పనుల్లో కమీషన్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుత్తి-అనంతపురం రోడ్డులో విభాగినుల మధ్య మొక్కలు నాటారు. ఇప్పుడు అవేవీ లేవు. తాజాగా మళ్లీ రూ.21 లక్షలతో మొక్కలు నాటేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో వైకాపా పురపాలిక అధ్యక్షుల వార్డుల్లో మాత్రమే గుంతలు తీయించి మొక్కలు నాటి మమ అనిపించారు. ఎక్కడా నాటి మొక్క ఎదిగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రూ.లక్షలు గుంతల పాలయ్యాయి. సందరీకరణలో భాగంగానే గుత్తి నుంచి గుత్తిఆర్.ఎస్.వరకు రూ.40 లక్షలతో మూడు కి.మీ.ల మేర హైమాస్ట్ దీపాలు ఏర్పాటు చేయించారు. వీటి నిర్వహణ సరిగా లేదు.పచ్చదనాన్ని సంరక్షిస్తాం..జబ్బార్‌మియా, కమిషనర్, గుత్తి పచ్చదనాన్ని సంరక్షిస్తాం. గతంలో జరిగిన మొక్కల పెంపకం, సుందరీకరణ పనులు విషయం నాకు తెలీదు. గుత్తిలో విభాగినులను విస్తరించి వాటిలో మొక్కలు నాటుతాం. ఇప్పటికే మొక్కల పెంపకానికి రూ.21లక్షలతో పనులు మంజూరయ్యాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో టెండర్లు నిర్వహించి పనులను గుత్తేదారుడికి ఇచ్చాం. త్వరలోనే పనులు చేపడతాం.

# బెంగ'ళూరు జాతీయదారి



వెల్దుర్తి (మనసులో మాట), అక్టోబరు 7:నుంచి కర్నూలుకు గతంలో 40 నిమిషాలు పట్టేది.. ప్రస్తుతం 1.30 గంటలకుపైగానే పడుతోంది.. డోన్ నుంచి కర్నూలు వెళ్లేందుకు రెండు గంటలు పడుతోంది. ఇదెక్కడో మారుమూల రోడ్డు కాదండోయ్.!! 100 కి.మీ. వేగంతో వెళ్లేలా నిర్మించిన హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై ప్రయాణం.!! ఉమ్మడి జిల్లాలో 75 కి.మీ. మేర విస్తరించి ఉన్న 44వ నంబరు జాతీయ రహదారిపై నిలువెల్లా గుంతలు నెలకొన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు అడుగుకో గుంత నెలకొంది. వాటిని దాటలేక వాహనదారులు అవస్థలు పడుతున్న వైనం 'ఈనాడు-ఈటీవీ' బృందం పరిశీలనలో తేలింది.లేయర్ మరచి.. ప్యాచ్‌లతో సరిపెట్టి ప్రతి 50 కి.మీ. ఒక టోల్‌గేటు ఏర్పాటుచేశారు. అమకతాడు టోల్‌ప్లాజా పరిధిలో నిత్యం 10 వేల వాహనాలు తిరుగుతాయి. నిత్యం రూ.30 లక్షల ఆదాయం వస్తుంది.

నిర్వహణదారులు వాహనచోదకుల నుంచి టోల్ వసూలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టు సేవలు అందించడం లేదు నిత్యం రహదారిని పరిశీలించి దెబ్బతిన్న ప్రాంతంలో ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇవేవీ పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం 2017లో కొత్త లేయర్ వేయాల్సి ఉంది. ఎనిమిదేళ్లు దాటినా ఇప్పటికీ చేపట్టలేదు. దెబ్బతిన్న ప్రాంతాల్లో తారు పూసి వదిలేస్తున్నారు. వర్షం పడినప్పుడల్లా ఇదే సమస్య ఎదురవుతోంది. పెద్దటేకూరు సమీపంలో పైవంతెనపై అధ్వానంగా ప్యాచ్ వర్క్ అదుపు తప్పుతున్న వాహనాలు ఇటీవల కురిసిన వర్షాలకు ఈ మార్గం పూర్తిగా దెబ్బతింది. అడుగడుగునా గుంతలు పడటంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి.వేగంగా వచ్చే వాహనదారులు గుంతలు తప్పించే క్రమంలో అదుపు తప్పి ప్రమాదాలబారిన పడుతున్నారు. మరికొందరు ఉన్నఫళంగా బ్రేకులు వేయడంతో వెనక వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. వెల్దుర్తి సమీపంలోని జాతీయ రహదారిపై 20 రోజుల కిందట ముందు వెళుతున్న ఓ లారీ చోదకుడు ఉన్నట్లుండి బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న ప్రైవేటు బస్సు వేగాన్ని అదుపు చేయలేక లారీని ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. నిర్వహణ దారిణం డోన్ నుంచి కర్నూలు వైపు వచ్చే దారిలో 74 గుంతలు ఉన్నాయి. గుత్తిరోడ్డు పైవంతెన నుంచి ఉలిందకొండ వరకు తారు లేచి రోడ్డు అధ్వానంగా మారింది. వెల్దుర్తి నుంచి మదార్‌పురం మధ్య కేవలం 5 కి.మీ. పరిధిలోనే 70 వరకు గుంతలు ఉన్నాయి. మదార్‌పురం ఉపరితల వంతెనపై పెద్దపాటి గుంతలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. మంగంపల్లి స్టేజీ సమీపంలో ఏకంగా 120 వరకు గుంతలు ఉన్నాయి.డోన్ మండల పరిధిలో 33 కి.మీ. మేర అడుగుకో గుంత ఉంది.. జగదుర్తి, అమకతాడు, యు.కొత్తపల్లె వద్ద రహదారికి గుంతలు పడటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు.ప్యాపిలి చెక్‌పోస్ట్ నుంచి అరుణాచలం ట్రాన్స్‌పోర్ట్ వరకు 1 కి.మీ. ఉంటుంది.. ఇక్కడ 65 గుంతలు ఉన్నాయి. ఏనుగుమర్రి గ్రామ సమీపంలో కి.మీ. మేర కనీసం ద్విచక్రవాహనం వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

# పర్యాటకులను ఆహ్వానిస్తున్న రోళ్లపాడు



రోళ్లపాడు.మనసులో మాట), అక్టోబరు 7: ఆఫ్రికన్ దేశాల్లో మాదిరి బంగారు వర్ణంలో మెరిసిపోయే గడ్డి మైదానం.. పక్షి జాతుల సందడి.. కృష్ణజింకల పరుగులు.. దుప్పుల గంతులు.. అడవి తోడేళ్ల అరుపులు.. పక్షుల కిలకిలరావాలు.. ఇలాంటి ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలు తిలకించడానికి అటవీ శాఖ పర్యాటకులను ఆహ్వానిస్తోంది.అంతరించిపోతున్న బట్టమేక పక్షి సంరక్షణకు రోళ్లపాడులో 9.37 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గడ్డి మైదానాన్ని అభివృద్ధి చేశారు. అంతరించిపోతున్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్, లెస్సర్ ఫ్లోరికన్ జాతులకు రోళ్లపాడు సంరక్షణ కేంద్రంగా మారింది. బట్టమేక పక్షి ఐదారేళ్ల కిందట వచ్చి గుడ్డు పెట్టి వెళ్లినట్లు గుర్తించారు. ఆ గుడ్డును పొదగలేదు. ఈ ఏడాది బట్టమేక పక్షికి అనుకూల వాతావరణం కల్పిస్తూ ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పర్యాటకులను ఆకట్టుకోవడానికి ఇక్కడ పర్యావరణ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నల్లమల వివరాలు, పక్షులు, వన్యప్రాణులు వాటి జీవన విధానంపై అవగాహన పెంపొందించేందుకు డాక్యుమెంటరీ ప్రదర్శిస్తారు. వలస పక్షుల సందడి ఏటా వివిధ దేశాల నుంచి 34 రకాల వలస పక్షులు వస్తుంటాయి. యూరప్, రష్యా, మంగోలియా తదితర దేశాల నుంచి ఆహారాన్ని అన్వేషిస్తూ వస్తాయి. ఈ ఏడాది ఇప్పటికే లగ్గర్ ఫాల్కాన్, పెరిగ్రిన్ ఫాల్కాన్, హర్రీస్, ఇండియన్ కౌసర్ పక్షులొచ్చాయి. మిగిలినవి త్వరలో రానున్నాయి. విడిది సౌకర్యంపర్యాటకుల వసతి నిమిత్తం ఇక్కడ 4 ఏసీ గదులు నిర్మించారు. ఒక్కో గదికి రోజుకు రూ.4 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇద్దరు వ్యక్తులకు వసతి, భోజనం, సఫారీ కల్పిస్తారు. డార్మిటరీలో విడివిడిగా 8 బెడ్లు ఉన్నాయి. ఒక్కో పడకకు రోజుకు రూ.1,500 చెల్లించాలి. ఆసక్తి ఉన్నవారు లోకి వెళ్లి గదులు బుక్ చేసుకోవచ్చు. ఎన్నెన్నో రకాలు అభయారణ్యంలో 202 రకాల పక్షి జాతులు, 21 రకాల క్షీరదాలు, 27 రకాల సరీసృపాలు, 9 రకాల ఉభయచరాలు, 62 రకాల సీతాకోక చిలుకలు, 8 రకాల తూనీగలు ఉన్నట్లు అటవీ అధికారులు గుర్తించారు.

## ఖాద్రీశుడి ఆలయ హుండీ ఆదాయం రూ.84.94 లక్షలు



కదిరి (మనసులో మాట), అక్టోబరు 7: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. 52 రోజుల్లో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల ద్వారా రూ.84.94 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆయన పేర్కొన్నారు. నగదుతోపాటు 6 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి, యూఎస్ఏ డాలర్లు 67, నేపాల్ రూ.20, ఇండోనేషియా కరెన్సీ రూపియాస్ 2,800, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స 160 దిర్హామ్‌లు, సౌదీ అరేబియా 5 రియాల్స్ ఉన్నట్లు వివరించారు. దేవాదాయ తనిఖీ అధికారి ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన లెక్కింపు కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సమున్నత ఆశయం.. దక్కిన ఫలితం



కళ్యాణదుర్గం ,(మనసులో మాట), అక్టోబరు 7: ఓ వైపు చదువుకుంటూనే మరోవైపు సేవ..! ఇలా చేయాలంటే ఎంత మందికి సాధ్యం.! ఇది చేసి చూపాడు అనంతపురం జిల్లాకు చెందిన పృథ్వీరాజ్. ఫలితంగా ఆయన సోమవారం దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా జాతీయ స్థాయి ఎన్ఎస్ఎస్ సేవా అవార్డు(2022-23) అందుకున్నారు. శెట్టూరు మండలం చిన్నంపల్లికి చెందిన ఈశ్వరప్ప-రతనమ్మ ఇద్దరు పిల్లల్లో పృథ్వీరాజ్ పెద్ద కుమారుడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థి దశనుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. ఆయన నెల్లూరు విక్రమసింహపురి యూనివర్శిటీలో 2021-2023లో ఎంఎస్సీ(బయోటెక్నాలజీ) చదివారు .పృథ్వీరాజ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు.సామాజిక సేవలు ఇలా...ఇంటర్ చదువుతున్నప్పటి నుంచి పృథ్వీరాజ్‌కు సేవా కార్యక్రమాలంటే మక్కువ. మొక్కలు నాటడం, పరిశుభ్రత, రక్తదానం చేయడం, సమైక్యతా శిబిరాలు, యువజనోత్సవాలు, మహిళా సాధికారిత, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గర్వంగా ఉంది: పృథ్వీరాజ్ జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం అందుకోవడం గర్వంగా ఉంది. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతోనే సాధ్యమైంది. రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ వాలంటీర్‌గా అవార్డులు లభించాయి.

# మీ నిర్లక్ష్యంతో బిడ్డ ప్రాణం పోయింది




అనంతపురం (శ్రీనివాస్‌నగర్)(మనసులో మాట), అక్టోబరు 7: పని చేయమంటే.. గొడవ పడతారా? ఏం తమాషా చేస్తున్నారా? అందరినీ ఇంటికి పంపిస్తా... మీ నిర్లక్ష్యం.. నిర్వాకం మూలంగా ఓ బిడ్డ ప్రాణం పోయింది' అని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంచాలకుడు వేణుగోపాల్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశుగృహాలో 32 రోజుల మగ బిడ్డ మృతి ఘటనా నేపథ్యంలో ఆయన ఆదివారం రాత్రే అనంతకు చేరుకున్నారు. సోమవారం సహాయ కలెక్టర్ సచిన్ రహార్, ఐసీడీఎస్ పీడీ నాగమణితో కలిసి శిశుగృహాన్ని పరిశీలించారు. అక్కడే సిబ్బందితో దాదాపు మూడు గంటలపాటు సుదీర్ఘంగా విచారించారు.మేనేజర్ దీప్తి, సోషల్ వర్కర్ లక్ష్మీదేవి, సహాయకులతో బిడ్డ మృతి ఘటనను ఆరా తీశారు. 'శిశువును శిశుగృహానికి తీసుకొచ్చినపుడు 1.7 కిలోల బరువు ఉంది. నెల రోజుల్లో 2.75 కిలోలకు పెరిగిందని సిబ్బంది వివరించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు బిడ్డ ఎలా చనిపోయిందని ప్రశ్నించగా, సిబ్బంది నుంచి సమాధానం రాలేదు. ఒకానొక దశలో స్వయాన డైరెక్టర్ సమక్షంలోనే సిబ్బంది వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. శిశుగృహ పర్యవేక్షణ విషయంలో పీడీ తీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'మిషన్ శక్తి సమన్వయకర్తగా నియమిస్తే.. ఇదేనా మీ నిర్వాకం. పనితీరు' అంటూ అక్కడే ఉన్న బీఎన్ శ్రీదేవిపైనా మండిపడినట్లు తెలిసింది. ఐసీడీఎస్ అనుబంధ సమగ్ర బాలల పరిరక్షణ సమితి(ఐసీపీఎస్) డీసీపీఓ మంజునాథ్, పీఓలు, ఇతర సిబ్బంది పనితీరు ఏమాత్రం బాగోలేదన్నారు. జువెనైల్ చట్టం ప్రకారం బిడ్డ మృతి చెందితే పంచనామా చేయాలని తెలీయదా అని ప్రశ్నించారు. స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని కటువుగా అడిగారు. సీఎం ఫోన్?శిశుగృహాలో సిబ్బందిని విచారిస్తున్న సమయంలో స్వయంగా సీఎం చంద్రబాబు డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి ఫోన్ చేసినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో బాధ్యులపై చర్యలు ఉంటాయని డైరెక్టర్ తెలిపారు.

## అంగరంగవైభవంగా రాములోరి కల్యాణం



ఒంటిమిట్ట,(మనసులో మాట), అక్టోబరు 7 వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం సీతారాముల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. తొలుత సీతమ్మ, రామయ్యను పట్టు వస్త్రాలు, పుష్ప మాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. జానకి రాముల పరిణయ ఘట్టం ఆద్యంతం కమనీయం, రమణీయంగా సాగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి ఆధ్యాత్మిక అనుభూతి పొందారు.

# దుర్గంలో కబ్జాపర్వం



రాయదుర్గం ,(మనసులో మాట), అక్టోబరు 7: పట్టణంమున్సిపాల్టీలో ఒక ఎకరాలో లేఅవుట్ వేయాలంటే 10 శాతం స్థలాన్ని ప్రజాప్రయోజనాలకు వదలాలి. సదరు స్థలాల్లో పాఠశాల, కమ్యూనిటీ భవనాలు, పార్కులు, ఆధ్యాత్మిక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అవి కబ్జాకు గురైతే సామాజిక అవసరాలకు ఇబ్బందులు ఎదురవుతాయి. రాయదుర్గంలో అధికారికంగా వేసిన 29 లే అవుట్లలో సామాజిక అవసరాలకు స్థలాలు వదిలినా.. కనుమరుగు అవుతున్నాయి. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. రాయదుర్గం: రాయదుర్గం పట్టణం పరిధిలో సామాజిక స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. ద్వితీయ శ్రేణిస్థాయి నాయకులతోపాటు వారి అనుచరులు రూ.లక్షలు విలువ చేసే స్థలాలను ఆక్రమించి.. నిర్మాణాలు చేపట్టి.. విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతుల్లేకుండా నిర్మాణాలు సాగిస్తూ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైగా కొందరు మున్సిపల్ సిబ్బంది లంచం తీసుకుని సదరు నిర్మాణాలకు రహదారులు, కాలువల సౌకర్యం కల్పిస్తుండటం గమనార్హం.సర్కారువీ వదల్లేదు..గతంలో పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం వేసిన 11 ఇందిరమ్మ, జగనన్న లేఅవుట్లలో సామాజిక స్థలాలు వదిలారు. అవి సైతం ఆక్రమణకు గురవుతున్నాయి. వాటిని రెవెన్యూ శాఖ అప్పగించలేదని చెప్పి మున్సిపల్ అధికారులు తప్పించుకుంటున్నారు. ఇళ్ల నిర్మాణాలు అయ్యాయంటే సదరు స్థలాలు మున్సిపాల్టీ పరిధిలోకి వెళ్లినట్లేనని రెవెన్యూ అధికారులు అంటున్నారు. దీంతో అక్రమార్కులకు అడ్డు చెప్పేవారే లేకుండా పోయారు. నర్సోజికుంట, వేంకటేశ్వరమాన్యం, శాంతినగర్, డ్రైవర్స్ కాలనీల్లో సామాజిక స్థలాలు ఎక్కువ శాతం కనుమరుగవగా.. కొన్నింటికి మాత్రమే కంచెలు వేశారు.తొలగింపునకు చర్యలు తీసుకుంటాంమురళీమోహన్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి, రాయదుర్గంసామాజిక స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులకు నోటీసులు ఇస్తాం. రెవెన్యూ, మున్సిపల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సర్వే చేసి.. స్థలాలు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుంటాం.

# సప్తగిరులకు జలాతోరణం

తిరుపతిలో (మనసులో మాట), అక్టోబరు 7: ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులన్నీ నిండుకుండల్లా ఉన్నాయి. దామినీడు, వినాయకసాగర్, కొత్తపల్లి, వెంకటాపురం, తూకివాకం, కరకంబాడీ తదితర 20 చెరువులు జలకళను సంతరించుకున్నాయి. తిరుమల మొదటిఘాట్ నుంచి చూస్తే.. తిరునగరి మొత్తం సరస్సుల నగరంగా కనువిందు చేస్తోంది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మహిళల ఆర్థికాభివృద్ధికి.. 'షీ లీడ్స్ ఆంధ్ర'



కుప్పం టౌన్ (మనసులో మాట), అక్టోబరు 7:గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆదాయం ఇప్పటికీ అంతంతే. కొందరు చిన్న దుకాణాలు నిర్వహిస్తున్నా కుటుంబ పోషణకు అవి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఈ పరిస్థితుల్లో మార్పు తేవాలని కృతనిశ్చయంతో ఉన్న సీఎం చంద్రబాబు.. తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పం నుంచే తొలి అడుగు వేశారు. పల్లెల్లో చిన్న దుకాణాలు నిర్వహించే మహిళల చేతికి సాంకేతిక అస్త్రాన్ని అందించి ఆదాయం పెంచుతున్నారు. సరకులకు సమీపంలోని కుప్పం వెళ్లే పరిస్థితి తప్పింది. రవాణా ఖర్చులు తగ్గాయి. రాష్ట్రంలో తొలిసారి పైలెట్ ప్రాజెక్టుగా 'షీ లీడ్స్ ఆంధ్ర' పేరిట ఈ మండలంలో ప్రారంభించారు. శిక్షణ ఇచ్చి సహేలీలుగా.. 'ఫ్రంటియర్ మార్కెట్స్' అనే సంస్థ కుప్పం మండలంలోని 23 పంచాయతీల నుంచి పలువురు మహిళలను సహేలీలుగా ఎంపిక చేసింది. సహేలీ అంటే స్నేహితురాలు. వీరికి ఆన్‌లైన్‌లో ఆర్డర్లు ఎలా పెట్టాలి, ఎలా ట్రాక్ చేయాలి, వినియోగదారులను ఆకట్టుకునేలా దుకాణాల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం మండలంలోని 69 దుకాణాలను గుర్తించారు. గ్రామీణ మహిళా వ్యాపారవేత్త (ఆర్‌డబ్ల్యూఈ)లను వీరికి అనుసంధానం చేశారు. 'మేరీ సహేలీ' అనే యాప్ ద్వారా సరకులు ఆర్డర్ చేస్తున్నారు. బయటి మార్కెట్‌తో పోలిస్తే రాయితీ ఎక్కువగా ఉండటం, రవాణా ఖర్చులు మిగలడంతో ఆదాయం పెరిగింది. ఇప్పటివరకు దాదాపు 12 లక్షల ఆర్డర్లు చేశారు. సహేలీలకు ప్రస్తుతం నెలకు రూ.20 వేల వరకు ఆదాయం వస్తోంది.

## డీసీఎంఎస్ ఛైర్మన్ పల్లినేనికి మంత్రి లోకేశ్ నివాళులు



చంద్రగిరి (మనసులో మాట), అక్టోబరు 7: ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నారావారి పల్లె నుంచి రోడ్డు మార్గాన పనపాకంకు చేరుకొని డీసీఎంఎస్ ఛైర్మన్ దివంగత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి వినీల్ ఉన్నారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు లోకేశ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించి వారినుంచి అర్జీలు స్వీకరించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ దివంగత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు స్వగ్రామం గడ్డంవారిపల్లికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. చంద్రగిరి మండలంలో సీనియర్ నాయకుడు సుబ్రమణ్యం నాయుడు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి తెదేపా ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# పోషక లోపం భారమై.. బాల్యం బలహీనమై



చిత్తూరు, తిరుపతి)(మనసులో మాట), అక్టోబరు 7: చిన్నారులకు పోషకాహారం అందించడం తప్పనిసరి. అప్పుడే వారి ఎదుగుదల బాగుంటుంది. అందుకే పిల్లలకు పోషకాహారం అందించే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తోన్న విషయం విదితమే. దీని ద్వారా బాలామృతంతో పాటు కోడిగుడ్లు, పాలు వంటివి అందిస్తున్నారు. ప్రతినెలా చిన్నారుల బరువు తూస్తూ, తల్లిదండ్రులకు సూచనలు చేస్తున్నారు. అయినా వారిని పోషకలోపాలు వేధిస్తున్నాయని తాజా గణాంకాలు స్పష్టంచేస్తుండటం గమనార్హం. దీనిపై అధికారులు దృష్టిసారిస్తేనే మేలు కలుగుతుంది.వచ్చే వ్యాధులు.. రక్తహీనత, ఊబకాయం, కండరాల నొప్పులు, ఎముకల బలహీనం, కంటి సమస్యలు.ఇలా చేస్తే మేలు.. తక్కువ బరువు ఉండే పిల్లలను పౌష్టికాహార పునరావాస కేంద్రాలకు రిఫర్ చేయాలి. అక్కడ పక్కాగా పోషకాలు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, పిల్లలకు బాలామృతం వంటివి క్రమం తప్పకుండా అందించాలి. పక్కదారి పట్టకుండా చూడాలి. పోషకాహారంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన లేక వినియోగించుకోవడం లేదు. ఈ విషయమై దృష్టిసారించాలి. సమతుల ఆహారమే మేలు..: డాక్టర్ ప్రదీప్‌కుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణుడు, రుయా ప్రభుత్వ ఆసుపత్రి విటమిన్లు లోపిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. క్యారెట్, బీట్‌రూట్, బొప్పాయి వంటివి తినిపించాలి. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటివి తీసుకుంటే రక్తహీనత బారిన పడకుండా ఉండొచ్చు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిసారించాలి.

# బియ్యం పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులు



ప్రొద్దుటూరులో(మనసులో మాట), అక్టోబరు 7: ఇటీవల పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం బస్తాలు వేంపల్లె, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు: పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం నుంచీ కొందరు కాసులు పిండుకుంటున్నారు. పక్కదారి పట్టించి జేబులు నింపుకొంటున్నారు. ముఠాలుగా ఏర్పడి అక్రమాన్ని సాగిస్తున్నారు. కొందరు ఈ బియ్యాన్ని మిల్లులకు తరలించి పాలిష్ చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తుండగా.. మరికొందరు చెన్నై, కర్ణాటక, హైదరాబాద్‌తో పాటు.. నెల్లూరు, తిరుపతి, కాకినాడలకు తరలిస్తున్నారు. ఈ వ్యవహారానికి ఆయా స్థాయిల్లో కొందరు నేతలు, అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడితమవంతు సహకారం అందిస్తున్నారు.
జమ్మలమడుగులోజంకే లేదుజమ్మలమడుగులో ఐదుగురు బడా వ్యాపారులు మహిళల సాయంతో బియ్యాన్ని సేకరిస్తున్నారు. పాలిష్ చేయించి మైదుకూరు, నెల్లూరు, తిరుపతి ప్రాంతాలకు తరలించి కిలో రూ. 25కు విక్రయిస్తున్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలల వసతి గృహాలకు తరలించి సొమ్ము చేసుకొంటున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి, కడపలో ఇద్దరు వ్యాపారులు ఈ అక్రమం సాగిస్తున్నారు. వేంపల్లెలో అధికారే మేస్తున్నారువేంపల్లె ప్రాంతంలో కంచె చేను మేస్తున్న చందంగా ఓ అధికారే అక్రమాలకు పాల్పడుతున్నారు. డీలర్లకు సరఫరా చేసే బియ్యాన్ని 200 బస్తాల వరకు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నారు. తరుగు పేరుతోనూ డీలర్లకు మస్కా కొడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు మధ్యాహ్న భోజనం కింద ఇవ్వాల్సిన బియ్యంలోనూ మిగుల్చుకుంటున్నారు. ఇతని అక్రమ సంపాదన నెలకు రూ. లక్ష పైగా ఉంటుందని డీలర్లే బహిరంగంగా చెబుతున్నారు. దందాకు రాజకీయ నేతల అండ బియ్యం బొక్కుడులో ప్రొద్దుటూరు, మైదుకూరు మొదటి వరుసలో నిలుస్తున్నాయి. ప్రొద్దుటూరులో అక్రమార్కులకు కొందరు రాజకీయ నాయకులే అండగా నిలుస్తున్నారు. ఇక్కడ తక్కువకు కొని.. మిల్లుల్లో పాలిష్ చేయించి హైదరాబాద్, చెన్నైకి తరలించి ఎక్కువకు అమ్ముకుంటున్నారు. : మైదుకూరు వైకాపా ప్రభుత్వ హయాం నుంచి బియ్యం దొంగలకు పెట్టింది పేరుగా మారింది. ముఖ్యంగా ముగ్గురు వ్యాపారులు జట్టుగా ఏర్పడి ఈ దందా కొనసాగిస్తున్నారు. వీరంతా కమలాపురం, ప్రొద్దుటూరు, కడప ప్రాంతాలకు చెందిన దళారుల ద్వారా బియ్యాన్ని సేకరించి చెన్నై, బెంగళూరు పంపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనిఖీలు ముమ్మరం చేసి పేదల బియ్యం దారి మళ్లకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాల్సిన

## తప్పుగా పంపిన డబ్బు.. తిరిగి పొందొచ్చు



కడప చిన్నచౌకు(మనసులో మాట), అక్టోబరు 7 :డిజిటల్ పేమెంట్స్ ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితంలో నిత్యకృత్యమయ్యాయి. కొన్ని సందర్భాల్లో యూపీఐ పేమెంట్ చేసేటప్పుడు అనుకోకుండా తప్పుడు నంబరుకు డబ్బులు పంపుతుంటాం. అలాంటి తప్పు చోటుచేసుకుంటే తిరిగి పొందేందుకు అవకాశం ఉంది. ఇందుకుగాను ముందుగా మీరు ఏ నంబరుకు డబ్బులు పంపించారో వివరాలు సరిచూసుకోవాలి. తర్వాత యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. పంపిన యూపీఐ ఐడీ వివరాలు అందజేయాలి. తద్వారా మీ బ్యాంకును సంప్రదించి డబ్బులు తిరిగి పొందేలా సహాయం చేస్తారు. బ్యాంకును సంప్రదించొచ్చు యూపీఐ యాప్ ద్వారా పరిష్కారం కాకుంటే సంబంధిత బ్యాంక్ కస్టమర్ సర్వీస్ నంబరుకు ఫోన్ చేసి వివరాలు అందజేయాలి. వాళ్లకు మీరు డబ్బులు పంపిన యూపీఐ ఐడీ, వివరాలు తెలపాలి. అప్పుడు బ్యాంక్ మీరు డబ్బు పంపిన వ్యక్తికి సందేశాన్ని పంపుతుంది. ఫిర్యాదూ చేయొచ్చు యూపీఐ సేవలను అందించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయొచ్చు. ఒకవేళ మీరు పంపిన డబ్బు పెద్ద మొత్తంలో ఉంటే సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేయొచ్చు.

# సీజేఐ గవాయి మీద దాడి కాదు.. రాజ్యాంగం మీద దాడి!

**దేశ ప్రజల మనోభావాలు, ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి**

**ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసిరిన న్యాయవాదిని తక్షణం అరెస్టు చేయాలి**

**ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు**

**రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన**




రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7:సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడి... ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన జరిగిన దాడిగా ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు అన్నారు. ఈ దాడికి పాల్పడిన న్యాయవాదిపై సుమోటోగా కేసు నమోదు చేసి.. తక్షణం అరెస్టు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులంతా విధులను బహిష్కరించి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ప్రజల మనోభావాలను ఈ ఘటన గాయపరచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశము యొక్క పరువును అంతర్జాతీయంగా దిగజార్చిందని విమర్శించారు. ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి... ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్న సంకేతాలను అందిస్తుందన్నారు. ఇంత దాడి జరిగినప్పటికీ ప్రధాన న్యాయమూర్తి గవాయి చాలా స్థిరంగా, ధైర్యంగా నిలబడి.. ఇటువంటి దాడులకు తాను భయపడేది లేదని స్పష్టం చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడిన న్యాయవాదిని తాత్కాలికంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సస్పెండ్ చేసిందని, ఢిల్లీ బార్ కౌన్సిల్ నోటీసులు జారీ చేసిందన్నారు. అయితే ఈ దాడికి పాల్పడిన న్యాయవాదిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి ఊరేగింపుగా అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శోభనాద్రి, పెల్లూరి రమేష్, ట్రెజరర్ కవి హనుమంతరావు, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, పీ గణేశ్వరరావు, ఐ రాంబాబు, ఎస్ సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ఉంటేనే 'రైలు టికెట్'



కడప(మనసులో మాట), అక్టోబరు 7: ఏడురోడ్లు:టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు ప్రయాణికులకు మేలు చేసేలా రైల్వే శాఖ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది జులై 1 నుంచి పలు సంస్కరణలకు నాంది పలకగా.. తాజాగా ఈ నెల 1 నుంచి మరిన్ని నిబంధనలు అమలులోకి తెచ్చింది. ప్రధానంగా ఐఆర్‌సీటీసీ యాప్ / వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునేందుకు... ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఉన్న మొబైల్ నంబరుతో ఆధార్ కార్డు లింక్ అయ్యేలా చేసింది. నాడు తత్కాల్.. నేడు రిజర్వేషన్ గతంలో ఐఆర్‌సీటీసీ ఖాతా ఉంటే టికెట్లు రిజర్వేషన్ చేసుకునే వెసులుబాటు ఉండేది. కొందరు ఏజెంట్లు ఒక్కో ఖాతా నుంచి ఎక్కువ బుక్ చేస్తూ దుర్వినియోగానికి పాల్పడేవారు. దీంతో సాధారణ ప్రయాణికులకు తత్కాల్ టికెట్లు లభించడం దుర్లభం అయ్యేది. ఈ నేపథ్యంలో జులై 1 నుంచి కొత్త నిబంధన తెచ్చింది. ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఉన్న మొబైల్ నంబరుతో ఆధార్ కార్డు అనుసంధానమై ఉంటేనే బుక్ చేసుకునేలా మార్చింది. ఏసీ తత్కాల్‌ను ఉదయం 10 గంటల నుంచి... తత్కాల్ స్లీపర్ టికెట్లను 11 గంటల నుంచి రిజర్వేషన్ చేసుకునేలా మార్పులు తెచ్చింది. తాజాగా ఈ నెల 1 నుంచి సాధారణ రిజర్వేషన్ టికెట్లకూ ఇదే విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఉన్న చరవాణి నంబరుతో ఆధార్ లింకప్ చేసుకుని ఉన్న ప్రయాణికులు ఉదయం 8 గంటలకు రిజర్వేషన్ టికెట్లు తీసుకునేలా... లింకప్ కానీ వారు ఉదయం 8.15 గంటల నుంచి తీసుకునేలా మార్పులు తెచ్చినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ వివరించారు.

# పోయినవి.. తిరిగొచ్చాయి



మదనపల్లె నేరవార్తలు(మనసులో మాట), అక్టోబరు 7 :చరవాణి ఇప్పుడు శరీరంలో ఓ భాగంగా మారిపోయింది. విలువైన వాటిపై చోరులు కన్నేస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో చోరీ చేస్తున్నారు. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాలు, సినిమా థియేటర్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, వారపు సంతలు, సభలు సమావేశాల్లో ఈ తరహా ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తమకు అందిన ఫిర్యాదుల మేరకు పోలీసులు స్పందిస్తున్నారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా చరవాణులను గుర్తించి బాధితులకు తిరిగి అప్పగిస్తున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి ఆధ్వర్యంలో 610 చరవాణులను బాధితులకు అందజేశారు.పోతే ఇలా చేయండి: చరవాణిని పోగొట్టుకున్నా, చోరీకి గురైనా స్థానిక స్టేషన్‌కు వెళ్లి విధుల్లో ఉన్న పోలీసులకు తెలపాలి. అన్నమయ్య జిల్లా అయితే 8688830012 నంబరుకు హాయ్ అని సంక్షిప్త సమాచారం పంపితే వెంటనే గూగుల్ లింక్ వస్తుంది. ఆ లింకుని క్లిక్ చేసి చోరీకి గురైన చరవాణి ఈఎంఈఐ నంబరు, కొనుగోలు చేసిన బిల్లు పేపరు లేదా చరవాణి బాక్సు, పోయిన ప్రాంతం, సమయం, కంపెనీ, బాధితుడి చిరునామా నమోదు చేసి అప్‌లోడ్ చేయాలి. ఫిర్యాదుగా స్వీకరించిన సైబర్ క్రైం పోలీసులు నిఘా ఉంచి చరవాణిని గుర్తించినప్పుడు బాధితులకు అందిస్తారు.

# సాటిలేని రామాయణ సాహిత్యం

## బ్రౌన్ మందిరంలో 'వాల్మీకి' కి పుష్పార్చన



రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 7 : ఆదర్శ కుటుంబ వ్యవస్థకు దర్పణంగా వాల్మీకి మహర్షి రామాయణం ఆచంద్ర తారార్కం నిలుస్తుందని సీతారామ కథాసుధ' సంపుటాల రచయిత దీక్షితుల సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. తన మేధో మధనంతో, రామాయణ పాత్రల హృదయాలలో ప్రవేశించి, రామ భక్తుల గుండె లోతులలోకి వెళ్ళే రీతిలో సాగిన వాల్మీకి అద్భుత సాహిత్య ప్రక్రియ, ఇతర రచనలు అన్నింటికీ మార్గదర్శనమని ఆయన ఇన్నారు. సీపీ బ్రౌన్ మందిరంలో మంగళవారం ఉదయం బ్రౌను మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి అధ్యక్షతన నిర్వహించిన వాల్మీకి జయంతి సభలో సుబ్రహ్మణ్యం అతిథిగా హాజరయ్యారు. భారత దేశంలో కుటుంబ వ్యవస్థ, నైతిక ఆధ్యాత్మిక విలువలు ఇప్పటికీ నిలిచి ఉండటానికి శ్రీమద్రామాయణం మాత్రమే ఆధారమని, అటువంటి రామాయణం ఆది కావ్యాన్ని అందించిన వాల్మీకి మహర్షి రామ భక్తులకి నిత్య స్మరణీయుడని సుబ్రహ్మణ్యం అన్నారు. వాల్మీకి మహర్షి పూర్వ వృత్తాంతాన్ని, ఆయన రామాయణ కావ్య రచన చేసిన విధానాన్ని దీక్షితుల సుబ్రహ్మణ్యం సోదాహరణంగా వివరించారు. వాల్మీకి రచనా శైలి, రామాయణంలోని సాహిత్య విలువలు సాటి లేనివని, ప్రతి రచనకూ రామాయణం ఈనాటికీ స్ఫూర్తిగా నిలుస్తోందని ఆయన అభివర్ణించారు. రామాయణ పఠనం, ఆరాధన, ఆచరణ జాతికి శ్రేయోదాయకం అన్నారు. అధ్యక్షత వహించిన సన్నిధానం శాస్త్రి మాట్లాడుతూ రామాయణ రచనతో పూర్వ జన్మసుకృతం పొందిన వాల్మీకి, తన రామాయణం చదివిన వారిని పరోక్షంగా పునీతం చేస్తున్నారని తెలిపారు. వాల్మీకి మహర్షి జన్మ వృత్తాంతం తెలుసుకుంటే, సామాన్య మానవుడు సైతం కనువిప్పు పొందితే మహర్షి కాగలడనే సందేశం ఇమిడి ఉందని తెలుస్తుందన్నారు. వాల్మీకి చిత్రపటానికి ఆంధ్రా బ్యాంకు విశ్రాంత మేనేజర్ తణుకు గోపాలకృష్ణ, జాతీయ చిత్రకారిణి ఎన్ఎస్ఎస్ వీ లక్ష్మి, దైవ భక్తులు దొంతంశెట్టి శ్రీనివాసరావు, బిల్డర్ లు గంగుల భాస్కర రావు, బెల్లపుకొండ సతీష్, ఎస్ వెంకటేశ్వర రావు, విద్యార్థులు హరీష్, నితీష్ తదితరులు వాల్మీకికి పుష్పార్చన చేశారు.

# నమోదు, బయోమెట్రిక్ సేవలు ఉచితం



ప్రభుత్వ పథకాల లబ్ధికి ఆధార్ కీలకం. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) నూతనంగా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ సేవలను ఉచితం చేసింది. పుట్టిన పిల్లలకు వేలిముద్రలు లేకుండానే జారీ చేస్తారు. అలాగే పుట్టినప్పుడు ఆధార్ తీసుకున్న పిల్లలు.. 5 నుంచి 7 ఏళ్ల లోపు వారు వేలిముద్రల్ని, 15 నుంచి 17 ఏళ్లలోపు వారు బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలి.రుసుములు ఇలా..డెమోగ్రఫిక్ నవీకరణ: పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగం, చరవాణి, ఈమెయిల్, ఫొటో, వేలిముద్ర, కంటి ఐరిస్ స్కాన్. పాత రుసుం రూ.50. కొత్తది రూ.75.
డాక్యుమెంట్ అప్‌లోడ్: ఐడీ, చిరునామా. పాత రుసుం రూ.50. కొత్తది రూ.75.బయోమెట్రిక్ అప్‌డేట్: 7-14 ఏళ్లలోపు, 17 ఏళ్లకుపైబడి. పాత రుసుం రూ.100 కాగా కొత్తది రూ.125.ఆధార్ డౌన్‌లోడ్/ప్రింట్ : పాత రుసుం రూ.20. కొత్త రుసుం రూ.40.జిల్లాలో బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాల్సిన పిల్లలు 40 వేల మంది వరకు ఉన్నారు. గ్రామ /వార్డు సచివాలయాల్లోని 125 కేంద్రాలతో పాటు ప్రతి నెలా చివరి వారంలో మూడు రోజులు ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇవి కాకుండా బ్యాంకులు, తపాలా కార్యాలయాల్లో సేవల్ని పొందవచ్చు.

# ప్రధాని మోదీ పర్యటనఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 16న కర్నూలుకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఓర్వకల్లు మండలం, నన్నూరు రాగమయూరిలో బహిరంగ సభ, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. బహిరంగసభకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చే రూట్లను స్వయంగా పరిశీలించి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

## బస్సు బోల్తాపడి ప్రయాణికులకు గాయాలు



ఎమ్మిగనూరు వ్యవసాయం: మండలంలోని సిరాళ్లదొడ్డి గ్రామ సమీపంలో హైదరాబాద్ నుంచి ఆదోనికి వెళ్తున్న ప్రైవేట్ బస్సు మంగళవారం తెల్లవారుజామున బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న 16మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ అతివేగంగా బస్సు నడపడమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు చెబుతున్నారు. అనంతరం ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో తమ గమ్యస్థానాలకు వెళ్లిపోయారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# అయ్యా.. మా గోడు ఆలకించండి



పుట్టపర్తి(మనసులో మాట), అక్టోబరు 7:అయ్యా.. మా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థానికంగా అధికారులకు వినతులు ఇస్తున్నా.. ప్రయోజనం ఉండటం లేదు. మీరైనా ఆలకించి, న్యాయం చేయండంటూ బాధితులు కలెక్టర్‌కు గోడు వెల్లబోసుకున్నారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ అభిషేక్‌కుమార్, డీఆర్వో సూర్యనారాయణరెడ్డి జిల్లా అధికారులతో కలిసి వినతులను స్వీకరించారు. మొత్తం 205 అర్జీలు వచ్చాయి. నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం, సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సాగు భూమిని ఆన్‌లైన్‌లో మార్చారు పుట్టపర్తి మండలంలోని బ్రహ్మణపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 137-2లోని 1.60 ఎకరాల భూమిని గతంలో కొనుగోలు చేశాం. ప్రస్తుతం ఉలవ పంట వేశాం. ఆ భూమిని ఇతరుల పేరుతో ఆన్‌లైన్ చేశారు. తమ పేరుపై మార్చాలని ఏడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని రైతులు పెద్దన్న, అచ్చమ్మ విలపించారు. తమకు సర్వహక్కులు కలిగిన భూమిని ఆన్‌లైన్ చేసి న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.పింఛను అందించాలని.. అంగవైకల్యం పింఛన్ కోసం పదేళ్లుగా తిరుగుతున్నా, న్యాయం జరగలేదు. ఆధార్ కార్డు లేకపోవడంతో సమస్య అన్నారు. ఆధార్ తెచ్చుకుని ఆరేళ్లు అవుతుంది. కుర్చీకే పరిమితం అయ్యా. నేటికీ పైసా పింఛన్ రావడం లేదు. న్యాయం జరుగుతుందనే ఆశతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని అగళి మండలం అలిగేరి గ్రామానికి చెందిన జయరామ్ వాపోయారు. పింఛన్ అందించి ఆదుకోవాలని అధికారులను కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 8 అక్టోబర్ 2025


# బీసీల రిజర్వేషన్ల అంశంపై ముఖ్య నేతలతో సీఎం భేటీ

హైదరాబాద్,(మనసులోమాట)అక్టోబర్7: తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9ని సవాలు చేస్తూ పలువురు సుప్రీం కోర్టు, హైకోర్టులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే బీసీల 42 శాతం రిజర్వేషన్ల పిటిషన్లపై బుధవారం తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ జరుప నున్నారు. ఈ అంశంపై తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మంగళవారం సాయంత్రం సమావేశమయ్యాం హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు విచారణ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున కోర్టులో అనుసరించాల్సిన వ్యూహం, వినిపించాల్సిన వాదనలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీతో మాట్లాడిన సీఎం రేవంత్ ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్



మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. హాజరయ్యారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ అంశంపై రేపు హైకోర్టు ఏ నిర్ణయం వెల్లడిస్తుందన్న దానిపై తెలంగాణ ప్రజలు, బీసీ సంఘాల నేతల్లో ఉత్కంఠత నెలకొంది. జీవో 9ని హైకోర్టు కొట్టివే స్తుందా.? సమర్థిస్తుందా.? పిటిషనర్లపై ప్రత్యేక బెంచ్ ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేదు.

# అతి త్వరలో గూగుల్ మ్యాప్‌లో ఆర్టీసీ బస్సులు

**వేర్ ఇస్ మై బస్?**

హైదరాబాద్, అక్టోబర్ 07 (మనసులో మాట)

తెలంగాణలో ఆర్టీసీ బస్సుల రాకపోకల సమాచారాన్ని ప్రయాణికులకు గూగుల్ మ్యాప్ లో అందిస్తామని గూగుల్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది ఇదే విషయాన్ని వివరిస్తూ... ఆర్టీసీ ఎండీకి ఐటి శాఖ లేఖ రాసింది, గూగుల్ ప్రతినిధి ఒకరు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని తాజాగా కలిసి చర్చించారు. ఆర్టీసీ బస్సుల లైవ్ డేటాను గూగుల్ కు షేర్ చేయాలని కోరారు ఈ మేరకు ఆర్టీసీ యాజ మాన్యం సానుకూలంగా స్పందించింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు గమ్యస్థానానికి ఎంత దూరంలో ఉన్నామన్న సమాచారం తెలుసుకోవడంతో పాటు క్యూఆర్ ఆధారిత డిజిటల్ బస్సు పాస్, బస్సు టికెట్ల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం వినియోగిస్తున్న “గమ్యం” యాప్‌తో బస్సు బయలు దేరిన టైం, ఏ మార్గంలో ఎక్కడుంది, బస్ స్టాప్ కు ఎప్పుడు చేరుకుంటుంది వంటి పూర్తి సమాచారం ఇస్తున్నా అక్కడక్కడ కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యం లోనే గూగుల్ మ్యా ప్స్ సాయంతో బస్సుల రాకపోకల వివరాలను తెలుసుకో వచ్చు. ఇటీవల జరిగిన సమావేశ నిర్ణయం మేరకు టీజీఎస‌ఆర్టీసీ అధికారు లు.. బస్సుల సమస్త సమాచారాన్ని గూగుల్‌కు అందించ˜నుండటంతో గూగుల్ మ్యాప్స్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వారం, పది రోజుల్లో గూగుల్‌కు ఆర్టీసీ బస్సుల డేటా అందించనున్న నేపథ్యంలో దీపావళి వరకు హైదరాబాద్ సిటీ బస్సుల సమాచారం ప్రయాణి కులకు అందుబాటులోకి వస్తుంది. దశల వారీగా రాష్ట్రంలోని మిగతా బస్సుల సమాచారం గూగుల్ మ్యాప్స్‌లో పొందుపరుస్తారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం నిర్వహిస్తున్న “మీటికెట్” యాప్ ద్వారా త్వరలో టీజీ ఆర్‌టీసీ ఇంటర్‌సిటీ బస్సు సేవలు, క్యూఆర్ ఆధారిత డిజిటల్ బస్ పాస్‌లు అందుబాటు లోకి వస్తాయి. రాష్ట్ర స్మార్ట్ మొబిలిటీ ప్రణాళికలో భాగంగా చేపట్టిన సేవల విస్తరణతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతం కానుంది. ఇక బస్సు టికెట్లు, నెలవారీ పాస్‌లు “మీటికెట్” యాప్‌లోనే పొందొచ్చు. క్యూఆర్ కోడ్ బస్సు టికెట్లు, డిజిటల్ పాస్ సేవల ప్రారంభ తేదీని త్వరలో ప్రకటిస్తామని టిజిఆర్ టి సి తెలిపింది.




## సిజెఐ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యం లో నిరసన




ఎల్బీనగర్, అక్టోబర్ 07 (మనసులో మాట)

హయత్‌నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు హాజరై, తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థ పై దాడి చేయడమే అని వారు అన్నారు. మతం పేరుతో, మతం ముసుగులో ఇలాంటి దాడులు జరిగితే ప్రజలు ఊరుకోరు అని వారు హెచ్చరించారు. ఎవరైతే దాడి కి పాల్పడ్డారో ఆ వ్యక్తి కి వెంటనే దేశ పౌరసత్వాన్ని రద్దు చేసి, జీవిత ఖైదీ చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత, మన్సురాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మండల కార్యదర్శి సరిత, వివిధ శాఖ కార్యదర్శులు శోభ, అరుణ, సౌజన్య, సుమతి, రజిత, కళ్యాణి, శివ జ్యోతి, జ్యోతి, డి హెచ్ పి ఎస్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్, డీ హెచ్ పీ ఎస్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి లకు 42 శాతం రిజర్వేషను బిల్లును గవర్నర్ ఆమోదించాలి



తుంగతుర్తి, అక్టోబర్ 07 (మనసులో మాట)

సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరి లో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ఆమోదించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న పిలుపు మేరకు తిరుమలగిరి లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సామాజిక ఉద్యమకారులు కందుకూరి ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, కళాకారుడు బూర్గుల ప్రభాకర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తుమ్మ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి చింతకింది సోమ నారాయణ, రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, మేరు సంఘం నాయకులు గూడూరు వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి, దేవులపల్లి గణేష్, శ్యామల రమేష్, ముద్దంగుల రాజు, రాపాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే ప్రాధాన్యం....

**తక్షణ చర్యలతో పరిష్కారం దిశగా అడుగులు**
**కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

ఎల్బీనగర్, అక్టోబర్ 07 (మనసులో మాట)

మన్సూరాబాద్ డివిజన్ లోని ఇందిరానగర్ లో డ్రైయినేజీ వ్యవస్థ బ్లాక్, వర్షం పడితే రోడ్డు పై నీరునిలిచి రాకపోకలకు ఇబ్బందులు, పవర్ బోర్, హ్యాండ్ పంప్‌లు పనిచేయకపోవడం వంటి సమస్యల పై స్థానిక ప్రజల ఫిర్యాదుల నేపథ్యం లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా వచ్చి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రేమ్ కుమార్ తో కలిసి సమస్యలను విశ్లేషించి, తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైయినేజీ, నీటి సమస్యలను పరిష్కరించాలని %నవీఔాడాదీ% అధికారులకు తక్షణమే చర్యలు



తీసుకోవాలని వారు కోరారు. వర్షపు నీరు పోయే స్టార్మ్ వాటర్ లైన్ లో పూడికను తీయాలని సంబంధిత అధికారులకు వారు తెలిపారు. వెంటనే పవర్ బోర్, హ్యాండ్ పంప్‌ల మరమ్మతులు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు వెంకటేష్ గౌడ్, ధన్ పాల్ గౌడ్, సివరేజ్ సూపర్వైజర్ సక్రు నాయక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు హయత్ నగర్ కన్వీనర్ గా చింతపల్లి కృష్ణయ్య ఎన్నిక



ఎల్బీనగర్, అక్టోబర్ 07 (మనసులో మాట) హయత్ నగర్ సర్కిల్ సిఐటియు జనరల్ బాడీ సమావేశము ఆటోనగర్ లోని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి వాటర్ ట్యాంక్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ జనరల్ బాడికి ముఖ్య అతిథిలుగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కిసరి నర్సిరెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను సంఘటితంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక వర్గ ఐక్యత తోనే విజయం సాధిస్తుందని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం సంఘటితంగా పోరాడాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిఐటియు సర్కిల్ కన్వీనింగ్ కమిటీ 20 మందితో ఎన్నిక



నిర్వహించారు. కన్వీనర్ గా చింతపల్లి కృష్ణయ్య, కమిటీ సభ్యులుగా ముషం నరహరి, నందగిరి ఆంజనేయులు, సుందర్ రావు, దయానంద్, ధనాజీ బ్బీరదర్, ఎస్ సుభద్ర, శ్రీదేవి, లింగం యాదవ్, లింగస్వామి, నవనీత, లక్ష్మమ్మ, సింహాద్రి, బొంగు అంజయ్య, నగేష్, చుక్కమ్మ, వజ్రమ్మ, నక్క అశోక్, ఈ నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఐటీ దాడులు




హైదరాబాద్,అక్టోబర్ 07 (మనసులో మాట)

తెలుగు రాష్ట్రాలలో పలు చోట్ల మంగళవారం నాడు ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నంలలో కార్యకలాపాలు కొనసాగుతున్న రూ. 300 కోట్ల పప్పు వ్యాపారం కేసు దర్యాప్తులో భాగంగా ఈ దాడులు జరిగాయి. గత ఏపీ ప్రభుత్వ హయాంలో, అనేక వ్యాపార సంస్థలు భారీ నగదు లావాదేవీలు నిర్వహించాయని అధికారులు ఆరోపిస్తున్నారు. 2024 ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున నగదు బదిలీలు జరిగినట్లు ఐటీ శాఖ ఆధారాలను కూడా కనుగొంది. అదనంగా, కొన్ని ట్రేడింగ్ కంపెనీలు పౌర సరఫరాల శాఖ నుండి అనుమతులు పొందాయని, కానీ అవసరమైన విధంగా పప్పుధాన్యాలను సరఫరా చేయడంలో విఫలమయ్యాయని తెలుస్తోంది. విశాఖపట్నంలో హిందూస్తాన్ ట్రేడర్స్‌పై, కర్నూలులో వి కేర్ గ్రూప్ కంపెనీలపై గతంలో దాడులు జరిగిన విషయం తెలిసిందే.

### కాంగ్రెస్ బాకీ కార్డు, కాంగ్రెస్ చేసిన
## మోసాలను ప్రజలకు వివరించాలి

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి.**
**బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ఏటూరునాగారం అక్టోబర్ 07 (మనసులో మాట)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ బాకి కార్డును కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని పిలుపునిచ్చారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి,బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక



సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిర్ణయించనున్న జడ్పిటిసిలు,సర్పంచులు, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, కెసిఆర్ కి జరిగిందని బహుమతిగా ఇవ్వాలని కోరడం జరిగింది...

## ధర్మ పీఠంపై దాడి హేయమైన చర్య...

మోతే,అక్టోబర్ 07 (మనసులో మాట) దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పై ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బరితెగించిన మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి, సిజెఐపైకి విసిరే ప్రయత్నం చేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కుసంఘీభా వంగా, అండగా నిలవాలని కోరారు. ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని, స్వతంత్ర న్యాయవ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు. దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ జరిగి 24 గంటలు అవుతున్నా ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నోరు మెదపకపోవడం రాజ్యాంగం పట్ల రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఏ పాటి గౌరవం ఉందో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

## పీసీసీ చీఫ్ నాతో మాట్లాడారు.. అదే ఫైనల్: మంత్రి పొన్నం



హైదరాబాద్,అక్టోబర్ 07 (మనసులో మాట)

తెలంగాణ రాజకీయంలో కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అడ్లూరి లక్ష్మణ్ ల మధ్య వివాదం చర్చనీయాంగా మారింది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్) వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించారు. ‘పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్’ అని మంత్రి పొన్నం తేల్చిచెప్పారు. రహ్మత్ నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించానని పొన్నం తెలిపారు. మంత్రి అడ్లూరి వ్యాఖ్యలపై స్పందించనని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. పార్టీ పరంగా మాకు మహేష్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అన్నారు. అంతకు ముందు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఒక వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను మాదిగను కాబట్టే మంత్రి పదవి వచ్చిందన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజిక వర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం రాదని సూచించారు. పొన్నం తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నా.. పొన్నం మారకపోతే జరిగే పరిణామలకు ఆయనదే బాధ్యతన్నారు. ‘నేను త్వరలోనే అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, మీనాక్షి నటరాజన్’ని కలుస్తానని చెప్పారు. ‘నేను పక్కన కూర్చొంటే వివేక్ సహించట్లేదు, పక్కన కూర్చొంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారు’ అని ఆయన ఆరోపించారపొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే, మీనాక్షికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లేఖ రాశారు. పొన్నం తీరుపై ఫిర్యాదు చేశారు. రేపటిలోగా పొన్నం క్షమాపణలు చెప్పాలని అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంత్రుల వ్యవహారంలో పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్(%దీశీఎఝ మీుఫ్ష్రవంష్ట్ర ఖబఝితీ +శీబఎ%) రంగంలోకి దిగారు. మంత్రులు పొన్నం, అడ్లూరితో పాటు శ్రీధర్ బాబుతో పీసీసీ చీఫ్ ఫోన్‌లో మాట్లాడారు. నేతలు సంయమనం పాటించాలని సూచించారు. అడ్లూరిపై మంత్రి పొన్నం కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అడ్లూరిని ఉద్దేశించి తాను మాట్లాడలేదని మంత్రి పొన్నం ఇదివరకే వివరణ ఇచ్చారు. విభేదాలను పక్కనపెట్టి అడ్లూరి, పొన్నం కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నానని మహేష్ గౌడ్ తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌తో బుధవారం నాడు పీసీసీ భేటీ కానుంది. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రులను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడిన పీసీసీ చీఫ్ ఇద్దరితో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిగించాని కోరారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు కాంగ్రెస్ మంత్రుల పంచాయతీపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి మరీ.

# పోరుగడ్డ పులకించేనా?

**-జోడేఘాట్‌లో అధికారికంగా నిర్వహణ**
**-ఏటా వర్ధంతి రోజే ఆదివాసీలపై ప్రభుత్వాల ప్రేమ**
**-గ్రామాల అభివృద్ధిని పట్టించుకోని వైనం**
**-సౌకర్యాల లేమితో సతమతమవుతున్న ఆదివాసీలు**



కుమ్రం భీం అసిఫాబాద్, అక్టోబర్ 6: జల్, జంగిల్, జమీన్ నినాదంతో నిజాం నిరంకుశ పాలనపై ఎనలేని పోరాటం చేసిన కుమ్రంభీం ఆశయాలు నేటికి పూర్తిస్థాయిలో నెరవేరలేదు. ఏటా ఆర్భాటంగా వర్ధంతిని నిర్వహిస్తున్నా.. ఆదివాసి గిరిజన గ్రామాలు మాత్రం సమస్యలకు నిలయంగా మారాయి. ఆదివాసీలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెట్టినా క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. ఆదివాసి గిరిజనుల కోసం పోరాటం చేసి అసువులు బాసి చరిత్ర పుటల్లోకి ఎక్కిన భీమ్ పోరుగడ్డ జోడేఘాట్ అభివృద్ధికి నేర్చుకోవడం లేదు. కనీస సౌకర్యాలు కల్పించడంలోనూ అధికార యంత్రం, ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి.నేడు పులకించనున్న పోరుగడజల్, జంగల్ ,జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వంతో జరిపిన పోరాటంలో అసువులు బాసిన గిరిజనుల ముద్దుబిడ్డ కుమ్రం భీం అసువులు బాసి 85 సంవత్సరాలు కావస్తుంది. గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే భీమ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం జోడెఘాట్‌లో ప్రభుత్వం అధికారికంగా వర్ధంతిని నిర్వహించనుంది. ఈ మేరకు అధికార యంత్రాంగం ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. భీమ్ వర్ధంతికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్రలోని గడ్ చందూర్, రాజురా, చంద్రపూర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి గిరిజనులు తరలివస్తారు. కుమ్రం భీంకు ఘనంగా నివాళులర్పిస్తారు. గిరిజన ఆదివాసి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారుమౌలిక వసతులు కరువఏటా భీమ్ వర్ధంతిని ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్వహిస్తున్నప్పటికీ అక్కడ మాత్రం మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించడంలో శ్రద్ధ చూపడం లేదు. 2014లో అప్పటి సీఎం కేసీఆర్ వర్ధంతికి వచ్చి జోడేఘాట్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి మ్యూజియం కోసం దాదాపుగా 25 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. మ్యూజియం ఏర్పాటు చేసినప్పటికీ పర్యాటకుల కోసం కాటేజీలు, హెూటల్ నిర్మిస్తామని ప్రకటించినా అవి పూర్తి కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం జోడేఘాట్ అభివృద్ధి కోసం పాటుపడతామని హామీ ఇచ్చింది. జోడిఘాట్‌లో హెూటల్, కాటేజీ నిర్మాణానికి దాదాపు 5 కోట్ల కేటాయించారు. వాటి నిర్మాణానికి భూమి పూజ చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో గిరిజనులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జోడేఘాట్‌తోపాటు మరో 12 పోరు గ్రామాల్లోను సమస్యలు తీవ్రంగా నెలకొన్నాయి. కనీసం రోడ్డు సౌకర్యం కల్పించడంలోనూ విఫలమయ్యారన్న ఆరోపణలు లేకపోలేదుఅమలుకాని గిరిజన చట్టాలఆదివాసి గిరిజనులు నేటికీ వారి హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో అత్యధికంగా ఏజెన్సీ ప్రాంతం ఉన్నప్పటికీ గిరిజనులు మాత్రం అభివృద్ధి దిశగా అడుగులు వేయడంలో వెనుకంచిలోనే ఉన్నారన్న వాదనలు లేకపోలేదు. ఆదివాసి భూముల రక్షణ కోసం 1/70 చట్టం నిజాం సర్కార్ తీసుకువచ్చినప్పటికీ ప్రభుత్వాలు ఆదివాసీల భూములను పట్టించుకోవడంలేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు గుట్టుచప్పుడు కాకుండా భూములను ఆక్రమించుకుంటున్నారు. వలసలు పెరిగి భూములు ఆక్రమణకు గురవుతుండటంతో గిరిజనులు అడవి బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొందిరాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం గిరిజనులకు అడవి భూమి, నీటిపై పూర్తి హక్కులు ఉన్నప్పటికీ నూతనంగా తీసుకువచ్చిన చట్టాలు వాటికి తూట్లు పొడుస్తున్నాయి. గిరిజనులకు ఎలాంటి భంగం కలిగించకుండా బిల్లు ప్రవేశపెట్టి హక్కులు కల్పిస్తామని ప్రభుత్వాలు చెప్పినప్పటికీ అమలు కాలేదు. దీంతోపాటు ఆదివాసీల రక్షణ కోసం తీసుకువచ్చిన జీవోలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకే 100 శాతం ఉద్యోగ అవకాశం కల్పించాల్సి ఉండగా సుప్రీంకోర్టు జీవో నంబర్ 3ను రద్దు చేయడంతో ఏజెన్సీలోని గిరిజనులకు 50 శాతం మించకూడదని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యోగాలలో ఏజెన్సీ నాన్ ఏజెన్సీకి సంబంధం లేకుండా గిరిజనేతరులను భర్తీ చేసింది.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించాలి



మణుగూరు, అక్టోబర్ 07 (మనసులో మాట)

పేదలకోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమంను ప్రజలకు వివరించి, స్థానిక సంస్థల ఎన్నికలలో పినపాక నియోజకవర్గం లోని ఏడు మండలలో కాం గ్రెస్ పార్టీ విజయదుందిభిని మ్రోగించాలని, వందకు వంద సర్పంచ్లు, ఎంటిపిసి లు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, కైవసం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య పిలుపు నిచ్చారు. సోమవారం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మా ట్లాడారుప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు.ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులందరూ కలిసి కట్టుగా అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని మార్గనిర్దేశనం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్త లందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని, ఎవరు నిరుత్సాహం చెంద వద్దని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా పేదలకు న్యాయం చేసిందన్నారు. కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా కలిసికట్టుగా పని చేసుకొని పరిష్కరించు కుందామని చెప్పారఅనంతరం ఎమ్మె ల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్దపీట వేసేలా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బీసీ రిజర్వేషన్లు కల్పించా రన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతాలను పట్టించు కోవద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలన్నారు. రానున్న 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుందని అందరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహ అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీక రించారకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , పీసీసీ కార్యదర్శి నాగ సీతారా ములు, మాజీ జెడ్పీ చైర్మన్ చందలింగయ్య దొర, డిసిసిబి డైరెక్టర్ తుల్లూరు బ్రహ్మయ్య, నియోజకవర్గానికి చెందిన పార్టీ అనుబంధ సంఘాల

# కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత మాజీ ఎమ్మెల్యేకు లేదు



రేగొండ, (మనసులో మాట) అక్టోబర్ 07: కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప కాయల నరసయ్య అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం రేగొండ మండల పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గత కొన్ని రోజులుగా భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ బాకీ కార్డు లంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అసలు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పై అబద్ధపు ప్రచారాలు చేయడం సరికాదని అన్నారుఅసలు మాజీ ఎమ్మెల్యేకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని గుర్తు చేశారు. తనకు పదవులు ఇచ్చి ఎమ్మెల్యేని చేస్తే ప్రజల్ని మోసం చేసి తన ఆస్తులు కాపాడుకోవడానికి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళింది మీ కుటుంబం కాదా అని నిలదీశారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలను మీరు కానీ, మీ పార్టీ కానీ చేయడం మానుకొని ప్రజల అభిమానాన్ని పొందాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, కోటంచ జాతర చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రవీందర్రావు, పోనుగంటి వీరబ్రహ్మం, మేకల బిక్షపతి, మటిక సంతోష్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని బాకీలు చేసి..బాకీ కార్డులు పంచడం సిగ్గుచేటు



రేగొండ/భూపాలపల్లి అక్టోబర్ 07 (మనసులో మాట)

తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ బాకీలు చేసి మళ్లీ వాళ్లే బాకీ కార్డులు పంచడం సిగ్గుచేటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం ఆయన భూపాలపల్లి పార్టీ ఆఫీసులో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని రు.7 లక్షల కోట్ల అప్పు చేసి అప్పుల కుప్పగా మార్చిన దోకా ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఎమ్మెల్యే మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి కుదించి బీసీలను దోకా చేసినది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారురైతులు వరి వేస్తే ఉరి అని తన ఫామ్ హౌస్ లో మాత్రం వరి పంటను పండించి రైతులను దోకా చేసింది మీరు కాదా అని విమర్శించారు. 317 జీవోను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకుని ఉద్యోగులకు 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తీసుకువచ్చిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో సర్పంచులతో అభివృద్ధి పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా ఎగ్గొట్టి వారి ఆత్మహత్యలకు కారణమై వారిని దోకా చేసింది మీరు కాదా అని అన్నారగ్రూప్.1 ప్రశ్నాపత్రాలు లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుని వారిని దోకా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు.ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కొందరు చూసి తట్టుకోలేని నాయకులు డబ్బులు ఇచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపిస్తూ బిఆర్ఎస్ దోకా కార్డులను ఎమ్మెల్యే మీడియా ముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, అప్పం కిషన్, తదితరులు పాల్గొన్నారు

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

రేగొండ అక్టోబర్ 07 (మనసులో మాట)

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజల్ని మభ్యపెడుతు కాలం వెళ్లదీస్తున్న రేవంత్ సర్కార్ కు స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయకేతనం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టులా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఒప్పుకున్న 6 గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు.అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కొడవ టంచ ఆలయ మాజీ చైర్మన్ మాధడి కరుణాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు పగడాల ఐలయ్య, రమణయ్య,మేకల ఐలయ్య,మాజీ ఉప సర్పంచ్ దుంపేటి పోషలు, బిఆర్ఎస్ టౌన్ ఉపాధ్యక్షులు మేకల రాజు, కల్లెం రవి, బుచ్చిరెడ్డి, చల్ల అశోకు,పాలకుర్తి శ్రీను,రేగొండ సీనియర్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, గోగుల చంద్రకర్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, ఏనుగు లింగారెడ్డి,మాజీసర్పంచ్ పసుల రత్నాకర్, మైస సృజన్,యూత్ నాయకులు తడక శ్రీకాంత్ రేగొండ టౌన్ యూత్ అధ్యక్షుడు మాడగాని నరేష్ కేటీఆర్ సేన అధ్యక్షులు ఎడ్ల అనుష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐపీఓ.. తొలిరోజే పూర్తి సబ్‌స్క్రిప్షన్

దిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 07:దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీకి చెందిన భారత అనుబంధ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ ఐపీఓకు అనూహ్య స్పందన లభించింది. బిడ్డింగ్ విండో తెరుచుకున్న తొలిరోజే ఈ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఎన్‌ఎస్‌ఈ డేటా ప్రకారం.. 7,13,34,320 షేర్లకు గానూ 7,44,73,685 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. అంటే 1.04 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది.నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 2.31 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 81 శాతం, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 49 శాతం చొప్పున సబ్‌స్క్రిప్షన్ అందుకున్నాయి. ఇప్పటికే




యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3,475 కోట్లను ఎల్‌జీ సమీకరించింది. రూ.11,607 కోట్ల ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 9న ముగియనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1080-1140గా నిర్ణయించింది. అక్టోబర్ 14న మార్కెట్‌లో లిస్టయ్యే అవకాశం ఉందిటాటా క్యాపిటల్ 75 శాతం పూరిటాటా గ్రూప్‌నకు చెందిన ఎన్‌బీ ఎఫ్‌సీ టాటా క్యాపిటల్ లిమిటెడ్ ఐపీఓ రెండోరోజైన మంగళ వారం నాటికి 75 శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. 33,34, 36,996 షేర్లకు గానూ 24,96,33,260 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబీ కోటా 86 శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా.. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 76 శాతం, రిటైల్ కోటా 67 శాతం చొప్పున సబ్‌స్క్రిప్షన్ పొందాయి. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి శుక్రవారం రూ.4,642 కోట్లను టాటా క్యాపిటల్ సమీకరించింది. రూ.15512 కోట్ల ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ధరల శ్రేణిని రూ.310-326గా నిర్ణయించారు.

# యూపీఐ పిన్ అక్కర్లేదిక.. ఫేస్, ఫింగర్‌ప్రింట్‌తోనే పేమెంట్స్

దిల్లీ(మనసులో మాట) అక్టోబర్ 07:: డిజిటల్ చెల్లింపుల స్వరూపాన్నే మార్చేసిన యూపీఐలో కీలక మార్పు రాబోతోంది. పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే చెల్లింపులు చేయగలిగే కొత్త వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేస్ రికగ్నిషన్, ఫింగర్ ప్రింట్ సాయంతో లావాదేవీలు చేసే సదుపాయానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అక్టోబర్ 8న శ్రీకారం చుట్టనుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' కథనం వెలువరించింది. ముంబయిలో జరుగుతున్న ఫిన్‌టెక్ ఫెస్టివల్ వేదికగా దీన్ని ఆవిష్కరించనుందని తెలిపిందియూపీఐ చెల్లింపులకు పిన్‌తో పాటు ప్రత్యామ్నాయ విధానాలు కూడా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించింది. ప్రస్తుతం ఎంటర్ చేస్తున్న 4/6 అంకెల పిన్ స్థానంలో ఇతర ఆప్షన్లు కూడా ఉండాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో బయోమెట్రిక్ వివరాలతో పేమెంట్స్ చేసే




సదుపాయం తీసుకురావంపై ఎన్‌పీసీఐ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఉడాయ్ డేటాబేస్‌లో ఉన్న ఆధార్ బయోమెట్రిక్ వివరాలను చెల్లింపుల కోసం వినియోగించుకోనుంది. దీనిపై ఎన్‌పీసీఐ ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఒకవేళ బయోమెట్రిక్ చెల్లింపుల వ్యవస్థ అందుబాటులోకి వస్తే పిన్‌కు ప్రత్యామ్నాయంగా మారడంతో పాటు డిజిటల్ పేమెంట్స్‌లో

# యాపిల్, గూగుల్‌కు పోటీగా ఓపెన్‌ఏఐ సొంత యాప్ స్టోర్




(మనసులో మాట) అక్టోబర్ 07: ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన ఓపెన్‌ఏఐకి చెందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీ ఇప్పుడు సొంత యాప్ స్టోర్‌ను తీసుకొస్తోంది. ఈ యాప్ స్టోర్‌ను నేరుగా చాట్‌జీపీటీలోనే అందుబాటులోకి తీసుకురానుంది. దీని ద్వారా వినియోగదారులు తమ సొంత భాషలోనే యాప్‌లతో సంభాషిస్తూ వాటిని ఉపయోగించుకునే సౌకర్యం కల్పించనుంది. తద్వారా ప్రస్తుత మొబైల్ యాప్ ఎకోసిస్టమ్‌ను సమూలంగా మార్చివేసే అవకాశముందని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. తద్వారా గూగుల్, యాపిల్ వంటి దిగ్గజాలకూ పోటీ ఇవ్వనుంఓపెన్‌ఏఐ దెవ్‌డే (%ణవజణఖుఎ%) ఈవెంట్ సందర్భంగా ఈ కొత్త యాప్ స్టోర్ గురించి ఓపెన్‌ఏఐ ప్రకటించింది. ఇది సాధారణ చాట్‌బాట్ మాత్రమే కాకుండా, వ్యక్తిగత అనుభవాన్ని అందించే ఇంటరాక్టివ్ యాప్‌ల కేంద్రంగా మారనుంది. దీన్నో కొత్తం తరం యాప్‌గా ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ అభివర్ణించారు. వినియోగదారులు చాట్‌జీపీటీని అడిగి స్పాటిఫైలో ప్లేలిస్ట్ సృష్టించడం, ప్రాపర్టీ యాప్‌లో ప్రాపర్టీలు వెతకడం వంటి పనులు చేయొచ్చు. చాట్‌జీపీటీ వినియోగదారులకు ఏ యాప్‌లను కనెక్ట్ చేయాలో, ఏ డేటా పంచుకోవాలో సూచిస్తుంది. దీంతో సంప్రదాయ యాప్‌లతో పోలిస్తే ఇది మరింత ప్రైవసీ-స్నేహపూర్వకమైన, సంభాష ణాత్మక ఇంటర్‌ఫేస్‌గా ఉంటుందని శామ్ ఆల్ట్‌మన్ తెలిపారుప్లేస్టోర్, యాపిల్ స్టోర్ల మాదిరిగా సాఫ్ట్‌వేర్‌ను డివైజ్‌లోకి డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు. చాట్‌జీపీటీలోనే మనకు అవసరమైన యాప్‌ను వినియోగించుకోవచ్చు. ఈ యాప్‌లను డెవలప్ చేయడానికి సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కిట్ (ఎస్‌డీకే)ను అందిస్తోంది. ఈ ఏడాది చివర్లోంపెనీ తెలిపింది. డెవలపర్‌లకు తమ యాప్‌ల ద్వారా ఆదాయం పొందే మార్గాల గురించి కూడా కంపెనీ వివరించనుంది. కొత్తగా ప్రవేశపెట్టిన కామర్స్ ఫంక్షనాలిటీ ద్వారా వినియోగదారులు నేరుగా చాట్‌జీపీటీ యాప్‌లోనే కొనుగోళ్లు చేయొచ్చు.

# హైబ్రీడ్ మొబైల్.. బుల్లి టచ్ ఫోన్ విశేషాలివే




(మనసులో మాట) అక్టోబర్ 07:: నోకియా బ్రాండ్‌పై ఫోన్లను తయారుచేసే ఫిన్లాండ్‌కు చెందిన హెచ్‌ఎండీ సంస్థ తక్కువ ధరలో స్మార్ట్‌ఫోన్ ఫీచర్లను అందిస్తూ యువత, విద్యార్థులు లక్ష్యంగా కొత్త ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. హెచ్‌ఎండీ టచ్ 4జీ పేరిట దీన్ని లాంచ్ చేసింది. ఇది హైబ్రిడ్ ఫోన్ అని కంపెనీ పేర్కొంది. 2,000 ఎంఏహెచ్ బ్యాటరీతో ఈ ఫోన్‌ను తీసుకొచ్చిందిహెచ్‌ఎండీ టచ్ 4జీలో 3.2 అంగుళాల టచ్ డిస్‌ప్లే ఇచ్చారు. ఇందులో క్లౌడ్ ఆధారిత యాప్‌లతో పాటు ఎక్స్‌ప్రెస్ చాట్ యాప్ ద్వారా 13 భాషల్లో రియల్‌టైమ్ చాట్, వీడియో కాల్ సదుపాయం కల్పిస్తోంది. ఈ ఫోన్‌లో వైఫై, వైఫై హాట్‌స్పాట్ ఫీచర్లు కూడా ఉన్నాయి. వీటి ద్వారా డేటా షేర్ చేసుకోవచ్చు. ఫోన్ వెనకభాగంలో 2 ఎంపీ రేర్ కెమెరా ఇచ్చారు. అలాగే వీజీఏ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. అత్యవసర సమయంలో ఐసీఈ కీ ద్వారా అత్యవసర కాల్స్ లేదా ఎక్స్‌ప్రెస్ చాట్‌ను వేగంగా యాక్సెస్ చేయొచ్చు. మూడు సార్లు నొక్కడం లేదా లాంగ్‌ప్రెస్ చేయడం ద్వారా ఈ బటన్ యాక్టివేట్ అవుతుంది.ఈ ఫోన్‌లో బ్లూటూత్ కనెక్టివిటీ సదుపాయం కూడా ఉంది. 2,000 ఎంఏహెచ్ బ్యాటరీ, టైప్-సీ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. దీని ధర రూ.3,999గా కంపెనీ నిర్ణయించింది. అక్టోబర్ 9 నుంచి ఫోన్ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. హెచ్‌ఎండీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలు, ప్రధాన రిటైల్ స్టోర్లలో ఈ ఫోన్‌ను కొనుగోలు చేయొచ్చు. ఇది సియాన్, డార్క్-బ్లూ కలర్స్‌లో లభిస్తుంది.

## నిన్న అరట్టై.. నేడు సౌండ్

# బాక్సులు.. జోహో నుంచి పరికరాలు



చెన్నై(మనసులో మాట) అక్టోబర్ 07: చెందిన జోహో అనుబంధ సంస్థ అయిన జోహో పేమెంట్స్ తన పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. క్రెడిట్/డెబిట్ కార్డు లావాదేవీలతో పాటు క్యూఆర్ కోడ్ ఆధారిత చెల్లింపులకు వీలు కల్పిస్తూ ఫిజికల్ పాయింట్ ఆఫ్ సేల్‌పరికరాలను అందుబాటులోకి తెచ్చింది. ఈ పరికరాల్లో ఇన్‌బిల్ట్ ప్రింటింగ్, బార్‌కోడ్ స్కానింగ్, సౌండ్ బాక్స్ సౌకర్యాలు ఉన్నాయి. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ వేదికగా మంగళవారం ఈ డివైజులను ఆవిష్కరించింది. అరట్టై మెసేజింగ్ యాప్ ద్వారా ఇటీవల సామాన్యులకు చేరువైన జోహో.. ఇప్పుడు పాయింట్ ఆఫ్ సేల్ డివైజుల ద్వారా హార్డ్‌వేర్ రంగంలోనూ ఎంట్రీ ఇచ్చింది2024లో జోహో పేమెంట్స్‌కు జోహో శ్రీకారం చుట్టింది. పేమెంట్ గేట్ వే సేవలను అందిస్తోంది. డిజిటల్ లావాదేవీల రంగం జోహోకు పేమెంట్స్ అనేది వ్యూహాత్మక ప్రాధాన్యత గల విభాగమని కంపెనీ పేమెంట్ టెక్నాలజీస్ సీఈవో, సంస్థ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ ఆపరేషన్స్ బీయూ శివరామకృష్ణన్ ఈశ్వరన్ తెలిపారు. "జోహో పేమెంట్స్ ప్రారంభంతో ఫిన్‌టెక్ రంగంలోకి ప్రవేశించాం. ఆ విభాగంలో విస్తారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించాం. ఎప్పటిలాగానే చిన్న ఉత్పత్తితో ప్రారంభించి, దశలవారీగా విస్తరించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. గతేడాది ప్రారంభించిన బీ2బీ పేమెంట్స్ కేపబిలిటీస్ ఇప్పటికే వేల సంఖ్యలో కస్టమర్లను సొంతం చేసుకుందన్నారు. ఇప్పుడు హార్డ్‌వేర్ పరికరాల ఆవిష్కరణతో ఈ విభాగంలో తమ స్థానాన్ని సుస్థిరపరుచుకోవాలని అనుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం జోహో %ూూూ% పరికరాలను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ మద్దతుతో స్థానిక ఉత్పత్తి వ్యవస్థను ఏర్పాటుచేసుకుంటామని వివరించారుజోహో పేమెంట్స్ తన %ూూూ%, క్యూఆర్ పరికరాల ద్వారా వ్యాపార సంస్థలకు ట్యాప్, డిప్, స్వైప్ ద్వారా కార్డ్ చెల్లింపులు చేసే వెసులుబాటు కల్పిస్తాయి. అలాగే స్టాటిక్, డైనమిక్ క్యూఆర్ కోడ్‌ల ద్వారా యూపీఐ చెల్లింపులు స్వీకరించే సౌకర్యాన్ని అందిస్తాయి. %ూూూ% పరికరాల్లో ఇన్‌బిల్ట్ ప్రింటింగ్, బార్‌కోడ్ స్కానింగ్ సౌకర్యాలు ఉన్నాయి. క్యూఆర్ పరికరాలు సౌండ్ బాక్స్‌తో పాటు వస్తాయి. త్వరలో అరట్టైలో జోహో పేని ఇంటిగ్రేట్ చేయనున్నామని జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఫోన్‌పే, పేటీఎం వంటి దేశీయ ఫిన్‌టెక్ సంస్థలు క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్సులను అందిస్తున్నాయి. జోహో ఎంట్రీతో ఈ విభాగంలో పోటీ మరింత పెరగనుంది.

# ఫోన్ పక్కనపెట్టేసి.. 12 గంటలు నిద్ర

## టెలిగ్రామ్ సీఈఓ సక్సెస్ మంత్ర ఇదే..

: ఫోన్‌ను పక్కనపెట్టేసి హాయిగా నిద్రపోవడం తన విజయానికి సూత్రమని ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పావెల్ దురోవ్ వెల్లడించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ తాను రోజూ చేసే పనుల గురించి మాట్లాడారు. "నిద్రకోసం వీలైనంత ఎక్కువ సమయం కేటాయించడానికి ప్రయత్నిస్తాను. 11-12 గంటలు కేటాయిస్తే.. అన్ని గంటలు నిద్రపోతానని కాదు. బెడ్ మీద పడుకొని ఆలోచిస్తుంటాను. ఆ సమయం నాకెంతో ఇష్టం. అప్పుడు మంచి ఆలోచనలు వస్తుంటాయి" అని దురోవ్ అన్నారు. ఆయన పనిచేసేది సోషల్ నెట్‌వర్కింగ్ రంగంలో అయినా.. ఫోన్ ఎక్కువగా వినియోగించకపోవడం గమనార్హం."నిద్రలేవగానే ఫోన్ చూడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. ఆ నోటిఫికేషన్లు, సోషల్ మీడియా మన రోజును డిసైడ్ చేసే అవకాశం ఉంటుందని నా అభిప్రాయం. నా జీవితంలో ఏది ముఖ్యమో నేను నిర్ణయించుకోవాలి.. ఇతర వ్యక్తులు, సంస్థలు కాదు. ఫోన్ లేకుండా ఉదయం వ్యాయామం చేస్తున్నప్పుడు, ఉదయం పూట రోజువారీ పనులు చేస్తున్నప్పుడు అందమైన ఆలోచనలు వస్తాయి" అని దురోవ్ వెల్లడించారు. ప్రపంచంతో సంబంధాలకు తాను విలువ ఇస్తానని అయితే అతి అనేది ఉత్పాదకతను దెబ్బతీస్తుందన్నారు. అలాగే డేటా గోప్యతకు అధిక ప్రాధాన్యం ఇస్తానని గతంలో వెల్లడించారు. టెక్నాలజీ, కనెక్టివిటీకి మద్దతు ఇస్తున్నప్పటికీ.. జీవితంలో ఏది ముఖ్యమో అది చేయడానికి సమయానికి వెచ్చించాలని ఆయన సూచించారుదురోవ్ గతంలో వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. 15 ఏళ్ల పాటు తాను చేసిన వీర్యదానంతో ప్రపంచవ్యాప్తంగా 12 దేశాల్లో 100 మంది పిల్లలు జన్మించారని, వారికి తన సంపదను పంచేస్తానంటూ ప్రకటించారు. దాదాపు 20 బిలియన్ డాలర్ల తన సంపదను వీరందరికీ సమానంగా పంచుతానని తన వీలునామాలో



పేర్కొన్నట్లు తెలిపారు. ఎంతోమంది శత్రువులు ఉండటంతో 40 ఏళ్ల వయసులోనే వీలునామా రాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. టెలిగ్రామ్ ద్వారా హవాలా మోసం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారం షేర్ చేయడం వంటి ఆరోపణలపై గతంలో ఆయన అరెస్టయిన సంగతి తెలిసిందే



# ఇంగ్లాండ్ కష్టంగా బంగ్లాదేశ్‌పై విజయం



గువాహటి: మహిళల వన్డే ప్రపంచకప్‌లో తన తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించిన ఇంగ్లాండ్.. చిన్న జట్టయిన బంగ్లాదేశ్‌తో పోరులో విజయం కోసం చెమటోడ్చాల్సి వచ్చింది. తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన బంగ్లా.. ఇంగ్లిష్ జట్టును బాగానే ఇబ్బంది పెట్టింది. 179 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ ఒక దశలో 103 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఓటమి ముప్పును ఎదుర్కొంది. సీనియర్ బ్యాటర్ హెదర్ నైట్ (79బీ 111 బంతుల్లో 8ఐ4, 1ఐ6) మేటి ఇన్నింగ్స్ ఆడడంతో ఆ జట్టు 4 వికెట్ల తేడాతో గట్టెక్కింది. లేదంటే ప్రపంచకప్‌లో సంచలనం నమోదయ్యేదే. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. ఇంగ్లాండ్ బౌలర్ల సమష్టి ప్రదర్శనతో 49.4 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది. సోఫీ ఎకిల్‌స్టోన్ (3/24), చార్లీ డీన్ (2/28), అలీస్ క్యాప్సీ (2/31), లిన్సీ స్మిత్ (2/33) సత్తా చాటారు. 25 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన బంగ్లాను.. షర్మిన్ అక్తర్ (30)తో కలిసి శోభనా మోస్త్రరీ (60బీ 108 బంతుల్లో 8ఐ4) ఆదుకుంది. ఈ భాగస్వామ్యం విడిపోయాక బంగ్లా మళ్లీ తడబడి 130/7కు చేరుకుంది. దీంతో ఆ జట్టు 150 పరుగులైనా చేస్తుందా అనిపించింది. అయితే తొమ్మిదో నంబర్ బ్యాటర్ రబేయా ఖాన్ (43) నిలబడి, జట్టుకు పోరాడే స్కోరును అందించింది. ఛేదనలో మారుఫా అక్తర్ (2/28) ధాటికి ఇంగ్లాండ్ కూడా ఇబ్బంది పడింది. 29 పరుగులకే ఓపెనర్లు అమీ జోన్స్ (1), టామీ బ్యూమాంట్ (13)ల వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ నాట్ సీవర్ (32)తో కలిసి హెదర్ నైట్ జట్టును మెరుగైన స్థితికి చేర్చింది. కానీ ఫాతిమా ఖాతూన్ (3/16) విజృంభించడంతో ఇంగ్లాండ్ చకచకా వికెట్లు కోల్పోయి 78/5తో నిలిచింది. ఇంకా 101 పరుగులు చేయాల్సి ఉండగా, సగం జట్టును కోల్పోయిన ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పదేమో అనిపించింది. కానీ ఒక ఎండ్‌లో పాతుకుపోయిన హెదర్ నైట్.. అలీస్ క్యాప్సీ (20), చార్లీ డీన్ (27 నాటౌట్)ల సహకారంతో జట్టును గెలిపించింది. అభేద్యమైన ఏడో వికెట్‌కు డీన్‌తో హెదర్ 79 పరుగులు జోడించిందిబంగ్లాదేశ్ ఇన్నింగ్స్: రుబ్యా హైదర్ (సి) డంక్లీ (బి) బెల్ 4బీ షర్మిన్ అక్తర్ (సి) అమీ (బి) ఎకిల్‌స్టోన్ 30బీ నిగర్ సుల్తానా (సి) డీన్ (బి) లిన్సీ 0బీ శోభన మోస్త్రరీ ఎల్బీ (బి) క్యాప్సీ 60బీ షోర్నా అక్తర్ (సి) అమీ (బి) డీన్ 10బీ రితు మోని (సి) లిన్సీ (బి) డీన్ 5బీ ఫాతిమా (బి) ఎకిల్‌స్టోన్ 7బీ నహిదా అక్తర్ (సి) డీన్ (బి) ఎకిల్‌స్టోన్ 1బీ రబేయా నాటౌట్ 43బీ మారుఫా (సి) బెల్ (బి) క్యాప్సీ 0బీ సంజిద అక్తర్ (సి) నాట్ సీవర్ (బి) లిన్సీ 1బీ ఎక్స్‌ట్రాలు 17 మొత్తం: (49.4 ఓవర్లలో ఆలౌట్) 178బీ వికెట్ల పతనం: 1-24, 2-25, 3-59, 4-85, 5-108, 6-121, 7-130, 8-156, 9-157బీ బౌలింగ్: లారెన్ బెల్ 7-1-28-1బీ లిన్సీ స్మిత్ 9.4-1-33-2బీ నాట్ సీవర్ 5-0-32-0బీ సోఫీ ఎకిల్‌స్టోన్ 10-3-24-3బీ చార్లీ డీన్ 10-2-28-2బీ అలీస్ క్యాప్సీ 8-1-31-ఇంగ్లాండ్ ఇన్నింగ్స్: టామీ బ్యూమాంట్ ఎల్బీ (బి) మారుఫా 13బీ అమీ జోన్స్ ఎల్బీ (బి) మారుఫా ఫాతిమా 32బీ సోఫియా డంక్లీ ఎల్బీ (బి) ఫాతిమా 0బీ ఎమ్మా లాంబ్ (సి) నహిదా (బి) ఫాతిమా 1బీ అలీస్ క్యాప్సీ ఎల్బీ (బి) సంజిద అక్తర్ 20బీ చార్లీ డీన్ నాటౌట్ 27బీ ఎక్స్‌ట్రాలు 9 మొత్తం: (46.1 ఓవర్లలో 6 వికెట్లకు)



## అగ్రస్థానంలోనే మంధాన

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ స్మృతి మంధాన అదరగొడుతోంది. ఐసిసి మంగళవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో మంధాన 791 పాయింట్లలో మరోసారి టాప్‌లో నిలువగా.. న్యూజిలాండ్‌పై విధ్వంసక శతకం బాదిన తంజిమ్ బ్రిస్త్(దక్షిణాఫ్రికా) టాప్-5లోకి దూసుకొచ్చింది. ఇండోర్ స్టేడియంలో రికార్డు శతకంతో సఫారీ జట్టును గెలిపించిన బ్రిస్త్ 706 రేటింగ్ పాయింట్లతో ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానం సొంతం చేసుకుంది. వన్డే ప్రపంచ కప్ ముందు ఆస్ట్రేలియాపై రెండు శతకాలతో మెరిసిన టీమిండియా వైస్ కెప్టెన్ వన్డే ప్రపంచకప్‌లో నిరాశపరిచినా.. ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పు చోటు చేసుకోలేదు. ఇంగ్లండ్ సారథి నాట్ సీవర్ బ్రంట్(731) రెండో ర్యాంక్ సాధించగా.. ఆసీస్ స్టార్ బ్యాటర్ బేత్ మూనీ 713 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నారు.. ఆస్ట్రేలియాకే చెందిన అష్ గార్డ్‌నర్ 697 రేటింగ్ పాయింట్లతో ఐదో ర్యాంక్‌లో నిలిచింది. టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్(612), దీప్తి శర్మ(610పాయింట్లు) 16, 17వ స్థానాల్లో నిలిచారు. ఇక బౌలర్ల జాబితాలో టాప్‌లో ఎక్లేస్టోన్(ఇంగ్లండ్) 792రేటింగ్ పాయింట్లతో టాప్‌లో నిలువగా.. ఆస్ట్రేలియాకు చెందిన గార్డినర్(692), స్కట్(666), కిమ్ గ్రాత్(663) వరుసగా టాప్-5లో చోటు దక్కించుకున్నారు. దీప్తి శర్మ(640) 6వ స్థానంలో నిలించి టాప్-10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకొంది. దీప్తి శర్మ ఆల్‌రౌండర్ల జాబితాలోనూ 390పాయింట్లతో 4వ స్థానంలో నిలిచింది.

## అతడు టీమ్‌ఇండియా భవిష్యత్తు.. 'ధ్రువ్'తార అవుతాడా?



టీమ్‌ఇండియా ఇటీవల అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన మొదటి మ్యాచ్‌లో ధ్రువ్ జురేల్‌సెంచరీతో రాణించాడు. భారత జట్టు ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌లో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 162 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా 448/5 వద్ద తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తర్వాత తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ టీమ్ 146 పరుగులకే కుప్పకూలింది.సత్తా చాటి.ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు కేఎల్ రాహుల్ (100బీ 197 బంతుల్లో, 12 ఫోర్లు) ధ్రువ్ జురేల్ (125బీ 210 బంతుల్లో, 15 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (%=ఖజఅఅనతీఖ ఝఒవఖయి%) (104లి, 176 బంతుల్లో, 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) సెంచరీలు చేయడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో ధ్రువ్ జురేల్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడికి టెస్ట్ కెరీర్‌లో ఇదే తొలి శతకం. రిషభ్ పంత్ (%=అంష్ఖుఎష్ర్ర ఃఖత్%) స్థానంలో జట్టులోకి వచ్చిన ధ్రువ్ జురేల్.. సూపర్ సెంచరీతో సత్తా చాటాడు. అలాగే ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్‌గా నాలుగు క్యాచ్‌లు ఒడిసిపట్టాడు. పంత్ గైర్హాజరీలోఇటీవల ఇంగ్లాండ్‌తో అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీ సమయంలో రిషభ్‌పంత్ పాదానికి తీవ్ర గాయమైంది. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్యబృందం సూచించింది. దీంతో అతడు ఆసియా కప్‌లో పాల్గొనలేదు. ప్రస్తుతం వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లోనూ ఆడటం లేదు. అతడి స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్‌గా ధ్రువ్ జురేల్‌కు సెలెక్టర్లు అవకాశమిచ్చారు. పూర్తి ఆత్మవిశ్వాసంతో.వెస్టిండీస్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో జురేల్.. పూర్తి ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. తన ఇన్నింగ్స్‌లో మూడు అద్భుతమైన సిక్స్‌లు కూడా బాదాడు. ఇటీవలే ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్‌లు ఆడాడు. అవి అతడిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. కోచ్ గౌతమ్ గంభీర్ , కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రోత్సాహమూ జురేల్‌ను ముందుకునడిపిస్తున్నాయి. తనను తాను సిద్ధం చేసుకుంటూ.టీమ్‌ఇండియా యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురేల్ తనను తాను సిద్ధం చేసుకుంటూ, పక్కా ప్రణాళికతో ముందుకుసాగుతున్నాడు. 'ప్రత్యర్థి జట్టు స్క్వాడ్‌ను పరిశీలించా. అందులో ఎంతమంది సీమర్లు, స్పిన్నర్లు ఉన్నారో గమనించా. వాళ్ల ప్లాన్ ఏమిటా.. అని ఆలోచించా. దానికి తగ్గట్లు నన్ను నేను సిద్ధం చేసుకుంటున్నా. సీనియర్ల విలువైన సలహాలు, సూచనలు తీసుకుంటున్నా. వాళ్ల అనుభవం నాకు మార్గనిర్దేశనం చేస్తోంది' అని ధ్రువ్‌జురేల్ వెస్టిండీస్‌తో మ్యాచ్‌కు ముందు అన్నాడు.ఆసీస్ టూర్‌కు ఎంపికఅక్టోబర్ 19 నుంచి టీమ్‌ఇండియా ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. వన్డే జట్టుకు ధ్రువ్ జురేల్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. ఆసీస్ గడ్డపై అతడు వన్డేల్లోనూ రాణించి, నిలకడగా పరుగులు రాబట్టగలిగితే, భవిష్యత్తులో టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్‌గానూ ఎదిగే అద్భుత అవకాశముంది.ధ్రువ్ జురేల్ ఇప్పటివరకు టీమ్‌ఇండియా తరఫున 6 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 47.5 సగటుతో 380 పరుగులు చేశాడు. 4 టీ20ల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. వన్డే క్రికెట్‌లో అతడు ఇంకా అరంగేట్రం చేయాల్సిఉంది. 42 ఐపీఎల్ మ్యాచుల్లో 153.8 స్ట్రైక్ రేట్‌తో 680 పరుగులు చేశాడు.

## 5,430 రోజుల తర్వాత తొలిసారిగా.. టీమ్‌ఇండియా ఇలా



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ ఈ ముగ్గురు స్టార్ ప్లేయర్లు లేకుండా దాదాపు 15 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా తొలిసారిగా స్వదేశంలో టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఇంతకుముందు 5,430 రోజుల క్రితం.. 2011లో ఈ ముగ్గురు లేకుండా టీమ్‌ఇండియా స్వదేశంలో టెస్ట్ మ్యాచ్ ఆడింది. తాజాగా ఆసియా కప్ 2025 గెలిచి జోష్ మీదున్న భారత జట్టు 4 రోజుల వ్యవధిలోనే వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో నేటినుంచి (గురువారం) ఇండియా - వెస్టిండీస్‌ల మధ్య తొలి టెస్టు జరుగుతోంది. ముగ్గురు దిగ్గజాలు లేకుండాదాదాపు 15 ఏళ్ల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ లేకుండా భారత జట్టు స్వదేశంలో టెస్టు ఆడుతోంది. 2011లో అంతర్జాతీయ టెస్టు ఎంట్రీ ఇచ్చిన రవిచంద్రన్ అశ్విన్.. 2025 వరకూ జరిగిన 65 స్వదేశీ టెస్టుల్లో మిస్ అవకుండా ఆడాడు. కొంతకాలం క్రితం ఆస్ట్రేలియా టూర్ మధ్యలో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు అతడు ప్రకటించాడు. అలాగే ఇంగ్లాండ్ టూర్‌కు ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు తమ రిటైర్మెంట్ ప్రకటించారు. 2011లో విరాట్ కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్లో ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాతరెండేళ్లకు 2013లో రోహిత్ శర్మ టెస్టుల్లోకి వచ్చాడు. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఈ ముగ్గురూ లేకుండా.. 5,430 రోజుల తర్వాత స్వదేశంలో తొలి టెస్టు ఆడుతోంది.చివరిసారిగా న్యూజిలాండ్‌తో.ఈ ముగ్గురు దిగ్గజ క్రికెటర్లు లేకుండా.. చివరిగా 2010 నవంబర్ 20న నాగ్‌పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో భారత జట్టు బరిలో దిగింది. ఈ మ్యాచ్‌లో ఆడిన గౌతమ్ గంభీర్(%+ఖుఋఎ +ఖఎఎవ్రఅఈ%) ప్రస్తుతం టీమిండియాకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రజ్ఞాన్ ఓజా బీసీసీఐ(%దీజఖ%) సెలెక్టర్లలో ఒకరిగా ఉన్నారు. ఆ టెస్టు మ్యాచ్ ఆడిన ప్లేయర్లలో ఇషాంత్ శర్మ ఒక్కడే ఇంకా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించలేదు.అత్యధిక వికెట్ల వీరుడిగా..రవిచంద్రన్ అశ్విన్.. ఈ 15 ఏళ్లలో స్వదేశంలో ఆడిన 65 టెస్టుల్లో భారత్ 47 మ్యాచుల్లో విజయం సాధించింది. 9 మ్యాచుల్లో ఓడి, 9 మ్యాచులను డ్రా చేసుకుంది. స్వదేశంలో ఆడిన ఈ 65 టెస్టుల్లో 383 వికెట్లు తీసిన అశ్విన్.. భారత్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా టాప్‌లో ఉన్నాడు. అనిల్ కుంబ్లే 350 వికెట్లు తీయగా ఆ రికార్డును అశ్విన్ చాలారోజుల కిందటే అధిగమించేశాడు. అయితే.. రోహిత్ శర్మ కెప్టెన్సీలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 3-0 తేడాతో టీమ్‌ఇండియాకు ఘోరపరాభవం ఎదురైంది. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ ఓటమి చవిచూసింది. ఈ పరిణామాల రోహిత్, విరాట్ టెస్ట్ కెరీర్ ముగిసేలా చేశాయి!కొనసాగుతుండడం.విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ.. ఈ ముగ్గురూ స్వదేశంలో తొలి టెస్టు వెస్టిండీస్ పైనే ఆడారు. 15 ఏళ్ల తర్వాత స్వదేశంలో ఈ ముగ్గురూ లేకుండా తొలి టెస్టు కూడా వెస్టిండీస్‌తోనే జరుగుతుండడం విశేషం.



## 'చిరు'త దూసుకెళ్తోంది

జమ్ము కశ్మీర్.. అందమైన ప్రదేశం మాత్రమే కాదు.. అనిశ్చితికి మారుపేరు కూడా. ఎప్పుడు ఏ అల్లర్లు రేగుతాయో తెలియని ఈ చోట నుంచి ఒక బాలిక దూసుకొచ్చింది. కారు ఎక్కి రేసింగ్‌లో భళా అనిపిస్తోంది. భారత్‌లో ఎక్కువగా మహిళలు ప్రవేశించని రంగంలోకి అడుగుపెట్టి చిన్న వయసులోనే రికార్డులు కొల్లగొడుతోంది. ఆ అమ్మాయే అతిక మీర్. ఫార్ములావన్ అకాడమీతో ఒప్పందం చేసుకున్న తొలి భారత మహిళగా అతిక ఘనత సాధించింది. ఇటీవల దుబాయ్ రేసులో విజేతగా నిలిచిన ఈ యువ కెరటం.. తాజాగా స్లొవేకియాలో జరిగిన ఛాంపియన్స్ ఆఫ్ ద ఫ్యూచర్ అకాడమీ రేసులో కొద్దిలో పోడియంపై ఎక్కే అవకాశాన్ని కోల్పోయింది!శ్రీనగర్‌కు చెందిన 10 ఏళ్ల అతిక ట్రాక్‌లో దూసుకెళ్తున్న తీరు అశ్చర్యకరమే. బరోపా, యూఏఈ జూనియర్ సర్క్యూట్‌లో కార్టింగ్‌లో ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. ఆమె రేసింగ్ కుటుంబం నుంచే వచ్చింది. అతిక నాన్న ఆసిఫ్ నజీర్ మీర్ ఫార్ములా ఆసియా ఛాంపియన్. ఈ నేపథ్యమే ఆమెను ఈ ఆట వైపు మళ్లించింది. ఇంట్లో నాన్న సాధించిన ట్రోఫీలు, రేసింగ్ కార్ల ఫొటోలు చూస్తూ పెరిగిన అతిక.. తాను రేసర్ కావాలనుకుంది. నజీర్ ప్రోత్సాహంతో మొదట మాల్స్‌లో ఎలక్ట్రికల్ కార్లు నడిపేది. ఆరేళ్ల వయసులో యూఏఈకి వెళ్లి ఇండోర్ కార్టింగ్‌లో ప్రవేశించింది. ఒక సమయాన్ని నిర్దేశించి ఛేదించాలని నజీర్ కోరేవాడు. ఈ సవాల్‌ను స్వీకరించి విజయవంతంగా లక్ష్యాన్ని అందుకునేది అతిక. అలా ఆటపై పట్టు సంపాదించిన ఈ బాలిక.. వేగంగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. యూఏఈలో కార్టింగ్ ఛాంపియన్‌షిప్ గెలిచి.. ఈ ఘనత సాధించిన భారత తొలి మహిళా రేసర్‌గా చరిత్ర సృష్టించింది. ఎఫ్-1 అకాడమీతో ఒప్పందం చేసుకున్న మొదటి ఆసియా మహిళా రేసర్‌గానూ నిలిచింది. 2024లో ఇటలీలో జరిగిన రొటాక్స్ యూరో ఛాంపియన్‌షిప్‌లో ట్రోఫీ గెలుచుకున్న ఆమె.. ఈ ఏడాది ఫ్రాన్స్‌లో జరిగిన రొటాక్స్ టోర్నీలోనూ మైక్రోమ్యాక్స్ కేటగిరిలో ట్రోఫీ కైవసం చేసుకుంది!ఈ ఏడాది 'డిస్కవర్ యువర్ డ్రైవ్' కార్యక్రమంలో అతికను గుర్తించిన ఫార్ములావన్.. తమ అకాడమీలోకి ఆమెకు చోటు కల్పించింది. మరింత మెరుగైన డ్రైవర్‌గా ఎదిగేందుకు ఈ అకాడమీలో అతికకు సాంకేతిక, ఆర్థిక సాయం అందనుంది. అక్కడ టాప్ క్లాస్ కోచ్‌లతో శిక్షణ పొందనుంది. సాధారణంగా రేసింగ్‌లో ఎక్కువమంది పురుషులే ఉంటారు. అలాంటి చోట వారితో పోటీపడుతూ విజయాలు అందుకోవడం అతికను ప్రత్యేకంగా నిలబెడుతోంది. 'రేసింగ్‌కు వచ్చిన కొత్తలో అమ్మాయివి మాతో పోటీనా అని హేళన చేసినవాళ్లే ఇప్పుడు పొగుడుతున్నారు' అని ఆమె చెబుతోంది. "మా నాన్న తొలి జాతీయ కార్టింగ్ ఛాంపియన్. నేను రేసర్ కావడానికి స్ఫూర్తి కలిగించింది ఆయనే. చిన్నప్పుడు కార్లతోనే ఆడేదాన్ని. తర్వాత ఆ కార్లే కెరీర్ అయ్యాయి. 'మీ అమ్మాయిని రేసింగ్ వైపు పంపొద్దు.. చాలా ప్రమాదం' అని కొందరు.. 'అమ్మాయివి ఇలాంటి ఆటలు అవసరమా' అని ఇంకొందరు నాన్నతో అన్నారు. అలాంటి మాటలేవీ నన్ను నిరుత్సాహపరచలేదు. ఫార్ములావన్ అకాడమీకి ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉంది. 'నువ్వు ఎంత వేగంతో కారు నడుపుతావు' అని స్నేహితులు అడుగుతుంటారు. గంటకు 120 కి.మీ పైనే అని చెబితే వాళ్లు షాక్ గురవుతుంటారు" అని అతిక తెలిపిందితిక.. గాయంతోనే భారత యువ రేసర్ అతిక మీర్ ప్రపంచ వేదికలో మరోసారి ఆకట్టుకుంది. యూఏఈ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో పదేళ్ల అతిక.. గాయంతోనే చివరిదాకా పోరాడి పదో స్థానంలో నిలిచింది. ప్రాక్టీస్‌లో దూసుకెళ్లిన ఆమె 32 మంది పోటీపడిన రేసులో ఏడో స్థానాన్ని దక్కించుకుంది. హీట్-1లోనూ అదరగొట్టి నాలుగో స్థానం సాధించింది. ప్రి ఫైనల్‌లో ఒక కారును దాటే ప్రయత్నంలో ఆమె కారు ప్రమాదానికి గురి కావడంతో చేతికి, మణికట్టుకు గాయాలయ్యాయి. అయినా ఫైనల్లో బరిలో దిగిన ఆమె.. 28వ స్థానంతో మొదలుపెట్టి 10వ స్థానంతో రేసును ముగించింది. 'రేసులో గెలుస్తానని అనిపించింది. ప్రి ఫైనల్లో కారును దాటే సమయంలో క్రాష్ అయింది. అందుకే ఫైనల్లో చివరి స్థానం నుంచి మొదలుపెట్టాల్సి వచ్చింది.

# ఆయుధ డిపో నిర్మించొద్దని గిరిజనుల ధర్నా -

బుట్టాయగూడెం (మనసులో మాట) అక్టోబర్ 07: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో నేవీ ఆయుధ డిపో నిర్మాణం చేపట్టొద్దని కెఆర్‌పురం ఐటిడిఎ వద్ద పెద్ద ఎత్తున్న గిరిజనులు ధర్నా చేశారు. దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని, రెండు పంటలు పండే భూముల్లో ఆయుధ డిపో నిర్మించొద్దని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేవీ ఆయుధ డిపో వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు తెల్లం దుర్గారావు, మడకం వెంకటేశ్వరరావు, తెల్లం రామకృష్ణ మాట్లాడారు. పోలవరం నిర్మాణం పేరుతో వేల ఎకరాలు, చింతలపూడి ఎత్తిపోతల పథకం కోసం వందల ఎకరాలు, జాతీయ రహదారి పేరుతో మరికొన్ని ఎకరాలు భూసేకరణ చేసి ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ భూములు లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. నేవీ ఆయుధ డిపో వస్తే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని నాయకులు చెబుతున్నారని, పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వస్వం కోల్పోయిన గిరిజనులకు పూర్తి పరిహారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పోలవరం నిర్మాణంలో ఎన్ని ఉద్యోగాలు గిరిజనులకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడుసార్లు గ్రామసభ వ్యతిరేకంగా తీర్మానించినా, పీసా కమిటీ వ్యతిరేకిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లాలని చూడటం దారుణమన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. నేవీ ఆయుధ డిపో నిర్మాణానికి గిరిజనుల పట్టా భూములు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. మీరు తెలియజేసిన అంశాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



## సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కిన ఉపాధ్యాయులు -

అమరావతి(మనసులో మాట) అక్టోబర్ 07: సమస్యలు పరిష్కరించాలని, బోధనేతర యాప్‌లు రద్దు చేయాని డిమాండ్ చేస్తూ వేలాది మంది ఉపాధ్యాయులు విజయవాడ ధర్నా చౌక్‌లో మంగళవారం కదం తొక్కారు. ఫ్యాప్టో పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు 'పోరుబాట' కార్యక్రమానికి తరలిరావడంతో ధర్నా చౌక్ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయ్యాయి. మండుటెండను సైతం లెక్క చేయకుండా ఉపాధ్యాయులు ధర్నాచౌక్‌కు చేరుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఫ్యాప్టో నేతలు మాట్లాడుతూ బోధనేతర పనులతో పాటు విద్యాశక్తి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో ఛైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. 12వ పిఆర్‌సిని ప్రకటించాలని, ఈలోగా మధ్యంతర భృతి30శాతం ప్రకటించాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలని ఈ సభ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి మాట్లాడుతూ కూటమినేతలు ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి ప్రకటన ఇప్పటికే ఆలస్యమైందని తక్షణమే పిఆర్‌సి ఛైర్మన్‌ను నియమించి ప్రక్రియను ముందుకు తీసుకెళ్ళాలన్నారుగత ప్రభుత్వం ఉద్యోగుల ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టడంతో పాటు మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారన్నారు. ఎపి ఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ ఫ్యాప్టో చేపట్టే ఆందోళనకు ఎపిజెఎసి, ఎపి ఎన్‌జిఓస్ అసోసియేషన్ పక్షాన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. గత ప్రభుత్వంతో ఉద్యోగ వర్గాలు అన్ని రకాలుగా నష్టపోయారని, కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులు ,ఉపాధ్యాయులకు మెరుగైన పరిస్థితి ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్‌సి కమిషన్ అపాయింట్‌మెంట్ చేయాలని, పెండింగ్ లోని 4 డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈనెల 20 తర్వాత ఎపిజెఎసి రాష్ట్ర వ్యాప్త సమావేశం ఏర్పాటుచేయబోతున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. సిపిఎస్ రద్దు,ఓపిఎస్ పునరుద్ధరణకు చేసే ఏ పోరాటానికైనా తాముసిద్ధమన్నారు. పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి తక్షణమే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్లు ఖాళీగా ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టేవారన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలు సాధించుకున్నవని, ప్రభుత్వం డిఎలు విడుదలసెక్రటరీ ఎస్ చిరంజీవి మాట్లాడుతూ మండల పరిషత్, వారసులకు కారుణ్యాని యామకాలను వెంటనే చేపట్టాలన్నారు. 1998 డిఎస్‌సిలో మిగిలిన పోయిన వారికి పోస్టింగ్‌లు ఇవ్వాలని, 1998,2008 డిఎస్‌సివారిని రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ , యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే మరో బిఆర్‌టిఎస్ రోడ్డు ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు.










మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక







# రష్మికకు పోటీగా నోరా ఫతేహి.. బీట్ చేయగలదా?

తాజాగా నోరా ఫతేహి థామా మూవీలో 'దిల్బార్ కి ఆంఖోన్ కా" అనే స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు ప్రకటించింది.అంతేకాదు ఈరోజు మధ్యాహ్నం థామ మూవీ నుండి నోరా ఫతేహి చేస్తున్న పాట కూడా రిలీజ్ అయిందిఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వస్తున్న బాలీవుడ్ తాజా మూవీ థామా..ఈ సినిమా అక్టోబర్ 21న విడుదలకు సిద్ధంగా ఉండడంతో రీసెంట్ గా మడాక్ ఫిలిమ్స్ ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేసింది. అయితే ఈ ట్రైలర్లో రష్మిక కంటే ఎక్కువ హైలైట్ అయింది మరో నటి. ఆమె ఎవరో కాదు నోరా ఫతేహి.. థామా ట్రైలర్ లో నోరా ఫతేహి గెస్ట్ రోల్ చేస్తున్నట్టు ట్రైలర్ చూసిన చాలామంది నెటిజన్స్ భావించారు. కానీ సడన్గా ఈ సినిమాలో గెస్ట్ రోల్ కాదు ఏకంగా ఓ స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు అఫీషియల్ గా బయటపడింది.తాజాగా నోరా ఫతేహి థామా మూవీలో 'దిల్బార్ కి ఆంఖోన్ కా" అనే స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు ప్రకటించింది.అంతేకాదు ఈరోజు మధ్యాహ్నం థామ మూవీ నుండి నోరా ఫతేహి చేస్తున్న పాట కూడా రిలీజ్ అయింది. అయితే నోరా ఫతేహి చేసిన దిల్బార్ కి ఆంఖోన్ కా పాటని తాజాగా తన ఇన్స్టా ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో చూసిన చాలా మంది నెటిజన్స్ నోరా ఫతేహి అందాలకు నోరెళ్ళ బెడుతున్నారు. అంతేకాదు థామా సినిమాలో రష్మిక మందన్నా కంటే నోరా ఫతేహి తన అందంతో మెస్మరైజ్ చేస్తుందని, ఖచ్చితంగా రష్మికని పక్కకు నెట్టి నోరా ఫతేహి క్రేజ్ సంపాదిస్తుంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు ఆమె అందానికి మంత్ర ముగ్ధులైనటువంటి నెటిజన్స్. మరి చూడాలి ఈ సినిమాలో స్పెషల్ సాంగ్లో చేసిన నోరా ఫతేహి మెయిన్ హీరోయిన్ గా చేసిన రష్మిక కంటే ఎక్కువ గుర్తింపు తెచ్చుకుంటుందా అనేది.నోరా ఫతేహి థామా మూవీలో దిల్బార్ కి ఆంఖోన్ కా పాట గురించి మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో గత కొద్ది రోజులుగా నా నుండి స్పెషల్ సాంగ్స్ రావడం లేదు.నేను చేసిన స్త్రీ -1మూవీలో కమారియా పాట నా జీవితాన్ని మార్చేసింది. అలాగే కమారియా, దిల్బర్ రెండు పాటలు కూడా ఒకేసారి షూటింగ్ జరుపుకున్నాయి. ఈ రెండు ఒకే నెలలో విడుదలయ్యాయి. అలా ఈ రెండు పాటల ద్వారా నేను బీటౌన్ లో ఫేమస్ అయ్యాను. తాజాగా నేను చేసిన థామా సినిమాలోని దిల్బార్ కి ఆంఖోన్ కా అనే పాట కూడా నాకు మరింత గుర్తింపుని తెస్తుంది.చాలా రోజుల నుండి నా అభిమానులు ఇలాంటి స్పెషల్ సాంగ్స్ లో నన్ను మిస్ అయ్యారు. కానీ థామా లోని స్పెషల్ సాంగ్ తో మళ్లీ ఆ వైబ్ ని తీసుకురాబోతున్నాను. ఇందులో మంచి హుక్ స్టెప్ ఉంది.మీరందరూ ఇష్టపడే నోరా ఫతేహి మళ్ళీ తిరిగి రాబోతుంది" అంటూ థామా సినిమాలోని స్పెషల్ సాంగ్ గురించి మాట్లాడింది.అలా తాజాగా విడుదలైన ఈ సాంగ్ తో నిజంగానే మునపటి నోరా ఫతేహిని చూస్తున్నామని ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారుథామా సినిమా విషయానికి వస్తే..ఆదిత్య సర్పోత్దార్ డైరెక్షన్లో తెరకెక్కుతున్న రొమాంటిక్ కామెడీ హార్రర్ మూవీ థామా.. మాడాక్ హార్రర్ కామెడీ యూనివర్స్ లో ఐదో భాగంగా ఈ సినిమా రాబోతోంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా ,రష్మిక మందన్నాలు ప్రధాన పాత్రలో నటించగా.. నవాజుద్దీన్ సిద్ధికీ, రామ్ బజాజ్ గోయల్, పరేష్ రావల్,పైసల్ మాలిక్, సంజయ్ దత్, గీత అగర్వాల్ కీ రోల్స్ పోషించారు.

# బుట్టబొమ్మ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదుగా!

సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారని సమాచారం. దీన్ని బట్టి చూస్తే పూజా పాపులారిటీ ఏ మాత్రం తగ్గలేదని అర్థమవుతుంది.%తెలుగు తెరపై కొన్నాళ్లుగా బుట్టబొమ్మ పూజా హెగ్డే కనిపించింది లేదు. కొన్ని సంవత్సరాల పాటూ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజాకు రీసెంట్ గా తెలుగులో అవకాశాలు బాగా తగ్గిపోయాయి. కోలీవుడ్ లో అడపాదడపా అవకాశాలొస్తున్నాయి కానీ తెలుగులో మాత్రం చేతికి వచ్చిన సినిమాలు కూడా కొన్ని కారణాల వల్ల వెనక్కి వెళ్లిపోయాయిదుల్కర్ సరసన హీరోయిన్ గా పూజఇలాంటి టైమ్ లో పూజాకు ఓ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టులో ఛాన్స్ దక్కింది. దుల్కర్ సల్మాన్ హీరోగా ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ లో రూపొందుతున్న సినిమాలో పూజా హీరోయిన్ గా ఎంపికైన విషయం తెలిసిందే. దుల్కర్ కెరీర్లో 41వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ

సినిమా %ణు%41 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తోంది. ఆల్రెడీ సెట్స్ పైకి వెళ్లి సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది ఈ మూవీఫ్యాన్సీ రెమ్యూనరేషన్ తీసుకుంటున్న బుట్టబొమఇక అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో పూజాకి ఒకప్పుడున్నంత క్రేజ్ ఇప్పుడు లేదు. అందుకే అమ్మడికి అవకాశాలు దక్కడం లేదని అంతా అనుకున్నారు. కానీ పూజా క్రేజ్, మార్కెట్ ఏ మాత్రం తగ్గలేదని ఆమె ఈ సినిమాకు అందుకుంటున్న రెమ్యూనరేషన్ గురించి వింటే క్లారిటీ వస్తుంది. %ణు%41మూవీకి పూజా ఫ్యాన్సీ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది%ణు%41 సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారని సమాచారం. దీన్ని బట్టి చూస్తే పూజా పాపులారిటీ ఏ మాత్రం తగ్గలేదని అర్థమవుతుంది. రవి నేలకుటిడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.

# శర్మా గాళ్ అందాల విందు



ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్లు సోషల్ మీడియాల్లో వైరల్గా దూసుకెళుతున్న సంగతి తెలిసిందే. నేహా శర్మ-ఐషా శర్మ దశాబ్ధ కాలంగా కెరీర్ కోసం ఎంతగా ప్రయత్నిస్తున్నా అది అందని ద్రాక్షే అయింది. కానీ ఫోటోషూట్లతో నిరంతరం అభిమానులకు టచ్లో ఉన్నారుశర్మా గాళ్ ఈసారి కూడా స్పెషల్ అవతార్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఐషా ఆల్మోస్ట్ టాప్ లెస్ ఫ్రాకులో గుబులు పుట్టించిందని చెప్పాలి. ఇది ఇటీవలి కాలంలో నెవ్వర్ బిఫోర్ లుక్. అందుకే ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. అయితే రెగ్యులర్ ఫోటోషూట్లపై దృష్టి సారిస్తున్న ఈ బ్యూటీ కెరీర్ కోసం ఏం చేస్తోందో అర్థం కాని గందరగోళం కనిపిస్తోందివేడి అనేది సమస్య కాదు.. దానిని తిరస్కరించడం కూడా అంతే. ఒకసారి మీరు దానిని సొంతం చేసుకున్న తర్వాత, అది మిమ్మల్ని ఇకపై బంధించదు. మీ ఉనికి తాలూకా మరో లేయర్ గా మారుతుంది.. అనే అందమైన క్యాప్షన్ ని ఇచ్చింది ఈ భామ. ఐషా శర్మ ధరించిన షోల్డర్ లెస్ ఫ్రాక్ ఇప్పుడు ఇంటర్నె ట్ లో గుబులు రేపుతోందికెరీర్ మ్యాటర్ కి వస్తే.. .శర్మాగాళ్ ఎంతగా ప్రయత్నిస్తున్నా ఇటీవ బెటర్ మెంట్ కనిపించడం లేదు. కానీ సోషల్ మీడియాల్లో నిరంతరం అభిమానుల కోసం స్పెషల్ ట్రీట్ ని ప్లాన్ చేస్తూనే ఉంది.



# ఎక్కడ చూసినా మీసాల పిల్ల సాంగ్.. బ్లాక్ బస్టర్ వైబ్..!

లేటెస్ట్ గా సోషల్ మీడియా అటు ఇన్ స్టా, యూట్యూబ్ రీల్స్ లో కూడా మెగాస్టార్ చిరంజీవి మీసాల పిల్ల సాంగ్ ట్రెండింగ్ లో ఉంది.%ఒక సాంగ్ ఎంత హిట్ అయ్యింది అన్నది సోషల్ మీడియాలో చూస్తే తెలుస్తుంది. లేటెస్ట్ గా సోషల్ మీడియా అటు ఇన్ స్టా, యూట్యూబ్ రీల్స్ లో కూడా మెగాస్టార్ చిరంజీవి మీసాల పిల్ల సాంగ్ ట్రెండింగ్ లో ఉంది. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న మన శంకర వరప్రసాద్ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ గా మీసాల పిల్ల ప్రోమో రిలీజైంది. భీమ్స్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ప్రోమోతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారుమన శంకర వరప్రసాద్ సినిమాలో మీసాల పిల్ల సాంగ్..ఏ సినిమా అయినా పూర్తి సాంగ్ రిలీజ్ అయ్యాక సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. కానీ మన శంకర వరప్రసాద్ సినిమాలో మీసాల పిల్ల సాంగ్ ప్రోమోతోనే సెన్సేషనల్ అనిపించారు. ఎందుకంటే ఈ సాంగ్ ప్రోమో ఇన్ స్టా రీల్స్ తో మరింత క్రేజ్ తెచ్చుకుంది. ఏదైనా సినిమాలో సాంగ్ నచ్చితే వెంటనే సాంగ్ ని రీల్స్ చేస్తారు నెటిజెన్లుషైన్ స్క్రీన్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మిస్తున్న మన శంకర వర ప్రసాద్ సినిమాలో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తుంది. అనిల్ రావిపూడి చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు భీమ్స్ మ్యూజిక్ సూపర్ హిట్ అవ్వడంతో మళ్లీ చిరు సినిమాకు కూడా అతన్నే రిపీట్ చేస్తున్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలోని ఫస్ట్ సాంగ్ గా మీసాల పిల్ల మెలోడియస్ ప్రోమో వచ్చింది. ఐతే ఈ సాంగ్ కి మెగా ఫ్యాన్స్ నుంచే కాదు కామన్ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిందిచిరంజీవి తో మొదటిసారి.సినిమా తీయడం అందరు చేస్తారు కానీ దాన్ని ఎలా ప్రమోట్ చేయాలన్నది అనిల్ రావిపూడి దగ్గర నేర్చుకోవాలి అనేలా ఆయన ప్రమోషనల్ యాక్టివిటీస్ ఉంటాయి. చిరంజీవి తో మొదటిసారి కలిసి సినిమా చేస్తున్న అనిల్ మెగాస్టార్ వింటేజ్ వైబ్ ని ఈ సినిమాతో చూపిస్తాడని అంటున్నారు. ఇక భీమ్స్ కూడా తన మార్క్ మ్యూజిక్ తో మెగాస్టార్ ని ఇంప్రెస్ చేయాలని ఫిక్స్ అయ్యాడుచిరంజీవి, అనిల్, భీమ్స్ ఈ కాంబో కలిసింది మొదటిసారే అయినా ఫ్యాన్స్ కి అదిరిపోయే ట్రీట్ ఇవ్వాలని చూస్తున్నారు. మీసాల పిల్ల సాంగ్ ప్రోమో చిరంజీవి గ్రేస్ అదిరిపోయింది. 70 ఏళ్ల వయసులో కూడా చిరు ఈ రేంజ్ లో డాన్స్ చేయడం చూసి ఫ్యాన్స్ సూపర్ అనేస్తున్నారు. సంక్రాంతికి రిలీజ్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు పోటీగా సంక్రాంతి బరిలో భారీ సినిమాలే వస్తున్నాయి. ఐతే ఏ సినిమాకు ఆ సినిమా ప్రత్యేకంగా వస్తున్నాయి.

# మినీ డ్రెస్ లో ఆకట్టుకుంటున్న ఐశ్వర్య మీనన్..



తమిళ హీరోయిన్ ఐశ్వర్య మీనన్ తాజాగా మినీ డ్రెస్ లో తన అందాలను ఆరబోసింది... వైట్ కలర్ టాప్ తో బుల్లి నిక్కర్ లో మెరిసింది.. ప్రస్తుతం ఐశ్వర్య మీనన్ మినీ డ్రెస్ లోని అందాలు చూపరులను కట్టి పడేస్తున్నాయి. ఈమె గ్లామర్ ఫోజులకు నెటిజన్స్ మంత్ర ముగ్ధులవుతున్నారు. అంతేకాదు ఈ హీరోయిన్ ఫోటోలకు అద్భుతమైన కామెంట్లు పెడుతూ.. ఆమె అందాలపై కవిత్వాలు రాసినట్లుగా కామెంట్ల రూపంలో తెలియజేస్తున్నారు. మరి కొంతమంది హాట్ అంటూ.. ఫైర్ ఏమోజీల రూపంలో కామెంట్లు పెడుతున్నారుప్రస్తుతం ఐశ్వర్య మీనన్ ఈ మినీ డ్రెస్ లో వివిధ భంగిమలతో ఫోటోలకు ఫోజులిచ్చింది. ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియాలో అందాలను అరబోస్తూ అభిమానులను అబ్బురపరుస్తోంది. ఐశ్వర్య మీనన్ సినిమాలు, కెరియర్ విషయానికి వస్తే.. తమిళనాడులో పుట్టి పెరిగిన ఐశ్వర్య మీనన్ తమిళ కామెడీ మూవీ కాదలిల్ సోదప్పువదు యెప్పడి అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమాతో గుర్తింపు రాలేదుఆ తర్వాత కన్నడలో వచ్చిన దశవాల అనే సినిమాలో వికలాంగురాలి పాత్రలో నటించడంతో ఐశ్వర్య మీనన్ కన్నడ లో ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత వరుసగా నేర్ ఎథిర్, నమో భూతాత్మ, మన్సూన్ మామిడి పండ్లు, వీర, తమిళ పదం-2, నాన్ సిరితాళ్, వేళం వంటి తమిళ,కన్నడ, మలయాళ సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ప్రస్తుతం హీరోయిన్ గా సౌత్ ఇండస్ట్రీలో దూసుకుపోతున్న ఈ ముద్దుగుమ్మ తెలుగులో నిఖిల్ హీరోగా వచ్చిన స్పై మూవీతో ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా థియేటర్లోకి అలా వచ్చి ఇలా వెళ్ళిపోవడంతో ఈ హీరోయిన్ కి టాలీవుడ్ లో గుర్తింపు రాలేదు.ఆ తర్వాత ఆర్ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ హీరోగా వచ్చిన భజే వాయువేగం సినిమాలో కూడా హీరోయిన్ గా నటించింది.

Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*